


ESTD: 1999
www.voodayam.com

# వుదయం




కరీంనగర్ | 14-07-2026 మంగళవారం | సంపుటి : 14 | సంచిక :208 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 4.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously Published from Karimnagar, Hyderabad, Adilabad, Khammam, Guntur & Warangal | Follow us on



## వివక్ష లేని చదువులకే 'ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు'

**జాతీయ ఎస్సీ కమిషన్ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి**

**రాష్ట్రంలో విద్యా సంస్కరణలు, ఎస్సీ వర్గీకరణ అమలుపై వివరణ**

**ప్రతి నియోజకవర్గంలో 'యంగ్ ఇండియా' ఇంటిగ్రేటెడ్ స్కూల్లు**

**విద్యార్థుల్లో వివక్షను దూరం చేసేందుకే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు**

**హైదరాబాద్, జూలై 13 (వుదయం) :**
హైదరాబాద్, జూలై: తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారిని జాతీయ ఎస్సీ కమిషన్ చైర్‌పర్సన్ శ్రీ కిషోర్ మక్వానా గారు మర్యాద పూర్వకంగా కలిశారు. కమిషన్ సభ్యులతో కలిసి మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో ముఖ్యమంత్రితో వారు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీల సంక్షేమం, విద్యా రంగంలో ప్రభుత్వం తీసుకువచ్చిన విప్లవాత్మక సంస్కరణలను కమిషన్ ప్రతినిధులకు ముఖ్యమంత్రి సమగ్రంగా వివరించారు. కుల వివక్షతకు చదువులతోనే చెక్: విద్యార్థుల మధ్య చిన్ననాటి నుంచే కుల వివక్షను పూర్తిగా దూరం చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలో కీలక చర్యలు చేపట్టామని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అందుకోసం ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికే వీటిని అందుబాటులోకి తీసుకువచ్చేలా శరవేగంగా పనులు జరుగుతున్నాయని వివరించారు. దీంతో పాటు నర్సరీ నుంచి 12వ తరగతి వరకు అత్యుత్తమ విద్యను అందించేందుకు 'తెలంగాణ పబ్లిక్ స్కూల్స్' ఏర్పాటు చేశామని, విద్యార్థులకు ఉచితంగా బ్రేక్‌ఫాస్ట్, లంచ్‌తో పాటు రవాణా సౌకర్యం కల్పించాలని నిర్ణయించినట్లు సీఎం పేర్కొన్నారు.

## ఆసియా అథ్లెటిక్స్‌లో మెరిసిన తెలంగాణ తేజం

**గురుకుల విద్యార్థిని ప్రవల్లిక**

**హైదరాబాద్, జూలై 13 (వుదయం)**
చైనాలోని ఒర్డోస్ వేదికగా జరిగిన తొలి ఆసియా అండర్23 అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించి, మహిళల 4x400 మీటర్ల రిలే పరుగుపందెంలో స్వర్ణ పతకం సాధించిన తెలంగాణ తేజం ప్రవల్లిక నరిమళ్లను ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ఘనంగా అభినందించారు. అంతర్జాతీయ వేదికపై అసమాన ప్రతిభ కనబరిచి దేశ కీర్తిపతాకాన్ని ఎగురవేసిన ప్రవల్లిక, యువ క్రీడాకారులందరికీ స్ఫూర్తిగా నిలుస్తారని సీఎం ప్రశంసించారు. తాపీ మేస్త్రీ కూతురైన ప్రవల్లిక.. పట్టుదల, కఠోర శ్రమ ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించారని ముఖ్యమంత్రి కొనియాడారు. నల్గొండలోని ఎస్సీ గురుకుల డిగ్రీ కాలేజీలో చదువుతూ, డిండి గురుకుల స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందిన ఆమె.. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి అంతర్జాతీయ స్థాయికి ఎదగడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రవల్లికకు నాణ్యమైన శిక్షణ అందించిన కోచ్‌లను కూడా సీఎం అభినందించారు.

**చైనాను వెనక్కి నెట్టి భారత్ రికార్డు**
ఈ ఛాంపియన్‌షిప్‌లో ప్రవల్లిక, శ్రావణి సచిన్ సాంగ్లే, సాంద్రమోల్ సాబు, నోఫిసా ఖతూన్‌లతో కూడిన భారత నలుగురు సభ్యుల బృందం 4x400 మీటర్ల రిలేను కేవలం 3:33.62 సెకన్లలోనే పూర్తి చేసి సంచలనం సృష్టించింది. అత్యంత



హోరాహోరీగా సాగిన ఈ పోటీలో ఆతిథ్య దేశమైన చైనాను వెనక్కి నెట్టి భారత జట్టు పసిడి పతకాన్ని కైవసం చేసుకుంది. కాగా, అంతర్జాతీయ వేదికపై మెరవడానికి ముందే ప్రవల్లిక దేశీయంగా అద్భుత రికార్డు సృష్టించారు. వివిధ క్రీడా పోటీల్లో 23 స్వర్ణాలతో సహా మొత్తం 35 రాష్ట్రస్థాయి పతకాలను సాధించి తన పరుగు పవర్ ఏంటో చూపించారు.


## విద్యా వ్యవస్థ ఒక 'దోపిడీ యంత్రాంగం'



**న్యూఢిల్లీ :**
దేశంలోని విద్యా వ్యవస్థ పూర్తిగా మోసపూరితంగా, దోపిడీమయంగా మారిపోయిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ విద్యా రంగంలో తక్షణమే విప్లవాత్మక మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని, విద్య పేరిట సాగుతోన్న అడ్డగోలు దోపిడీని అరికట్టాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన స్పష్టం చేశారు. విద్యా రంగంలో ఇన్ని అక్రమాలు జరుగుతున్నా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కనీసం నోరు విప్పడం లేదని, జవాబుదారీతనం నుంచి వారిద్దరూ పూర్తిగా తప్పుకొన్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా శనివారం ఒక సుదీర్ఘ పోస్ట్ చేశారు.

**కుటుంబాలను అప్పులపాలు చేస్తోంది**
"అవినీతి, అన్యాయం, పక్షపాతం, నిజాయితీ లోపించడం... ఈ నాలుగు పదాలు నేను సృష్టించినవి కావు. దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థ తీరుపై విసిగిపోయిన విద్యార్థులే స్వయంగా వాడుతున్న పదాలివి. భారత విద్యా వ్యవస్థ ఇప్పుడు విద్యార్థులను, తల్లిదండ్రులను నిలువునా దోచుకునే ఒక యంత్రాంగంగా మారిపోయింది" అని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన విద్యాసంస్థలు.. నేడు సగటు కుటుంబాలను అప్పుల ఊబిలోకి నెట్టేస్తున్నాయని విమర్శించారు. విద్యా వ్యవస్థను పట్టిపీడిస్తున్న అవినీతి వల్లే దేశంలో 'పేపర్ లీకేజీ మాఫియా' పురుడుపోసుకుందని దుయ్యబట్టారు. ఈ మాఫియా కారణంగా లక్షలాది మంది విద్యార్థులు రేయింబవళ్లు పడుతున్న కష్టం ఒక్క దెబ్బతో బూడిదపాలవుతోందని ఆరోపించారు.

## ఇరాన్ 'హిట్‌లిస్ట్'లో ట్రంప్, నెతన్యాహు, మెలోనీ ?






**న్యూఢిల్లీ :**
దేశంలోని విద్యా వ్యవస్థ పూర్తిగా మోసపూరితంగా, దోపిడీమయంగా మారిపోయిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ విద్యా రంగంలో తక్షణమే విప్లవాత్మక మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని, విద్య పేరిట సాగుతోన్న అడ్డగోలు దోపిడీని అరికట్టాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన స్పష్టం చేశారు. విద్యా రంగంలో ఇన్ని అక్రమాలు జరుగుతున్నా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కనీసం నోరు విప్పడం లేదని, జవాబుదారీతనం నుంచి వారిద్దరూ పూర్తిగా తప్పుకొన్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా శనివారం ఒక సుదీర్ఘ పోస్ట్ చేశారు.

**కుటుంబాలను అప్పులపాలు చేస్తోంది**
"అవినీతి, అన్యాయం, పక్షపాతం, నిజాయితీ లోపించడం... ఈ నాలుగు పదాలు నేను సృష్టించినవి కావు. దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థ తీరుపై విసిగిపోయిన విద్యార్థులే స్వయంగా వాడుతున్న పదాలివి. భారత విద్యా వ్యవస్థ ఇప్పుడు విద్యార్థులను, తల్లిదండ్రులను నిలువునా దోచుకునే ఒక యంత్రాంగంగా మారిపోయింది" అని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు.

## దాడులు ఉద్ధృతం చేస్తాం

**టెహ్రాన్:**
పశ్చిమాసియాలో దాడులు, ప్రతిదాడులతో పరిస్థితులు రోజురోజుకూ అదుపు తప్పుతున్నాయి. ఇరు పక్షాల పంతాలతో ఆ ప్రాంతం యుద్ధ భూమిని తలపిస్తున్న వేళ ఇరాన్ అగ్రరాజ్యం అమెరికాకు అత్యంత కీలకమైన హెచ్చరిక జారీ చేసింది. ఇరుదేశాల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందాన్ని అమెరికా పదే పదే ఉల్లంఘిస్తోందని, నిబంధనలకు అడ్డగోలుగా తూట్లు పొడుస్తోందని ఇరాన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అమెరికా ఇదే వైఖరిని కొనసాగిస్తే.. తాము కూడా సదరు ఒప్పందంలోని అంశాలను నెరవేర్చే ప్రసక్తే లేదని ఇరాన్ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ స్పష్టం చేశారు. తమ సార్వభౌమత్వానికి భంగం కలిగిస్తూ ఇరాన్ భూభాగంపై దాడులు కొనసాగిస్తే.. అమెరికా ఊహించని రీతిలో తీవ్ర పర్యవసానాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.





# రేవంత్ రెడ్డి పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**యాలాల జూలై 13 (వుదయం ప్రతినిధి):-**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలు ప్రత్యర్థులను మరియు రైతుల ఉద్దేశించి హింసను ప్రేరేపించేలా, ఉసిగొల్పేలా ఉన్నాయని ఆరోపిస్తూ సోమవారం యాలాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు యాలాల పోలీస్ స్టేషన్లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో భారత న్యాయ సంహిత ప్రకారం 2023 కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు అందజేసిన ఫిర్యాదులు పేర్కొన్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో యాలాల మండల మాజీ జెడ్పీటీసి సిద్రాల శ్రీనివాస్,బీఆర్ఎస్ నాయకులు కృష్ణ హాజీపూర్ మాజీ సర్పంచ్ మల్లేశం, పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవికుమార్ నాయకులు మొగులయ్య యూత్ జగన్ సెక్రటరీ కృష్ణ,, హాజీపూర్ కృష్ణ తదితరులు ఉన్నారు

# ఈ నెల 24వ తేదీలోగా ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ పూర్తి చేయాలి

- **మర్రిపల్లి తండాలో పనులను పరిశీలించిన కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**
- **ఓటరు జాబితా నమోదులో పొరపాట్లు ఉండకూడదు**

**నాగర్ కర్నూల్ జూలై 13 (వుదయం బ్యూరో) జిల్లాలోని**
చారకొండ మండలం మర్రిపల్లి తండా లో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు.గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, బీఎల్ఓలతో మాట్లాడి గ్రామంలో మొత్తం ఓటర్ల సంఖ్య, కొత్త నమోదులు, పేరు, చిరునామా మార్పులు, తొలగింపులు, పెండింగ్ దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని సూచించారు.నాణ్యతకు భంగం కలగకుండా వేగంగా పనులు పూర్తి చేయాలని, ఈ నెల 24వ తేదీలోగా ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమని,నిర్లక్ష్యానికి తావు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడిన కలెక్టర్, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సంబంధించిన సమస్యను స్థల దాతలు ఆయన దృష్టికి తెచ్చారు. భవనాన్ని పరిశీలించిన కలెక్టర్, ఫిర్యాదుపై నిబంధనల ప్రకారం వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, బీఎల్ఓ, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు





# మనూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా ఎన్నికైనందున సన్మానం

**వుదయం దినపత్రిక మనూరు మండల్**
మనూర్,మండలం,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా ఎన్నికైనా శేరి రాజు గారికి సన్మానం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోల సుధాకర్ రెడ్డి గారుమనూర్ మండలం దూదగొండ యువ నాయకులు,మాజీ సర్పంచ్ శేరి,రాజు,,కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు* గా ఎన్నికైనా సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం,లో,వారికి బాధ్యతలు,మంచికి చెడుకి కార్యకర్తలకు తోడుగ ఉండాలని సీనియర్ జూనియర్ నాయకులకు కలుపుకొని పార్టీ ముందుకు తీసుకొని పోయే బాధ్యత మరియు ప్రభుత్వం పథకాలను ప్రజలకు అందేలా అధ్యక్షులు గా మీకు ఉంటుంది అని తెలిపి శుభాకాంక్షలు తెలియజేసిన *జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి వారితోపాటు పాటు మండలం సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు బీరదర్ రత్న మరియు సీనియర్ సర్పంచ్ దింగబెర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలం సర్పంచ్ లు ఉపసర్పంచ్ లు మాజీ ఎంపీటీసీ యూత్ కాంగ్రెస్ తాలూకా మండలం అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యకర్తలు నాయకులు తదితరులు పెద్ద ఎత్తున్నపాల్గొని రాజు గారికీ శుభాకాంక్షలు తెలిపి శాలువా పూలమాలతో సన్మానం,చేసి,,మండలం

# నాణ్యమైన వైద్యం, చిన్నారులకు పోషకాహారం అందించాలి

- **చారకొండ పీహెచ్‌సీ, అంగన్వాడీని పరిశీలించిన కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**
- **నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీపై ప్రత్యేక దృష్టి**

**నాగర్ కర్నూల్, జూలై 13 (వుదయం బ్యూరో):**



రోగులకు నాణ్యమైన వైద్య సేవలు, చిన్నారులకు మెరుగైన పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్అధికారులను ఆదేశించారు.జిల్లాలోని చారకొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ కేంద్రం*లను సోమవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు.పీహెచ్‌సీలోని వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్, వైద్యులు, సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న చికిత్స, మందుల లభ్యత, అత్యవసర పరికరాలపై ఆరా తీశారు. చికిత్సకు వచ్చే ప్రతి రోగికి ఇబ్బంది లేకుండా సకాలంలో వైద్యం అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు విశ్వాసం పెరిగేలా బాధ్యతగా వ్యవహరించాలని వైద్య సిబ్బందికి తెలిపారు. రోగులతో మర్యాదగా ఉండాలని, ఆసుపత్రి సేవలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.అనంతరం అంగన్వాడీ కేంద్రంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జరుగుతున్న మాత్రల పంపిణీని పరిశీలించారు. 12 సంవత్సరాల చిన్నారులకు అర మాత్ర, 218 సంవత్సరాల వారికి ఒక్క మాత్ర చొప్పున ఇస్తున్న విధానంపై ఏఎన్ఎంలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి చిన్నారికి మాత్రలు అందేలా చూడాలని, పంపిణీ తర్వాత ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించాలని ఆశా, ఏఎన్ఎం, అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు.కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, గుడ్లు, పాలు, ఇతర పదార్థాల నాణ్యతను కూడా పరిశీలించారు. ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం పోషకాహారం అందించాలని, కేంద్రంలో పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్లు, భద్రత మెరుగుపరచాలని ఆదేశించారు. చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించి, ఆటపాటల ద్వారా బోధన అందించాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అయిజ చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గానికి ధృవీకరణ పత్రాల అందజేత

**అయిజ, జూలై 13 (వుదయం ప్రతినిధి):**



అయిజ చేనేత సహకార సంఘం ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నూతన పాలకవర్గ సభ్యులకు ఎన్నిక ధృవీకరణ పత్రాలను మహబూబ్‌నగర్ అసిస్టెంట్ సబ్ రిజిస్ట్రార్, అయిజ చేనేత సహకార సంఘ ఎన్నికల అధికారి వీరభద్రుడు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు డాన్ వీరన్న, ఉపాధ్యక్షుడు షర్ఫుద్దీన్, కార్యదర్శి పసలాది బసవరాజు, కోశాధికారి కస వెంకటేష్, డైరెక్టర్లు కర్రె రాజశేఖర్, కే.కొండ, అబ్దుల్ రియాజ్, శైలజ, మద్రాస్ లక్ష్మి లను ఆయన అభినందించారు. సభ్యుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సంఘ అభివృద్ధి, చేనేత కార్మికుల సంక్షేమం కోసం అంకితభావం తో పనిచేయాలని సూచించారు. ధృవీకరణ పత్రాలు అందుకున్న విజేతలు ఎన్నికల ప్రక్రియను నిష్పాక్షికంగా, పారదర్శకంగా నిర్వహించిన ఎన్నికల అధికారికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మేనేజర్ సత్యనారాయణ పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం చేయాలి

- **హెల్త్ కార్డులు అమలు కావడం లేదు**
- **తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్**

**గద్వాల జూలై 13 (వుదయం కరస్పాండెంట్)**
జర్నలిస్టులకు జారీ చేసిన హెల్త్ కార్డులు నిమ్స్ ఆస్పత్రి మినహా ఇతర కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలు కావడం లేదని గద్వాల టి డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అన్ని గుర్తింపు పొందిన కార్పొరేట్ ఆస్పత్రుల్లో హెల్త్ కార్డులు అమలు చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు, జర్నలిస్టులందరికీ నూతన హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ ఇప్పటికీ తుది నిర్ణయం తీసుకోకపోవడంతో ప్రక్రియ ముందుకు సాగడం లేదని విమర్శించారు. జర్నలిస్టులకు ఆశలు చూపి, తర్వాత ఆ ఆశలపై నీళ్లు చల్లే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. వెంటనే ఇళ్ల స్థలాల కేటాయింపుపై స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని కోరారు.

**అక్రిడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి**
అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ఆలస్యం అవుతోందని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డులు లేక బస్ పాస్‌లు పొందడంలో జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అందువల్ల అర్హులైన ప్రతి జర్నలిస్టుకు వెంటనే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**పెన్షన్, ఫీజు రాయితీపై డిమాండ్**
జర్నలిస్టులకు నెలకు రూ.10వేల పెన్షన్ మంజూరు చేయాలని, అలాగే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ప్రభుత్వం వెంటనే జీవో జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

# నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- **అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్**

**అయిజ జూలై 13 (వుదయం ప్రతినిధి)**



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయిజ పట్టణంలోని భరత్ నగర్ కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ పాల్గొని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రతి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని తమ పిల్లలకు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్ర వేయించాలని కోరారు. చిన్నారుల ఆరోగ్యమే కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తుకు పునాదని, నులిపురుగుల నివారణతో రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల సమస్యలను నివారించ వచ్చని అన్నారు. జూలై 13న మాత్రలు తీసుకోలేని పిల్లలకు జూలై 20న నిర్వహించే మాప్‌అప్ డేలో మాత్రలు అందజేస్తామని వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రజాక్, డాక్టర్ కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు అశ్వ పెద్దయ్య, నరేష్, నాగరాజు, వైద్యులు డా. కిరణ్, డా. తరుణ్, ఎంపీహెచ్‌ఈఓ ఒబులేష్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# చదువుల బాటలో.. 'నడక' కష్టాలు!

- **బస్సు లేక విద్యార్థుల నిత్య నరకం.. రోజూ 6 కిలోమీటర్ల గోస!**
- **తుప్పత్రాల–ఉత్తనూర్ మార్గంలో కరువైన రవాణా సౌకర్యం**
- **చిన్నారుల భద్రతపై తల్లిదండ్రుల గుండెల్లో గుబులు..**
- **నేడు కలెక్టర్, ఆర్టీసీ డీఎంకు వినతిపత్రం అందజేసిన**
- **కౌన్సిలర్ మహేశ్వరి వెంకన్న గౌడ్**

**అయిజ, జూలై 13 (వుదయం ప్రతినిధి)**



అక్షరాల వేదికపైకి చేరాలంటే ఆ చిన్నారులు రోజూ అగ్నిపరీక్ష ఎదుర్కోవాల్సి వస్తోంది. సాంకేతిక రంగంలో దూసుకుపోతున్నామంటున్న పాలకులు.. గ్రామీణ ప్రాంత విద్యార్థుల కనీస రవాణా సౌకర్యాలను గాలికొదిలేశారు. రెక్కలొచ్చి రోడ్డెక్కాల్సిన విద్యార్థులు, బస్సుల్లేక నిత్యం కిలోమీటర్ల మేర కాలినడకనే ఆశ్రయిస్తున్నారు. ఏళ్ల తరబడి పట్టిపీడిస్తున్న తుప్పత్రాల గ్రామ విద్యార్థుల రవాణా కష్టాలపై ఐజ మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ మహేశ్వరి వెంకన్న గౌడ్ సోమవారం పోరుబాట పట్టారు. విద్యార్థులతో కలిసి గద్వాల ఆర్టీసీ డిపో సీఐ బాల సరస్వతికి వినతిపత్రం అందజేసి, విద్యార్థుల ఇబ్బందులను కళ్లకు కట్టారు.

**వానొచ్చినా.. వరదొచ్చినా 'నడకే' శరణ్యం!**
తుప్పత్రాల గ్రామానికి చెందిన సుమారు 45 మంది విద్యార్థులు ఉత్తనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్నారు. అయితే, గ్రామానికి కనీస బస్సు సౌకర్యం లేకపోవడంతో నిత్యం కాలినడకనే పాఠశాలకు వెళ్లిరావడం వీరికి పరిపాటిగా మారింది. ముఖ్యంగా ప్రస్తుత వర్షాకాలంలో బురదమయమైన రోడ్లపై నడవలేక చిన్నారులు నరకయాతన అనుభవిస్తున్నారని కౌన్సిలర్ మహేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. సమయానికి బడికి వెళ్లలేక చదువు కుంటుపడుతోందని, విద్యార్థుల రక్షణ కూడా ప్రశ్నార్థకంగా మారిందని మండిపడ్డారు.

**కలెక్టరేట్‌లో విన్నపం**
ఆర్టీసీ సీఐని కలిసిన అనంతరం విద్యార్థుల ప్రతినిధి బృందం గద్వాల జిల్లా కలెక్టరేట్‌కు తరలివెళ్లింది. కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో జిల్లా పరిపాలనాధికారి (ఏఓ) రాంభూపాల్‌కు వినతిపత్రం సమర్పించారు. విద్యార్థుల భవిష్యత్తు, భద్రత దృష్ట్యా తక్షణమే రవాణా సౌకర్యం కల్పించేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించాలని కోరారు.

**ప్రమాద ఘంటికలు మోగిస్తున్న 'పాత నీటి ట్యాంకు'**
గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం సమీపంలో శిథిలావస్థకు చేరిన పాత నీటి ట్యాంకు ఉరితాడులా వేలాడుతోందని, దీనిని అత్యవసరంగా తొలగించాలని ఈ సందర్భంగా అధికారులను డిమాండ్ చేశారు. పాడుబడిన ఈ ట్యాంకు ఎప్పుడు కూలుతుందో తెలియక స్థానికులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని బతుకుతున్నారన్నారు. పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా చలనం లేదని, ఏదైనా ముప్పు వాటిల్లకముందే తక్షణమే స్పందించి ట్యాంకును కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ రాజు మాదిగ, ఉత్తనూరు ఉపసర్పంచ్ రామచంద్రారెడ్డి, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకుడు వి. వీరేష్, నాయకులు సమరసింహారెడ్డి, తెలుగు రామకృష్ణ, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వపాఠశాలలో నులిపురుగుల నివారణ కార్యక్రమం

**ఊర్కొండ , న్యూస్ 13 (వుదయం ప్రతినిధి):**
నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఈరోజు ఊరుకొండ పేట జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఊర్కొండ పేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో నులిపురుగుల మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రతి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని తమ పిల్లలకు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్ర వేయించాలని కోరారు. చిన్నారుల ఆరోగ్యమే కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తుకు పునాదని, నులిపురుగుల నివారణతో రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల సమస్యలను నివారిం4 వచ్చని అన్నారు. జూలై 12న మాత్రలు తీసుకోలేని పిల్లలకు జూలై 20న నిర్వహించే మాప్ అప్ డేలో మాత్రలు అందజేస్తామని వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. శివకుమార్ , ఎంపీహెచ్ఈఓ , ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ప్రధానోపాధ్యాయులు, రహీం. ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్తుల కూల్చివేత, అక్రమ మట్టి తరలింపుపై అడిషనల్ కలెక్టర్‌కు గ్రామస్థుల ఫిర్యాదు

**(వుదయం) ప్రతినిది/ మెదక్:**



అల్లాదుర్గం మండలం గడిపెద్దాపూర్ గ్రామంలో గత రెండు మూడు నెలలుగా గ్రామ పెద్ద చెరువులోని నల్లమట్టి, అలాగే గ్రామ శివారులోని గోరుగుట్ట ప్రాంతం నుంచి మొరాన్ని భారీగా బయట వ్యక్తులు, రియల్ ఎస్టేట్ దళారులు అక్రమంగా తరలిస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు.ఈ అక్రమ తవ్వకాలు, మట్టి మరియు మొరం తరలింపుపై గతంలో పలుమార్లు మండల తహసీల్దార్ (ఎమ్మార్వో), రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) గారికి ఫిర్యాదులు చేసినప్పటికీ, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే గ్రామంలో సుమారు 50 యేండ్ల క్రితం ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోరు,నీటి ట్యాంక్ మరియు ఇతర ప్రభుత్వ నిర్మించిన భవనాన్ని సంబంధిత శాఖల అనుమతులు (ఇరిగేషన్,rws) లేకుండా ప్రస్తుతం ఉన్న సర్పంచ్ గారి మద్దతుతో అక్రమంగా కూల్చివేసిన ఘటనపై గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో సోమవారం గ్రామస్థులు, యువకులు కలిసి మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ గారికి, ప్రత్యేక వినతిపత్రాలు సమర్పించి, అక్రమంగా మట్టి, మొరం తరలింపును వెంటనే నిలిపివేసి, ప్రభుత్వ ఆస్తిని అక్రమంగా తొలగించిన బాలయ్య వారి కుమారుడిపై మరియు దీనికి బాధ్యులైన వ్యక్తులు, దళారులు మరియు సంబంధిత వారిపై సమగ్ర విచారణ జరిపి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే విధంగా జరుగుతున్న ఈ అక్రమ కార్యకలాపాలను అరికట్టడంతో పాటు, గ్రామ సహజ వనరులు మరియు ప్రభుత్వ భూములను పరిరక్షించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మరువెల్లి కృష్ణ గౌడ్, నిరంజన్, ఆంజనేయులు వార్డు సభ్యులు విజయ్, అనిల్ మరియు గ్రామ యువకులు టీ.కృష్ణకుమార్,గణేష్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# సురక్షితమైన రవాణా వ్యవస్థను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- **మక్తల్ సభలో రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**నారాయణపేట, జూలై 13 (వుదయం ప్రతినిధి):**



రాష్ట్ర ప్రజలకు సురక్షితమైన రవాణా వ్యవస్థను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మక్తల్ నియోజకవర్గంలో హ్యామ్ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం కోసం విచ్చేసిన రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లకు రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్ తో పాటు ప్రజాప్రతినిధులు కలిసి రూ.237 కోట్లతో నిర్మించనున్న మక్తల్-నారాయణపేట నాలుగు లైన్ల హ్యామ్ రోడ్డుకు శంకుస్థాపన చేసి, హ్యామ్ రోడ్ల పైలాన్‌ను మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో రూ.573.28 కోట్లతో హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేశాం. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంత్రి కాక ముందు నుంచే ప్రతి సమావేశంలో మక్తల్-నారాయణపేట రహదారి గురించి ప్రస్తావిస్తూ, ఈ రోడ్డు నిర్మాణాన్ని మంజూరు చేయాలని నిరంతరం కోరేవారని, ఆ విజ్ఞప్తికి అనుగుణంగానే ఈ ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందని ఆయన తెలిపారు. మక్తల్ నియోజకవర్గంలో ఈరోజు ప్రారంభమైన రోడ్ల నిర్మాణ పనులు చారిత్రాత్మకమైనవని అన్నారు. ప్రజాప్రభుత్వం ప్రజల అవసరాలనే ప్రాధాన్యంగా తీసుకొని ఈ భారీ రహదారి ప్రాజెక్టులను మంజూరు చేసిందని తెలిపారుమక్తల్ నుంచి నారాయణపేట వరకు రహదారి నిర్మాణం ఎన్నో ఏళ్లుగా అగ్నిపరీక్షగా మారిందన్నారు. దాదాపు పది మంది జిల్లా పాలన అధికారులు, పలువురు ఎమ్మెల్యేలు మారినా ఈ రోడ్డు మంజూరు కాలేదని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల రవాణా కష్టాలు తొలగించాలనే సంకల్పంతో రూ.237 కోట్లతో మక్తల్- నారాయణపేట నాలుగు లైన్ల రహదారిని ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు.మక్తల్ నియోజకవర్గానికి ఏ అభివృద్ధి పని కోరినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రులు వెంటనే సానుకూలంగా స్పందిస్తూ నిధులు మంజూరు చేస్తున్నారని, ఇందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మక్తల్ అభివృద్ధి ప్రయాణానికి ప్రజల ఆశీర్వాదం, సహకారం ఎల్లప్పుడూ ఉండాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస, మార్కెట్ చైర్మన్ లు రాధా లక్మారెడ్డి, సదా శివా రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, ఆర్ అండ్ బీ సీ . ఈ .వెంకటేశ్వర్ రావు, ఎస్.ఈ రాజేందర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావాన్ని సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక అమలు

- **మూడు దశల్లో కంటింజెన్సీ ప్లాన్ అమలు – రైతులకు ముందస్తు అవగాహన, ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి**
- **పటాన్‌చెరులోని ఇక్రిశాట్‌లో రాష్ట్రస్థాయి సమీక్ష నిర్వహించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**సంగారెడ్డి, జూలై 13,వు దయం:**
రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను ముందుగానే అంచనా వేసి, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా శాస్త్రీయ ప్రణాళికతో ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు.
సోమవారం పటాన్‌చెరులోని *ఇక్రిశాట్ (ICRISAT)*లో రాష్ట్రస్థాయి వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, నీటిపారుదల, భూగర్భ జలాలు, విద్యుత్, వాతావరణ తదితర అనుబంధ శాఖల ఉన్నతాధికారులతో "రాష్ట్రంలో ఎల్‌నినో నేపథ్యంలో కంటింజెన్సీ ప్లానింగ్" పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జూలై 15, జూలై 30, ఆగస్టు 15 తేదీలను ప్రామాణికంగా తీసుకుని మూడు దశల్లో కంటింజెన్సీ ప్రణాళికను అమలు చేయాలని సూచించారు. వర్షపాత పరిస్థితులను నిరంతరం సమీక్షిస్తూ ప్రతి జిల్లాకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.వర్షాలు ఆలస్యమైనా లేదా తక్కువగా కురిసినా రైతులు ఇబ్బందులు పడకుండా వరికి బదులుగా పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు, వేరుశనగ, పెసలు, మినుములు, కందులు, సజ్జలు, జొన్నలు వంటి తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. అలాగే తక్కువ కాల వ్యవధిలో దిగుబడి ఇచ్చే స్వల్పకాలిక విత్తనాలను అందుబాటులో ఉంచి రైతులకు అవసరమైన విత్తనాల సరఫరాలో ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఇక్రిశాట్, భారత వాతావరణ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఉద్యాన విశ్వవిద్యాలయం, ఐసీఏఆర్, ఐఐఓఆర్, ఐఐఎంఆర్ తదితర సంస్థల శాస్త్రవేత్తలు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం అంచనాలు, పంటలపై




ప్రభావం, తేమ సంరక్షణ, సూక్ష్మ నీటిపారుదల, పంటల వైవిధ్యీకరణ, వాతావరణ ఆధారిత వ్యవసాయం పై వివరించారు.ఈ సమావేశంలో వ్యవసాయ & సహకార శాఖ ప్రభుత్వ కార్యదర్శి కే.సురేంద్రమోహన్, ఉద్యాన & సెరికల్చర్ శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష, స్పెషల్ కమిషనర్ & రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ రాహుల్ రాజ్, వ్యవసాయ & పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ బి. గోపి, టీజీఎస్‌డబ్ల్యూసీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. లక్ష్మి, టీజీఎస్పీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్, హాకా మేనేజింగ్ డైరెక్టర్ కె. చంద్రశేఖర్, భారత వాతావరణ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఉద్యాన విశ్వవిద్యాలయం, ఐసీఏఆర్, ఐఐఓఆర్, ఐఐఎంఆర్, ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు, అలాగే వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, భూగర్భ జలాలు, నీటిపారుదల, విద్యుత్ తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# గ్రేటర్ హైదరాబాద్



## మనీదీప్ కుటుంబాన్ని పరామర్శించిన దత్తాత్రేయ



**మనీదీప్ క్షేమంగా తిరిగి రావడానికి అన్ని ప్రయత్నాలు కొనసాగుతున్నాయి – కుటుంబానికి దత్తాత్రేయ భరోసా**

**ముషీరాబాద్, జూలై 13(వుదయం)**

ఫిన్లాండ్‌లో ఈ ఏడాది మే 6వ తేదీ నుంచి అదృశ్యమైన బి.టెక్ విద్యార్థి గుజ్జా మనీదీప్ రెడ్డి కుటుంబాన్ని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సోమవారం హైదరాబాద్‌లోని వనస్థలిపురం వైదేహి నగర్ కాలనీలోని వారి నివాసంలో పరామర్శించారు.ఈ సందర్భంగా మనీదీప్ తల్లిదండ్రులు ముత్యం రెడ్డి, మమతా రెడ్డిని కలిసి కేసుకు సంబంధించిన తాజా పరిణామాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యుల ఆవేదనను ఓర్పుగా విన్న దత్తాత్రేయ, మనీదీప్‌ను గుర్తించి క్షేమంగా స్వదేశానికి తీసుకురావడానికి సంబంధిత అధికారులు అన్ని స్థాయిల్లో చర్యలు కొనసాగిస్తున్నారని తెలిపారు.ఈ ఘటన అత్యంత బాధాకరమని పేర్కొన్న ఆయన, మనీదీప్ క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో తాము కుటుంబానికి అండగా ఉంటామని, సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు తనవంతు సహకారం, మద్దతు నిరంతరం అందిస్తానని హామీ ఇచ్చారు. మనీదీప్ ఆచూకీ కోసం కేంద్ర, విదేశాంగ శాఖ అధికారులతో పాటు సంబంధిత యంత్రాంగం మరింత వేగంగా చర్యలు తీసుకుని, అతడిని సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని ఈ సందర్భంగా దత్తాత్రేయ కోరారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, అన్ని వర్గాలు కలిసి మనీదీప్ క్షేమంగా తిరిగి రావాలని ప్రార్థించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నులిపురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ

**"ఆరోగ్యవంతమైన పిల్లలే దేశ భవిష్యత్తు" – మాజీ కార్పొరేటర్ ఎ. పావని వినయ్ కుమార్**

**ముషీరాబాద్, జూలై 13(వుదయం)**

పిల్లల ఆరోగ్య పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ప్రతి విద్యార్థికి ఎంతో ఉపయోగకరమని గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ఎ. పావని వినయ్ కుమార్ అన్నారు. సోమవారం గాంధీనగర్ డివిజన్ పరిధిలోని ఎస్ఆర్‌టీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పిల్లల్లో నులిపురుగుల కారణంగా రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల మందగించడం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. అందువల్ల ప్రతి విద్యార్థి సంవత్సరానికి రెండుసార్లు అల్బెండజోల్ మాత్ర తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.



ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) మార్గదర్శకాలు, భారత ప్రభుత్వ సిఫార్సుల మేరకు ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉచితంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు కూడా అపోహలకు తావివ్వకుండా తమ పిల్లలకు మాత్రలు వేయించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు."ఆరోగ్యవంతమైన పిల్లలే ఆరోగ్యవంతమైన భారతదేశానికి పునాది" అని పేర్కొంటూ, ప్రతి విద్యార్థి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్ కుమార్, బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉపాధ్యాయులు శోభారాణి, సునీత, సౌజన్య, సుమిత తదితరులు పాల్గొన్నారు.

## కవాడిగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



**- విద్యార్థుల విద్యాభివృద్ధికి అండగా నిలవాలి – ఎమ్మెల్యే ముఠా గోపాల్**

**ముషీరాబాద్, జూలై 13(వుదయం)**

కవాడిగూడ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో టీఆర్ఎస్ నాయకుడు విద్యాసాగర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై విద్యార్థులకు స్వయంగా స్కూల్ బ్యాగులను అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. సమాజ సేవలో భాగంగా విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం అభినందనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో యువ నాయకుడు ముఠా జయసింహ, వల్లాల శ్రీనివాస్ యాదవ్, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, కల్వ గోపి, రాజశేఖర్ గౌడ్, సాయి కుమార్, శ్రీకాంత్, ప్రభాకర్ తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

## బొల్లారంలో ఘనంగా జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం



**జిన్నారం జూలై 13(వుదయం ప్రతినిధి)**

బొల్లారం పట్టణంలోని పాఠశాలల్లో ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్య బృందం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు నులి పురుగుల నివారణ నిమిత్తం ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. అనంతరం డాక్టర్ మహేష్‌కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు ఎల్లప్పుడూ చేతులను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. 1 నుండి 19 సంవత్సరాలలోపు విద్యార్థులకు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. మాత్రలు వేసుకొని విద్యార్థులకు ఈనెల 20వ తేదీన మాప్ అప్ డే నిర్వహించి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని వైద్యాధికారి కోరారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మునిపల్లి మండల ఉపసర్పంచ్‌ల ఫోరం నూతన కమిటీ ఏర్పాటు



**- అధ్యక్షుడిగా మారుతి ఎన్నిక**

**మునిపల్లి (వుదయం):**

ఉపసర్పంచ్‌ల సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధిలో వారి పాత్రను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో సంగారెడ్డి జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు చిలపల్లి వీరన్న ఆధ్వర్యంలో మునిపల్లి మండల ఉపసర్పంచ్‌ల ఫోరం నూతన కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో తాటిపల్లి గ్రామ ఉపసర్పంచ్ మారుతి రెడ్డిని మునిపల్లి మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే మల్లికార్జున్‌పల్లి గ్రామ ఉపసర్పంచ్ గడిల విట్టల్ రెడ్డిని ఉపాధ్యక్షుడిగా, మనసంపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఆనంద్ను ప్రధాన కార్యదర్శిగా, బోడిశెట్టిపల్లి గ్రామ ఉపసర్పంచ్ బసవరాజ్ను కార్యదర్శిగా, పోల్కంపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఆనంద్ను సలహాదారుగా నియమించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చిలపల్లి వీరన్న మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో ఉపసర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రజలకు చేరవేతలో ఉపసర్పంచ్‌లు చురుకుగా పనిచేయాలని సూచించారు.
నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాల ఉపసర్పంచ్‌లను సమన్వయం చేసుకుంటూ వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.సమావేశంలో ఉపసర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు మరియు ఫోరం సభ్యులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పరిగి పిఎస్ లో ఎస్పీ తనిఖీ

**వికారాబాద్ జిల్లా జులై 14, (వుదయం ప్రతినిధి పూడూర్ )**



వికారాబాద్ జిల్లా పరిగి పట్టణం, వికారాబాద్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీస్ సోమవారం పరిగి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాల పనితీరు, రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల పురోగతి, ( సిసిటి ఎన్ఎస్ ) నమోదు, స్టేషన్ పరిశుభ్రత, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించి అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును వెంటనే స్వీకరించి, చట్టబద్ధంగా విచారణ పూర్తి చేసి బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరికి స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని తెలిపారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, డ్రగ్స్, గంజాయి, పేకాట, అక్రమ మద్యం, సైబర్ నేరాలు మరియు ఇతర సంఘవిద్రోహ కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగిస్తూ సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. రాత్రి వేళల్లో వాహన తనిఖీలు, బీట్ పెట్రోలింగ్, విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని, గ్రామ పోలీస్ అధికారులు (విపివో లు), "వికారాబాద్ సురక్ష మిత్ర" వాలంటీర్లతో సమన్వయం పెంచి ప్రజల్లో భద్రతపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.అనంతరం "వికారాబాద్ రక్షణ నేత్రం" కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును, వాటి ద్వారా జరుగుతున్న పర్యవేక్షణను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి, గ్రామాలు, ప్రధాన రహదారులు, కూడళ్లు మరియు ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలను సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తూ నేరాల నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. అలాగే సీసీటీఎన్ఎస్ , ఈ సాక్షా వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ, పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, పారదర్శకత, ప్రజాసేవా దృక్పథంతో పనిచేస్తూ జిల్లా పోలీస్ శాఖ ప్రతిష్ఠను మరింత పెంచాలని పోలీస్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పరిగి డీఎస్పీ శ్రీనివాస్, పరిగి సీఐ కొండల్ రెడ్డి, పరిగి ఎస్ఐ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్రిడ్జ్‌లో మంటలు.. భారీ ఆస్తి నష్టం



**సంగారెడ్డివు దయం**

: సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని గాయత్రి శ్రీనివాసం అపార్ట్మెంట్ తొలి అంతస్తులో సోమవారం తెల్లవారుజామున ఫ్రిజ్‌లో షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి అగ్నిప్రమాదం సంభవించింది.ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న నగలు, నగదు, బట్టలు, గృహోపకరణాలు సహా విలువైన వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. దీంతో మంటలు ఇతర ఫ్లాట్లకు వ్యాపించకుండా నివారించగలిగారు.సమయానికి స్పందించి పెద్ద ప్రమాదాన్ని తప్పించిన అగ్నిమాపక సిబ్బందికి అపార్ట్మెంట్ నివాసితులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు.

## ఎస్. ఐ. ఆర్. లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి.........

**- మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి.**

**వుదయం పెద్ద శంకరంపేట ప్రతినిధి జులై 13**



పెద్ద శంకరంపేట్ ఎస్ ఐ ఆర్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే ఉమ్మడి జిల్లా సర్ సమన్వయకర్త శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పెద్ద శంకరంపేట లోని మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ నివాసంలో ఆయా గ్రామాల బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలతో ఎస్ ఐ ఆర్ పై అవగాహన కల్పించారు. గ్రామాలలో ప్రతి ఒక్క ఓటరు రెండు ఫారాలు తీసుకొని ఒక ఫారం బి.ఎల్.ఓ. లకు ఇవ్వాలని. మరొక ఫారం రిసీవ్డ్ కాపీగా తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. పెద్ద శంకరంపేట మండలంలో పలు గ్రామాలలో కొంతమంది ఓటర్లకు సంబంధించి ఎస్ ఐ ఆర్ స్వరాలు ఇప్పటివరకు రాలేవని తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర చీఫ్ ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి తో ఫోన్లో తెలిపారు. అదేవిధంగా గ్రామాలలో ఓటర్లకు ఒక్క ఫారం మాత్రమే ఇస్తున్నారని కూడా రెండవ ఫారం తప్పనిసరిగా అందించాలని ఆయనకు కోరారు . ఈనెల 24వ తేదీ లోపు ప్రతి ఒక్క ఓటరు వారికి సంబంధించిన ఎస్ ఐ ఆర్ ఫారాన్ని సంబంధిత పిఎల్ఓ లకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జగన్ శ్రీనివాస్,మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ. నాయకులు జంగం రాఘవులు,సురేష్‌గౌడ్ దత్తు, సుభాష్, వెంకటరెడ్డి, ఆయా గ్రామాల బి. ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలనతోనే విద్యార్థుల ఆరోగ్యం : కోహీర్ మున్సిపల్ చైర్మన్ "



**కోహీర్, జులై 13 (వుదయం ప్రతినిధి):**

కోహీర్ మున్సిపాలిటీ పరిధిలోని పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యంపై తాము ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ (కాంగ్రెస్) స్పష్టం చేశారు. "జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం" సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చిన్నపిల్లల్లో రక్తహీనత, పౌష్టికాహార లోపానికి ప్రధాన కారణం నులిపురుగుల సంక్రమణేనని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.
మున్సిపల్ సిబ్బంది, ఆశా వర్కర్లు, విద్యాశాఖ అధికారుల సమన్వయంతో ప్రతి ఇంటికీ ఈ సందేశాన్ని తీసుకెళ్తామని చైర్మన్ చెప్పారు. మాత్రలను నమిలి మింగడం ద్వారానే పూర్తి ఫలితం ఉంటుందని తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తామన్నారు. పట్టణ పరిధిలోని మురికివాడలు, వెనుకబడిన వార్డులలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం ద్వారా నులిపురుగుల వ్యాప్తిని అరికట్టవచ్చని చైర్మన్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని, ఈ కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేయడానికి కౌన్సిలర్లు అందరూ క్షేత్రస్థాయిలో సహకరించాలని కోరారు. కోహీర్ పట్టణాన్ని ఆరోగ్యవంతమైన మరియు నులిపురుగులు లేని మున్సిపాలిటీగా మార్చడమే తమ లక్ష్యమని చైర్మన్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై పాఠశాలల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వ దం ద్వారా ఇలాంటి వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించనున్నారు మాత్రల పంపిణీ సమయంలో ఏ ఒక్కChild (విద్యార్థి) కూడా మిస్ అవ్వకుండా ఉండేలా వార్డుల వారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తాం స్థానిక ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ సామాజిక బాధ్యతలో భాగస్వాములు కావాలని చైర్మన్ పిలుపునిచ్చారు.

## విద్యుత్ సమస్యను పరిష్కరించుటకు తగు చర్యలు

**వికారాబాద్ జూలై 13 (వుదయం బ్యూరో)**

విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా, మర్పల్లి మండలం పట్లూర్ గ్రామ పరిధిలో 33/11 కెవి సబ్ స్టేషన్ కు శంకుస్థాపన, మర్పల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, ఇందిరమ్మ ఇంటిని సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభోత్సవం గావించారు.ఈ సందర్భంగా సభాపతి గడ్డ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్య లేకుండా అవసరమున్న ప్రాంతాల్లో సబ్ స్టేషన్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పట్లూరు సబ్ స్టేషన్ ఏర్పాటుకు 3 కోట్ల 04 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందని సభాపతి తెలిపారు. సబ్ స్టేషన్ ఏర్పాటు వల్ల చుట్టుపక్క గ్రామాలకు విద్యుత్తు అంతరాయం ఉండదని ఆయన తెలిపారు. అదేవిధంగా మర్పల్లి మండల ప్రాథమిక ఉప కేంద్రాన్ని అందుబాటులోకి తేవడం జరిగిందని ఆయన తెలిపారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని అదే విధంగా ఎప్పుడు మందులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని వైద్యాధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సభాపతి బిపి చెక్ చేసుకున్నారు. అదేవిధంగా విద్యార్థినీ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. అనంతరం మర్పల్లిలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి దంపతులకు నూతన వస్త్రాలను సభాపతి అందజేశారు. ఈ కార్యక్రమాల్లో విద్యుత్ శాఖ డీఈ సంజీవ్, డీఎంహెచ్ఓ సుధాకర్ లాల్, పట్లూ రు, మర్పల్లి సర్పంచులు బనావత్ పరశురాం, మాడుగు రామేశ్వర్, తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీడీఓ శాంత, పట్లూరు వైద్యాధికారి వివిఎస్ మానస హర్ష, వివిధ గ్రామాల సర్పంచ్ లు సంజీవరెడ్డి, చుక్కా రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, ఆనంద్, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD**
**O.S NO. 1698 of 2026**

***Between:***
1) Kaitha Varalakshmi, W/o. Kaitha Venu Gopal, D/o. Late Kotla Narayana, aged: 53 years, Occ: Housewife, R/o. H.No. 1-2-215/15/A, Domalguda, Gagan Mahal Road, Himayathnagar, Hyderabad, Telangana-500029.
2) Balaram Laxmi, W/o. Late Balaram Sekhar Babu, D/o. Late Kotla Narayana, aged: 51 years, Occ: Housewife, R/o. H.No. 8-3-229/H/46, Hylam Colony, Venkatagiri, Yousuf Guda, Goutham Vidya Nikethan School, Hyderabad, Telangana-500045
3) Kotla Srinivas Rao, S/o. Late Kotla Narayana, aged: 49 years, Occ: Private Employee, R/o. 8-3-229/H/81, Venkatgiri, Hylam Colony, Hyderabad, Telangana-500045.

**.... Plaintiffs**

**AND**

1. The Tahsildar, Mandal Revenue Office Shaikpet, Road No 2, Banjara Hills, Hyderabad-500034, Telangana.
2. All concerned

**.... Defendants**

That the abovenamed plaintiffs herein filed the SUIT FOR LEGAL HEIRS OF THE **DECEASED LATE KOTLA NARAYANA AND KOTLA RADHA,** the case is posted to 24-07-2026. Therefore, all are concerned, i.e. Defendant No.2 is hereby called upon to appear before the Hon'ble Court above mentioned on 24-07-2026 at 10.30 AM either in person or through counsel, otherwise the above matter will be heard and decided as per law.

***(BY ORDER OF THE COURT)***

Sd/-
**M/s. THARUN & ASSOCIATES**
**G.THARUN RAJ,**
**B. BALANARSU,**
**Advocates for the Petitioners,**
**# 11-2-469 & 470, Flat No.107, 1 st Floor, Seethaphalmandi, Secunderabad -61.**
**Cell: 9866911130.**

**IN THE COURT OF THE HON'BLE XXVII ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT; SECUNDERABAD**
**O.S. No 46 of 2026**

***Between:***
**Kotturu Satyamma and 5 Others**

**.... Plaintiffs**

**AND**

1. The Tahsildar, Karkahana Mandal Secunderabad
2. All Concerned

**.... Defendants**

1. Tahsildar Kharkhana Mandal Secunderabad
2. All Concerned

**.... Defendants**

Please take notice that the above plaintiff have filed above suit to declare the plaintiffs as legal heirs of deceased Kotturu Ganapathi who died on 18-11-2007 and for issuance of legal heirs certificate in respect of suit schedule property stands in the name of Kotturu Ganapathi. Any persons having any objections to the above claim, they are directed to appear before the Honourable Court on 27-7-2026 at 10-30 A.M.

***(By Order of the Honourable Court)***

**Sd/-**
**E.S. VARA PRASAD**
**Advocate**
**H.No. BA, B.L 3-6-260/1, Beside Show Room, Royal Enfield IHimayatnagar, hyderabad-29.**
**Cell: 9391319607**

**IN THE COURT OF THE HON'BLE VI ADDL JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DIST AT L.B.NAGAR**
**O.S.No. 493 OF 2026**

***Between:***
Jayalakshmi Kaup & others

**.... Plaintiffs**

**AND**

The Tahasildar& another

**.... Defendants**

**NOTICE**

**1.The Tahasildar, Saroornagar Mandal, R.R.Dist**
**2. All Concerned**

Please take Notice that the above said Plaintiffs have filed Declaration of legal heir of Late Sri. Gopal Krishna Kaup against you on the file of **Hon'ble VI ADDL JUNIOR CIVIL JUDGE,RANGA REDDY DIST AT L.B.NAGAR, vide O.S.No.493 of 2026,** The said suit is posted on 30.07.2026 for your appearance. Please be present in the court on the above said date either in person or through your authorized representative at 10.30 A.M. on 30.07.2026, failing which, the Hon'ble Court shall pass appropriate orders placing you exparte.

***(BY ORDER OF THE COURT)***

Sd/-
**SRI.B. GOPAL KRISHNA,**
**M. BALA KRISHNA**
**K. SANDEEP,**
**ADVOCATES.**
**H.No:3-5-167/1/4A, First Floor, Narayanaguda,Hyderabad**
**Cell 9246888669,9014703889**

**IN THE COURT OF THE HON'BLE 5TH JUNIOR CIVIL JUDGE: CITY CIVILCOURT AT: HYDERABAD**
**O.S.NO. 1875 OF 2026**

***Between:***
1. Singamsetty Sridhar, S/o. Late Singamsetty Hanumantha Rao, aged 46 years, Occ: Business, R/o. 6-1-72, A-201, Sree Mahalakshmi Meadows, Lakdikapul, Hyderabad – 500004.
2. Singamsetty Naveen, S/o. Late Singamsetty Hanumantha Rao, aged 56 years, Occ: Business, R/o. 5/10, Prakash Nagar, Stonehousepet, Nellore – A.P.524002.

**.... Plaintiffs**

**AND**

1) The Mandal Revenue Officer, Khairtabad, Hyderabad, Telangana
2) All Concerned

**.... Defendants**

Please take notice that the Petitioners filed the above case for Declaration of the Legal Heirs of Late. SINGAMSETTY HANUMANTHA RAO, Seeking leave of the Hon'ble 5TH Junior Civil Judge, City Civil Court, Hyderabad in OS.No.1875 of 2026 to declare the Plaintiffs are the legal heirs of the deceased Late.Singamsetty Hanumantha Rao and to declare the Plaintiff No.1 to 2 are the only legal heirs. Any person having any objection whatsoever may appear before the Hon'ble Court, either Personally or through advocate counsel, at 10.30 a.m on 06/08/2026, otherwise the Hon'ble Court would pass appropriate Orders.

***(BY ORDER OF THE COURT)***

Sd/-
**Uma Sankar.T**
**Advocate.**
**Hyderabad**
**Mobile:9885183331**




జానకమ్మ వెక్కి వెక్కి ఏడ్చారు

"ప్రతిఘటన సినిమాలో ఈ దుర్యోధన.. దుశ్శాసన... పాటను నేను ఎప్పటికీ మర్చిపోలేను. ఆ పాటకు నేను గిటారు వాయించా. జానకమ్మ తప్ప మరొకరు పాడలేని పాట అది. ఆ పాట రికార్డింగ్ పూర్తవ్వగానే ఆమె వెక్కి వెక్కి ఏడ్చారు. కళాకారులు ఎంతో సున్నిత హృదయంతో ఉంటారు. ఆ పాట సందర్భం, అందులోని భావాన్ని ఆమె మనసులోకి తీసుకుని పాడారు. ఆ అమ్మ ప్రతీ పాటను అలాగే పాడుతుండేవారు. అప్పుడు మా గురువు, నేను, మా బృందం జానకమ్మకు ఓదార్చాం.మా నాన్న సంగీత దర్శకత్వంలో కూడా ఆమె.. పగలే వెన్నెల...లాంటి ఎన్నో పాటలు పాడారు."

**- కోటి, ప్రముఖ సినీ సంగీత దర్శకుడు**

## వే'మన' పద్యం

**ఏమి గొంచువచ్చె నేమితాఁ గొనిపోవుఁ**
**బుట్టువేళ నరుడు గిట్టువేళ**
**ధనము లెచటికేగు దానెచ్చటికినేగు**
**విశ్వదాభిరామ! వినురవేమ!**



# సంపాదకీయం

## గో బ్యాక్ మోడీ

ఒకదేశాధినేత మరో దేశంలో అడుగుపెడితే సాధారణంగా ఆ దేశ ప్రజలు సాదరంగా స్వాగతం పలుకుతారు. రెండు దేశాల మధ్య స్నేహ సంబంధాలు మరింత బలపడాలని ఆకాంక్షిస్తారు. కానీ భారత ప్రధాని నరేంద్ర మోడీ విదేశీ పర్యట నకు వెళ్లిన ప్రతిసారీ ''గో బ్యాక్ మోడీ'', ''స్టాప్ మోడీస్ హ్యూమన్ రైట్స్ అబ్యూజెస్'' వంటి నినాదాలు వినిపించడం ఇప్పుడు సాధారణ దృశ్యంగా మారింది. ఇది ఒక వ్యక్తిపై వ్యతిరేకత మాత్రమే కాదు.. పాలనా విధానంపై ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న అసంతృప్తికి ప్రతిబింబం. ఇటీవల ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా మన ప్రధానికి మరోసారి చేదు అనుభవం ఎదురైంది. భారతీయ ప్రవాసులు, మానవ హక్కుల కార్యకర్త లు ప్లకార్డులతో నిరసనలు చేపట్టారు. భార త్‌లో విద్వేష రాజకీ యాలు, మైనార్టీలపై దాడు లు, ప్రజాస్వామ్య సంస్థల బలహీనత, భావ ప్రకటనా స్వేచ్ఛపై ఆంక్షలు వంటి అంశాలను వారు ప్రస్తావిం చారు. విదేశాల్లో భారత ప్రధానికి ఇలాంటి నిరసనలు ఎదురుకావడం దేశ ప్రజాస్వామ్య పరి స్థితిపై అంతర్జాతీయ స్థాయిలో వ్యక్తమవు తున్న ఆందోళనకు ఓ సంకేతం.

ఇది మొదటిసారి కాదు. అమెరికాలో ''హౌడీ మోడీ'', ''నమస్తే ట్రంప్'' కార్య క్రమాల సమయంలోనూ సభా ప్రాంగణాల వెలుపల నిరసనలు పెల్లుబికాయి. ఖలిస్తాన్ ఉద్యమానికి సం బంధించిన అంశాలతో పాటు మానవ హక్కుల ఉల్లంఘనలపై అనేక సంఘాలు నిరసనలు చేపట్టాయి. బ్రిక్స్ సదస్సు కోసం బ్రెజిల్‌కు వెళ్లినప్పుడు కూడా భారతీయ ప్రవాసులు ''గో బ్యాక్ మోడీ'', ''సేవ్ ఇండియా'', ''స్టాప్ హేట్'' వంటి ప్లకార్డుల్ని ప్రదర్శించారు. ఇది బ్రెజిల్‌తో ముగిసిన కథ కాదు. బ్రిటన్, కెనడా పర్యటనల్లోనూ భారీ ఎత్తున ఆందోళ నలు చోటు చేసుకున్నాయి. లండన్‌లోని భారత హై కమిషన్ సమీపంలో, అలాగే ప్రధాని పాల్గొన్న కార్యక్రమాల వద్ద కూడా నిరసనలు పెద్దఎత్తున వ్యక్తమయ్యాయి. సిడ్నీ పర్యటన సమయంలోనూ వ్యతిరేక గళాలు వి నిపించాయి. జర్మనీ, ఫ్రాన్స్ వంటి దేశాల్లో మానవ హక్కుల సంస్థలు, విద్యార్థి సంఘాలు, ప్రవాస భారతీయ సంఘాలు నిరసన లు చేపట్టాయి. స్విట్జర్లాండ్ లో ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాలకు హాజరైన సందర్భంలో కూడా ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూ పలు సంఘాలు స్పందించాయి.

ప్రతి పర్యటన లోనూ ఇవే నిరసనలు, ప్రతి దేశంలో ఇవే భిన్నస్వరాలు. ఈ నిరసనల నేపథ్యాన్ని పరిశీలిస్తే ఒక్క సారిగా పుట్టుకొచ్చినవి కావు. గత పన్నెండేండ్ల కాలంగా మోడీ ప్రభుత్వ పాలనలో పెరుగు తున్న విభజన రాజకీయాలపై ప్రవాసుల్లోనూ ఆందోళన పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా నిరుద్యోగం విజృంభిస్తోంది. అది అమెరికానే కాదు, అన్నిదేశాలతో పాటు అస్ట్రేలియానూ పాకింది. భారత్ అందులో రెట్టింపు స్థానంలో ఉంది. ఉద్యోగాల పేరుతో తెచ్చిన అగ్నిపథ్‌లోని ''అసలు కుట్ర''ను దేశమంతా గమ నించింది. తాత్కాలిక ప్రలోభాలతో రాజకీయాలు ఎంతోకాలం సాగవు. అందుకే అక్కడ, ఇక్కడ, ఎక్కడన్నది కాదు, యువత ఉద్యమ స్వరం పెంచుతోంది. ఇంకా చెప్పాలంటే, ఎన్నికల లాభం కోసం మతాన్ని రాజకీయ ఆయుధంగా మార్చడం, ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలు, కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగం అనేక చర్చలు లేవనెత్తాయి. పార్లమెంటు చర్చల ప్రాధాన్యత తగ్గించడం, రాజ్యాంగ సంస్థల స్వతంత్రతను బలహీన పరచడం వంటి చర్యలు విద్యా వంతులు, మేధావి వర్గాల్లోనూ అసహనాన్ని పెంచాయి. ముఖ్యంగా మణిపూర్ అరాచకం. నెలల తరబడి కొనసాగిన హింసపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించాయి. రెండు తెగల మధ్య జరిగిన ఘర్షణకు మరింత ఆజ్యం పోశాయి. దాని ఫలితం ఇద్దరు కూకీ మహిళలను వివస్త్రలుగా చేసి నడిరోడ్డుపై నడిపించి హత్య చేయడం పట్ల ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు చెలరేగాయి. ఇలాంటి ఘటనలే అంతర్జాతీయంగా ప్రజాస్వామ్య సూచికల్లో భారత్‌ను అధఃపాతాళానికి తొక్కేశాయి! ఇవి దేశ సరిహద్దులు దాటి విదేశాల్లో నివసిస్తున్న భారతీయుల భావోద్వేగాలపైనా ప్రభావం చూపాయి. ఆ భావోద్వేగాలే ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నేడు తమ గొంతుల్ని పెద్దవిగా చేస్తున్నాయి. ఒక దేశ ప్రధాని విదేశాలకు వెళ్లినప్పుడు ఆ పర్యటన దేశ గౌరవాన్ని పెంచాలి. పెట్టుబడులు, సాంకేతిక సహకారం, ద్వైపాక్షిక సంబంధాలు, శాంతిస్నేహ సందేశాలు ప్రధానంగా ఉండాలి. కానీ ప్రతి పర్యటనలోనూ నిరసనలే ప్రధాన వార్తగా మారితే అది వ్యక్తిగత ప్రతిష్ఠకే కాదు, దేశ ప్రతిష్టకూ నష్టం. అధికార ప్రచార యంత్రాంగం విదేశీ సభల్లో జన సమీకరణను విజయంగా చూపించవచ్చు.




**రచనలు పంపండి**

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవల సిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.
voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020


## దివికేగిన నటనలో మేటి సుందరి సరోజా దేవి

07 జనవరి 1938న శుభ గడియల్లో రుద్రమ్మ బైరప్ప పుణ్య దంపతులకు బెంగుళూరులో చిన్నారి సరోజా దేవి జన్మించింది. పోలీసు అధికారి అయిన తండ్రి బైరప్పకు నాటకాలంటే మక్కువ ఉండేది. ఆయన నాటకాల్లో కూడా వివిధ పాత్రలు వేసే వారు. చిన్నతనంలోనే సరోజా దేవితో నటింపజేసి మురిసి పోయేవారు. దక్షిణ భారత చలన చిత్ర తెరపై నటిగా మెరిసిన "అభినవ సరస్వతి" సరోజా దేవి నటనను చూసి ప్రేక్షకులు మురిసిపోయే వారు. తెలుగు, కన్నడ, తమిళ, హిందీ భాషా సినిమాల్లో నటించింది మన సరోజా దేవి. సరోజా దేవి అందాల రాసిగా, నటనలో మేటిగా, పలు భాషలో స్పష్టంగా మాట్లాడే నటిగా, అత్యుత్తమ చారిత్రాత్మక సినిమాల్లో గంభీర మనోహర నటిగా, ముఖకవళికలు హావభావాలతో, అందాన్ని అభినయంతో మేళవించి వెండి తెరపై తనదైన చెరగని ముద్రను వేశారు.

**బహుభాషా నటీమణి:**

పాఠశాల విద్యను పూర్తి చేసిన సరోజా దేవి ఉపాధ్యాయ వృత్తిని ఇష్టపడినప్పటికీ, తన 13వ ఏట ఆమె నటించిన నాటకాన్ని చూసిన నిర్మాత 'కన్నప్ప భాగవతార్' చొరవతో 1955లో 'మహాకవి కాళిదాస' కన్నడ చిత్రంతో సినిమాలో తెరంగేట్రం చేసింది. సినీ అవకాశాలు పెరగడంతో మద్రాసుకు మకాం మార్చి తెలుగు, తమిళ, హిందీ సినిమాల్లో సహితం నటించింది. సరోజా దేవి నటించిన హిందీ సినిమా 'ససురాల్'ను చూసిన ఉత్తరాది ప్రేక్షకులు ఆమెను "మద్రాస్ కా సుందరి" అని అభివర్ణించారు. తన జీవిత కాలంలో దాదాపు 200లకు పైగా సినిమాల్లో నటించి తన నట ప్రతిభను ప్రదర్శించి విమర్శకులను సహితం మెప్పించారు. తొలి తెలుగు సినిమా 'పెళ్లి సందడి' అయినప్పటికీ విడుదలైన తొలి తెలుగు సినిమాగా 'పాండురంగ మహత్మ్యం' నిలిచింది. హిందీలో దిలీప్ కుమార్, సునీల్ దత్, రాజేంద్ర కుమార్, తమిళంలో ఎం జీ ఆర్, శివాజీ గణేషన్, జెమినీ గణేషన్, తెలుగులో ఎన్ టి ఆర్ లాంటి నాటి అగ్ర నటుల సరసన నటించి మెప్పించారు. ఒక్క ఎం జీ ఆర్‌తో కలిసి 30, శివాజీ గణేషన్‌తో 25 విజయవంతమైన సినిమాల్లో నటించింది మన సరోజా దేవి.

**సరోజా దేవి కుటుంబ, సినీ జీవితం:**


ప్రముఖ బహుభాషా నటుడు కోట శ్రీనివాసరావు మృతి నుంచి తెలుగు ప్రేక్షకులు తేరుకోక ముందే మరో బహుభాషా నటి కూడా తన 87వ ఏట తుది శ్వాస విడవడం సినీ అభిమానుల మనసును కలిచి వేస్తున్నది. అలనాటి విశ్వ సుందరి తన నటన, అభినయాలతో ప్రేక్షకులను కట్టి పడేసి మంత్ర ముగ్ధులను చేసిన బి సరోజా దేవి వయసు రీత్యా వచ్చిన అనారోగ్యాల కారణంగా బెంగుళూరులోకి తన నివాసంలో కన్ను మూసింది. సరోజా దేవి 19వ ఏటనే వంద సినిమాల్లో, 23వ ఏటనే 161 సినిమాల్లో నటించి ఏడు దశాబ్దాల పాటు సినీ పరిశ్రమలో తన అసమాన ప్రతిభను రుజువు చేసుకుంది. శ్రీహర్షను వివాహమాడిన సరోజా దేవికి భువనేశ్వరి, ఇందిరా పరమేశ్వరి అనే ఇద్దరు కూతుర్లు, గౌతం రామచంద్ర అను కుమారుడు ఉన్నారు.



**సరోజా దేవి జన్మించింది. పోలీసు అధికారి అయిన తండ్రి బైరప్పకు నాటకాలంటే మక్కువ ఉండేది. ఆయన నాటకాల్లో కూడా వివిధ పాత్రలు వేసే వారు. చిన్నతనంలోనే సరోజా దేవితో నటింపజేసి మురిసి పోయేవారు. దక్షిణ భారత చలన చిత్ర తెరపై నటిగా మెరిసిన "అభినవ సరస్వతి" సరోజా దేవి నటనను చూసి ప్రేక్షకులు మురిసిపోయే వారు. తెలుగు, కన్నడ, తమిళ, హిందీ భాషా సినిమాల్లో నటించింది మన సరోజా దేవి. సరోజా దేవి అందాల రాసిగా, నటనలో మేటిగా, పలు భాషలో స్పష్టంగా మాట్లాడే నటిగా, అత్యుత్తమ చారిత్రాత్మక సినిమాల్లో గంభీర మనోహర నటిగా, ముఖకవళికలు - హావభావాలతో, అందాన్ని అభినయంతో మేళవించి వెండి తెరపై తనదైన చెరగని ముద్రను వేశారు.**
**బహుభాషా నటీమణి:**
**పాఠశాల విద్యను పూర్తి చేసిన సరోజా దేవి ఉపాధ్యాయ వృత్తిని ఇష్టపడినప్పటికీ, తన 13వ ఏట ఆమె నటించిన నాటకాన్ని చూసిన నిర్మాత 'కన్నప్ప భాగవతార్' చొరవతో 1955లో 'మహాకవి కాళిదాస' కన్నడ చిత్రంతో సినిమాలో తెరంగేట్రం చేసింది. సినీ అవకాశాలు పెరగడంతో మద్రాసుకు మకాం మార్చి తెలుగు, తమిళ, హిందీ సినిమాల్లో సహితం నటించింది.**

**పద్మ భూషణ్ పురస్కార గ్రహీత:**

బి సరోజా దేవి నటించిన అనేక సాంఘీక, చారిత్రాత్మక, పౌరాణిక తెలుగు సినిమాల్లో భూకైలాస్, జగదేక వీరుని కథ, శ్రీ కృష్ణార్జున యుద్ధం, శ్రీ సీతారామ కల్యాణం, దారుదు మూతలు, ఆత్మ బలం, అమరశిల్పి జక్కన్న, పండంటి కాపురం, విజయం మనదే, శకుంతల, దాన వీర శూర కర్ణ, నిరీక్షణ, యమధర్మరాజు, అల్లుడు దిద్దిన కాపురం, సామ్రాట్ అశోక లాంటి అనేక ప్రేక్షక ఆదరణ పొందిన సినిమాలు ఉన్నాయి. సరోజా దేవి నటనకు సమస్త భారతం అబ్బురపడింది. ఆమె నటనకు నిదర్శనంగా భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక 'పద్మశ్రీ(1967)', 'పద్మ భూషన్ (1992)', డా: రాజ్ కుమార్ జీవన సాఫల్య పురస్కారాల(2001)తో పాటు ఎన్ టి ఆర్ పురస్కారం(2009) కూడా పొందారు. సినీ సంఘాల్లో ప్రధాన భూమిక నిర్వహించిన సరోజా దేవి పలు దాతృత్వ కార్యక్రమాలను కూడా చేపట్టడం విశేషం. తన ఏడు దశాబ్దాల సినీ జీవితంలో గాసిప్‌లు లేని, మచ్చలేని ధైర్యమైన మహా నట రాణిగా ప్రత్యేకతను చాటుకున్నారు. వంటలు చేయడం, సరదాగా మాట్లాడడం, కాలానికి తగ్గట్లుగా తన నటనను మలుచుకోవడం, టీవీ షోల్లో పాల్గొనడం లాంటి ప్రత్యేకతలను సొంతం చేసుకున్న సరోజా దేవి 14 జూలై 2025 రోజు మరణించినా తెలుగు సినీ తెరపై చిరస్మరణీయ ముద్రను వేశారు.



మధుసూదన్ రెడ్డి
9949700037

# ప్రకృతి వైపరీత్యాలు

ప్రపంచ వ్యాప్తంగా అనేకానేక దేశాల్లో ప్రకృతి విపత్తులు విరుచుకు పడుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సృష్టిస్తున్న విధ్వంసంతో ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతు న్నాయి. సహజ, సాంస్కృతిక వనరులను ధ్వంసం చేసి, ప్రజలకు తీవ్ర నష్టం కలిగించే ప్రకృతి పరమైన, మానవ ప్రేరేపిత ఆకస్మిక సంఘటనలే విపత్తులు. విపత్తు అనే పదాన్ని ఇంగ్లిష్‌లో "డిజాస్టర్" అంటారు. ఇది మధ్యయుగం నాటి ఫ్రెంచి పదం. దీన్ని మూడు భాషా పదజాలల నుంచి గ్రహించారు. అవి..1) డస్ (Dus), ఆస్టర్ (Aster) అనే గ్రీకు పదాలు. 2) డెస్ (Des), ఆస్ట్రే (Astre) అనే ఫ్రెంచ్ పదాలు. 3) డిస్ (Dis), ఆస్ట్రో (Astro) అనే లాటిన్ పదాలు గ్రీకు, లాటిన్ భాషల్లో డిజాస్టర్ అంటే 'దుష్టనక్షత్రం' అని అర్థం. విపత్తు ఒక భయంకర పరిస్థితి. దీంతో సాధారణ జనజీవనం అస్తవ్యస్తం అవుతుంది. పర్యా వరణ స్థితి విచ్చిన్నం అవుతుంది. ప్రాణాలను రక్షించడాని కి, పర్యావరణాన్ని కాపాడటానికి అవసరమయ్యే అత్యవసర పరిణామమే విపత్తు''. భూమి కంపించడం వలన జరిగే వైపరీత్యాలు, జల వైపరీత్యాలు, వడగాలి, అగ్ని, మహమ్మారులు, అంతరిక్షం, ప్రభావాల సంఘటనలు, సౌర జ్వాలలు తదితరాల ప్రభావం మానవ జీవితంపై అధికంగా ఉంది. అలాగే ప్రపంచ యుద్ధాలు, ఉగ్రవాదం, నక్సలిజం, అణు బాంబులు లాంటివి మానవ కారక విపత్తులు విపత్తుల కిందకి వస్తాయి. విపత్తుల వల్ల 1) వరదలు 30 శాతం; 2) తుపానులు 21 శాతం; 3) కరవు 19 శాతం; 4) మహమ్మారి వ్యాధులు 15 శాతం; 5) భూకంపాలు, సునామీలు 8 శాతం; 6) భూతాపాలు 4 శాతం 7) హిమపాతాలు 11 శాతం; 8) అగ్ని పర్వతాలు 1 శాతం; 9) కీటక దాడులు 1 శాతం; నష్టాలు సంభవిస్తున్నాయి.

ప్రపంచ బ్యాంకు నివేదికల ప్రకారం.. భారత దేశంలో సంభవించే విపత్తుల వల్ల జాతీయ ఆదాయంలో ఏటా 2.25 శాతం నష్టం వాటిల్లుతోంది. 'ప్రివెన్షన్ వెబ్ స్టాటిటిక్స్' రిపోర్ట్ ప్రకారం భారత్‌లో గత మూడున్నర దశాబ్దాలు గా దాదాపు 431 రకాల విపత్తులు సంభవించాయి. వీటి ద్వారా సుమారు 1,43,000 మంది ప్రాణాలు కోల్పోయారు. 15 కోట్ల మంది ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వీటి ప్రభావానికి గురయ్యారు. సుమారు 4,800 కోట్ల అమెరికన్ డాలర్ల ఆస్తి నష్టం జరిగింది. ఇవి ఇప్పటి వరకు భారత దేశంలో, ప్రపంచంలోనూ ఎక్కువసార్లు సంభవించిన విపత్తు 'వరదలు'గా ఆ నివేదిక పేర్కొంది. ప్రకృతి విపత్తులకు భారత్ అంతులేని మూల్యాన్ని చెల్లిస్తోందని ఐక్యరాజ్య సమితి తాజా నివేదిక కుండ బద్దలు కొట్టింది. 20 ఏళ్లలో విపత్తుల కారణంగా దేశం 7,950 కోట్ల డాలర్లు (సుమారు రూ.5.91 లక్షల కోట్లు) నష్టపోయింది. ఆర్థిక నష్టాలు, పేదరికం, విపత్తులు పేరిట 2017 ఆగస్టులో విడుదలైన నివేదికలో వివిధ, దేశాలు నష్టపోయిన మొత్తం విలువ 2.9 లక్షల కోట్ల డాలర్లుగా తేలింది. అంతకు ముందు 20 ఏళ్ల వ్యవధి నష్టాల కంటే ఇది రెట్టింపు. ప్రపంచంలో విపత్తుల వల్ల నష్టపోతున్న వారి సంఖ్య 211 మిలియన్లు. విపత్తుల వల్ల భారత్ లో ఏటా 10 బిలియన్ల డాలర్ల నష్టం నష్టం జరుగుతోంది. మన దేశంలో భూమి వరదలకు 12శాతం ( 8శాతం) గురవుతోంది. డిజాస్టర్ నాలెడ్జ్ నెట్‌వర్క్ (ఐడీకేఎన్) రిపోర్టుల ప్రకారం దేశంలోని 29 రాష్ట్రాలు ఏడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఏదో ఒక విపత్తుకు తరచు గురవు తున్నాయి. దేశంలోని తీరప్రాంతం విశిష్టమైన ప్రకృతి వనరులు, జీవ వైవిధ్యానికి ప్రతీకలు. దేశ ఆర్థిక పరిపుష్టి లో విశేషమైన పాత్ర ఇవి వైపరీత్యాలకు దారి తీయకుండా తీరప్రాంత వనరుల వినియోగం జరిగేలా చర్యలను ప్రభుత్వం ముమ్మరం చేయాలి. క్షేత్రస్థాయి నుంచి పైదాకా ప్రభుత్వ వ్యవస్థల స్పందన బట్టి బాధిత ప్రజలకు భవిష్యత్తులో విపత్తులను ఎదుర్కోగలమనే ధైర్యం కలిగించాలి.
పోషిస్తున్నాయి. 13 రాష్ట్రాల్లోని 84 జిల్లాలు, అండమాన్, లక్షద్వీప్ కేంద్రపాలిత రాష్ట్రాల్లో 7,500 కిలోమీటర్లలో సముద్రతీర ప్రాంతం విస్తరించి ఉంది. వీటిల్లో గుజరాత్ (1,214 కి.మీ.) ఆంధ్రప్రదేశ్ (7 కి.మీ.) రాష్ట్రాల్లో అధికంగా తీరప్రాంతం ఉంది. అడవులు, చిత్తడి నేలలు, పగడపు దిబ్బలు, ఉప్పునీటి కయ్యలు, ఇసుక నేలలు వంటి జీవవైవిధ్యం తీరప్రాంతాల్లో ఉంటాయి. తీరంలోని యాభై కిలోమీటర్ల లోపు రమారమి ముప్పై కోట్ల మేర జనాభా నివసిస్తుంది. పర్యావరణ సమ తుల్యత లోపించడం వాతా వరణంలో పెనుమార్పులు విపత్తులకు మూలకారణం పెరుగుతున్న జనాభా, నగరీకరణ, తీర నియంత్రణ, నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న నిర్మాణాలు, పరిశ్రమలు, ఓడరేవుల విస్తరణ తీరంలోని జీవ వైవిధ్యానికి చేటు తెస్తూ సమస్యకు ఆజ్యం పోస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాలైన తుపానులు, వరదల్లో మృతి చెందేవారికి ప్రభుత్వం నష్ట పరిహారాన్ని ఇస్తోంది. ప్రకృతి విపత్తులు, బీమా రంగం తన పాత్రను ఎక్కువగా నిర్వర్తిస్తూ వస్తుంది. ఈ రంగం, కొన్ని నష్టాలను పూడ్చుటకు తనవంతు సహాయ సహకారాలను అందిస్తుంది. హరికేన్లు, దావాలనాలు, ఇతర విపత్తులు సంభవించి నపుడు ఈ బీమా రంగం సాయం అందిస్తున్నది.6.10.2009 నాటి రెవిన్యూ డిపార్ట్ మెంట్ జి.వో.23 ప్రకారం పూర్తిగా దెబ్బతిన్న ఇంటికి 5000, పాక్షికంగా దెబ్బతిన్న ఇంటికి 4000, బట్టల కోసం1500 పాత్రల కోసం1500, బియ్యం 20 కిలోలు, కిరోసిన్ 5 లీటర్లు ఇస్తారు. పర్యావరణ పరిరక్షణ చట్టం(1986)కు అనుబంధంగా తీరప్రాంత నియంత్రణ నిబంధనల పేరిట కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్ జెడ్) నోటిఫికేషన్‌ను కేంద్ర ప్రభుత్వం 1991లో అమలులోకి తీసుకొచ్చింది కొన్ని వర్గాల కార్య కలాపాలకు అడ్డుగా ఉన్న ఈ నిబంధనలను అమలు చేయడంలో ప్రభుత్వ వ్యవస్థ విఫల మయింది. విదేశీ నౌకా నియంత్రణ, పర్యా వరణ పరిరక్షణ, ప్రమాదకర వ్యర్థాల నిర్వహణ అటవీ, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక చట్టాలు తీరప్రాంత పరిరక్షణతో ముడివడి ఉన్నాయి. 1991 నాటి నిబంధనల్లో తీరాన్ని మూడు విభాగాలు (సీఆర్ జెడ్ 1,2,3)గా విభజించారు. ఆయా ప్రాంతాల్లో వివిధ నిర్మాణం చేపట్టడానికి నియంత్రణలు విధించాలి. అయితే పలు ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలు చేపట్టే కార్యక్రమాలకు ఇవి అడ్డుగా ఉన్నాయన్న ఉద్దేశంతో నిబంధనల్లో సవరణలు తీసు కొచ్చారు తప్పితే, నోటిఫికేషన్ లక్ష్యాలకు అనుగుణంగా నియమాలు అమలుచేసిన దాఖలాలు తక్కువ. సీఆర్జెడ్ నిబంధనలను 1991 మధ్య కాలంలో 12సార్లు సవరించి వివిధ అభివృద్ధి కార్యక్రమాల విస్తరణకు అనుమతించారు. ఈ నోటిఫికేషన్ అమలుచేయాల్సిన బాధ్యత రాష్ట్రాలదే. అయితే నిబంధనల అన్ని అభివృద్ధి కార్యక్రమాలను నియంత్రించి ప్రకృతి వ్యవస్థలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. అభివృద్ధి పనుల పేరిట మడ అడవులు, హరితవనాలను విచ్చలవిడిగా ధ్వంసం చేస్తున్నారు. ప్రపంచ బ్యాంకు నిధులు, కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లతో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన విపత్తుల యాజమాన్య ప్రణాళికల అమలు మొక్కుబడిగా మారాయి. 2011 నుంచి కేంద్ర ప్రభుత్వ సాయంతో నిర్మించ తలపెట్టిన బహుళ ప్రయోజక షెల్టర్ల దశాబ్దాల క్రితంనాటి తుపాను షెల్టర్లు పూర్తిగా శిథిలమయ్యాయి.ప్రకృతి వైపరీత్యాల నివారణకై, ప్రణాళికలను బడ్జెట్లో ప్రత్యేకంగా పొందుపరచాల్సిన అవసరం ఉంది. నష్టం అంచనాలో పౌరసమాజం, స్వచ్ఛంద సంస్థలను భాగ స్వాములను చేయాలి. ప్రకృతి వ్యవస్థలకు హాని కలగకుండా, గొలుసుకట్టు హరిత వనాల పెంపకానికి, మడ అడవుల పునరుద్ధరణకు ప్రత్యామ్నాయ వనీకరణ నిధులను సమకూర్చాలి.వైపరీత్యాలకు దారి తీయకుండా తీరప్రాంత వనరుల వినియోగం జరిగేలా చర్యలను ప్రభుత్వం ముమ్మరం చేయాలి. క్షేత్రస్థాయి నుంచి పైదాకా ప్రభుత్వ వ్యవస్థల స్పందన బట్టి బాధిత ప్రజలకు భవిష్యత్తులో విపత్తులను ఎదుర్కోగలమనే ధైర్యం కలిగించాలి.





రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ జర్నలిస్ట్

# ఊదరగొట్టుడు



'పప్పా కెహతేహై బడా నామ్ కరేగా'' అని ఆమీర్‌ఖాన్ పాట ఒకటుంది. మామూలుగానే ఇంట్లో పెద్దవాళ్లు ఈ పాప పెద్దయ్యాక మంచి పేరు తెచ్చుకుంటుంది అని, వీడు గొప్పోడవుతాడు పెద్దగయ్యాక అనీ అంటుంటారు. ఆమెకు అక్షరాలు సరిగా రాకపోయినా కలెక్టరవుతుందని, వీడికి నోరు సరిగా తిరక్కపోయినా మంచి గాయకుడవుతాడని అలా అలా పొగుడుతూ ఉంటే నిజంగానే అది పనిచేసి వాళ్లలో మార్పు తీసుకొస్తుంది. ఇది మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞులు కూడా నిర్ధారించారు. తినగ తినగ వేము అన్నట్టు పొగడగ పొగడగ జనాలు రాటుదేలతారు విషయముందా లేదా అన్నది తరువాత. విషయం నిజంగానే ఉన్నట్టు ఊరకే ఊదరగొడుతూ ఉండాలి. అది ఓ టెక్నిక్కు.బడా నామ్ కరేగా అని పెద్దోళ్ల పేర్లు పెట్టిన తరాలు ఉన్నాయి. ముఖ్యంగా స్వతంత్రం వచ్చాక గాంధీలు, నెహ్రూలు, తిలక్కులు, బోసుల పేర్లు పెట్టినవాళ్లు చాలామందే ఉంటారు. అలాగే పెద్ద సినిమా యాక్టర్ల పేర్లు కూడా. పేరులో ఏముంది అని కొందరంటే పేరులోనే ఉంది పెన్నిధి అనేవాళ్లూ ఉన్నారు. కాబట్టి పేరు విషయం అంత తేలికగా తీసేయలేము. ఊరకే పేరు పెట్టేసి వాళ్లను సమాజంలో వదిలేస్తే సరిపోదు. నీకు ఫలానా ఆమె పేరు పెట్టాము, ఫలానా గొప్పాయన పేరు పెట్టాము కాబట్టి నీవూ అంత పేరు తెచ్చుకోవాలి అని అప్పుడప్పుడూ గుర్తుచేస్తే ఫలితం ఉంటుంది తప్ప ఊరకే పేరు పెడితే అంతా ఐపోయినట్టుకాదు.

పేర్లు మనుషులకే కాదు రాజకీయ పార్టీలకు, సంస్థలకు, బడులకు, కళాశాలలకు ఇలా చాలా చాలా వాటికి ఉంటాయి. 'పూవు పుట్టగానే పరిమళించినట్టు' ఉండదు పరిస్థితి. దానికోసం కష్టపడాలి, చెమట చిందించాలి. ఒక్కోసారి పేరు మహా గొప్పగా ఉందని ఈ స్కూల్లో చేరిస్తే ఉన్నమతి కాస్తా పోయింది మా పిల్లలకి అనుకునే పరిస్థితులూ ఎదురవుతాయి. అందుకే పేరులో ఉన్న పెన్నిధిని కాపాడే ప్రయత్నం చేయాలి. ఈ పేర్ల దగ్గర గొడవలొచ్చి న్యాయస్థానాలను ఆశ్రయించినవాళ్లు ఇప్పుడే కాదు పదుల సంవత్సరాలు పోరాటాలు చేసినోళ్లు ఇంతకు ముందూ ఉన్నారు. పొడుగు పేరు పొట్టి పేరు విషయం పక్కనపెడితే ఇప్పుడు పొడుగు మాటలు, డైలాగులు ఎక్కువయ్యాయి. ఎన్నికలప్పుడు నీ అంతుచూస్తా, నీ కథంతా బయట పెడతా, నిన్ను నామరూపాలు లేకుండా చేస్తా, కంటిచూపుతో చంపేస్తానన్నంతగా మాటలు వినేవాళ్లం. ఇప్పుడు రోజూ అదే తంతు, రేపే ఏమన్నా ఎన్నికలొస్తాయేమోనని అనుమానం వచ్చేలాగ ఉంటాయి వీళ్ల మాటల తూటాలు. అవి ఉత్తుత్తి తూటాలే అందులో మందు అస్సలుండదు. దీపావళి తుస్సు బాంబులవి. ఆటం బాంబులా చిన్న పేరుతో పెద్ద విస్ఫోటనం సృష్టించి పైకొచ్చేద్దామన్న తలంపులు కొందరివి. అక్కడ తమిళనాడులో విజయ్‌ని చూడండి ఎలా పైకొచ్చాడో హీరో అంటే అలా ఉండాలి అని మనం పొరబాటున అన్నామనుకోండి. ఏం, నేను రాలేదనా అని మనమీది కొచ్చేవాళ్లూ ఉన్నారు. రహదార్లకు, బంగళాలకు పేర్లు పెట్టేటప్పుడే పెద్ద పెద్ద పేర్లు పెట్టుకోకూడదు. మహాత్మా గాంధి రోడ్ అంటే అది ఎం.జి.రోడ్ ఐపోతుంది. సరోజినిదేవి రోడ్ అంటే ఎస్.డి. రోడ్ , జవహర్‌లాల్ నెహ్రూ పేరుమీదున్న విశ్వవిద్యాలయం జె.ఎన్.టి.యు ఇలా పొడి అక్షరాల్లోకి వచ్చేస్తాయి. అలా ఎబ్రివేషన్‌లోకి మారిపోతాయి. మనుషుల పేర్లు కూడా అంతే. వీర వెంకట సత్య సయి వర ఇలా అన్నీ కలిపి వి.వి.ఎస్.ఎస్.వి ఐపోతుంది. పార్టీల పేర్లకు కూడా ఇదే గతే. ఐ.ఎన్.సి, బి.జె.పి, సి.పి.ఐ, ఎం, ఏఐ.ఎం.కె, టి.డి.పి, టి.ఆర్.ఎస్ ఇలా చెప్పుకుంటూ పోతే హైదరాబాదు, నిజామాబాదు, ఖైరతాబాదు అన్న వీరభద్రరావు డైలాగులా మారిపోతుంది. ఇప్పుడు ఆ పొట్టిపేర్ల మీద పొడుగూ తగాదా వచ్చిపడింది. అది సంగతి.

సైన్సులో ఇతర రంగాల్లో కూడా పొట్టిపేర్లతోనే అన్నీ నడుస్తుంటాయి. డి.ఎన్.ఎ., ఆర్.ఎన్.ఎ, యు.ఎఫ్.ఓ అని, అంతర్జాతీయ సంస్థలకు యు.ఎన్.ఓ, యునెస్కో ఇలా పొట్టి పేర్లు సమయాన్ని, స్థలాన్ని కాపాడతాయి. అర్బన్ నాచురల్ ఆర్గనైజేషన్ అని పెద్ద పేరు పెట్టుకొని దానికి సరిపోయేలా యు.ఎన్.ఓ అని పెట్టుకుంటానంటె నీకు మొట్టికాయలు పడతాయి. అందుకే సదరు పేర్లు ముందే సంబంధిత అధికార సంస్థల దగ్గర నమోదు చేసుకోవాలి. సినిమాల పేర్లు, పుస్తకాలు, పత్రికలు ఇలా కొన్నింటికి ముందే మంచి మంచి పేర్లు పంపి వాటిని నమోదుకు దరఖాస్తు పెట్టుకుంటారు. వాటిని పరిశీలించి అంతకుముందు అవి లేవని ఖరారు చేసుకొని మరీ వీళ్లకు కేటాయిస్తారు. ఈ మాత్రం పద్ధతులు తెలియకుండా సంస్థ కాని, పార్టీ కాని, పత్రిక కాని ఎలా నడుపుతారు వీళ్లు అని ప్రజలకు అనుమానమొచ్చే విధంగా ఉంటే ఎలా చెప్పండి. అదెక్కడో ఉందని, లేదా ఇప్పుడది లేదని వాదించినా ఫలితముండదు.

**. ఆమెకు అక్షరాలు సరిగా రాకపోయినా కలెక్టరవుతుందని, వీడికి నోరు సరిగా తిరక్కపోయినా మంచి గాయకుడవుతాడని అలా అలా పొగుడుతూ ఉంటే నిజంగానే అది పనిచేసి వాళ్లలో మార్పు తీసుకొస్తుంది. ఇది మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞులు కూడా నిర్ధారించారు. తినగ తినగ వేము అన్నట్టు పొగడగ పొగడగ జనాలు రాటుదేలతారు విషయముందా లేదా అన్నది తరువాత. విషయం నిజంగానే ఉన్నట్టు ఊరకే ఊదరగొడుతూ ఉండాలి. అది ఓ టెక్నిక్కు.బడా నామ్ కరేగా అని పెద్దోళ్ల పేర్లు పెట్టిన తరాలు ఉన్నాయి. ముఖ్యంగా స్వతంత్రం వచ్చాక గాంధీలు, నెహ్రూలు, తిలక్కులు, బోసుల పేర్లు పెట్టినవాళ్లు చాలామందే ఉంటారు. అలాగే పెద్ద సినిమా యాక్టర్ల పేర్లు కూడా. పేరులో ఏముంది అని కొందరంటే పేరులోనే ఉంది పెన్నిధి అనేవాళ్లూ ఉన్నారు. కాబట్టి పేరు విషయం అంత తేలికగా తీసేయలేము. ఊరకే పేరు పెట్టేసి వాళ్లను సమాజంలో వదిలేస్తే సరిపోదు. నీకు ఫలానా ఆమె పేరు పెట్టాము, ఫలానా గొప్పాయన పేరు పెట్టాము కాబట్టి నీవూ అంత పేరు తెచ్చుకోవాలి అని అప్పడప్పుడూ గుర్తుచేస్తే ఫలితం ఉంటుంది తప్ప ఊరకే పేరు పెడితే అంతా ఐపోయినట్టుకాదు.**



# జాతీయం-అంతర్జాతీయం







## మద్రాస్ హైకోర్టు ఆదేశాలపై సుప్రీం స్టే

- ఆవు, దూడల వధపై కీలక నిర్ణయం
- ప్రతివాదులకు నోటీసులు జారీ

**న్యూఢిల్లీ, జులై 13 (ఎ.ఎం.ఎస్):**
ఆవులు, దూడల వధపై మద్రాస్ హైకోర్టు జారీ చేసిన కీలక ఆదేశాలకు సుప్రీంకోర్టు సోమవారం తాత్కాలికంగా నిలిపివేసింది. బక్రీద్ సందర్భంగా మాత్రమే కాకుండా ఏ రోజూ రాష్ట్రంలో ఆవులు, దూడలను వధించకుండా చర్యలు తీసుకోవాలని హైకోర్టు తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం హైకోర్టు ఆదేశాల అమలుపై స్టే విధిస్తూ ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.

1958 తమిళనాడు జంతు సంరక్షణ చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా హైకోర్టు సంపూర్ణ నిషేధం విధించిందని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు తెలిపింది. ఆ చట్టం ప్రకారం 10 ఏండ్లు దాటిన లేదా వ్యవసాయం, సంతానోత్పత్తికి పనికిరాని పశువులకు సంబంధిత అధికారుల ధ్రువీకరణతో వధకు అనుమతి ఉందని ప్రభుత్వం వాదించింది. అలాంటి చట్టపరమైన వెసులుబాట్లు ఉన్నప్పటికీ అన్ని సందర్భాల్లోనూ వధను పూర్తిగా నిషేధించడం చట్ట పరిధిని మించిపోయిన చర్య అని పేర్కొంది.

వాదనలు విన్న సుప్రీంకోర్టు, మద్రాస్ హైకోర్టు ఉత్తర్వులకు "సవరణ అవసరం ఉంది" అని వ్యాఖ్యానించింది. దీంతో హైకోర్టు ఇచ్చిన ఆదేశాల అమలును తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు నిలిపివేసింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రతివాదుల నుంచి సమాధానం కోరుతూ విచారణను వాయిదా వేసింది.

## బాబా రాందేవ్ వ్యాఖ్యలపై దుమారం

- తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్న మత పెద్దలు
- ఎంతమాత్రమూ సమంజసం కాదంటూ విమర్శలు



**న్యూఢిల్లీ, జులై 13 (ఎ.ఎం.ఎస్):**
ప్రముఖ యోగా గురుబాబా రాందేవ్ చేసిన 'హిందూ రాష్ట్రం' వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగుతోంది. 'హిందూ రాష్ట్రం' భావన గురించి ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, దేశంలో ముస్లింలు, క్రైస్తవులకు ఎలాంటి ముప్పులేదని, మనందరి పూర్వీకులు ఒక్కరేనని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ఈ వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు, మత పెద్దల నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమవుతోంది. ఇటీవల బాబా రాందేవ్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. హరిద్వార్ సమీపంలోని ప్రముఖ ఇస్లామిక్ విద్యా సంస్థ దేవ్‌బంద్‌ను 2009లో తాను సందర్శించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.

"హరిద్వార్‌కు సమీపంలో దేవబంద్ ఉంది.. వారు నన్ను 2009లో ఆహ్వానించారు.. అప్పుడు నేను వారితో మన మతాలు వేరు కావచ్చు, కానీ మనరి పూర్వీకులంతా ఒక్కరే.. సనాతన హిందూ ఆర్యవైదికులే.. ఈ విషయం ముందు స్పష్టంగా లిఖితమై ఉంది.. అందుకే హిందూ రాష్ట్రం అనే భావన పట్ల ఎవరూ భయపడాల్సిన పనిలేదు... ముస్లింలు, క్రైస్తవులకు ఎలాంటి ముప్పు ఉండదు అని చెప్పాను" యోగా గురు రాందేవ్ వ్యాఖ్యానించారు. "హిందూ రాష్ట్రం ఏర్పడితే ముస్లింలు ఎక్కడకు వెళ్తారు అని కొందరు అడుగుతుంటారు? వారికి సమాధానం ఒక్కటే మీ మత విశ్వాసాలను అనుసరిస్తూనే.. పూర్వీకుల సంప్రదాయాలను గౌరవించమని చెబుతాను.. మీరు గడ్డం ఉంచుకోవచ్చు లేదా తీసేయవచ్చు.. మీకు నచ్చిన బట్టలు వేసుకోవచ్చు.. కానీ, మీ ప్రవర్తన మాత్రం మీ పూర్వీకులలాగే ఉంచుకోండి.. హిందూస్థానలో ముస్లింలు, క్రైస్తవుల ఉనికి ఎటువంటి ముప్పు లేదు" అని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో మండిపడ్డాయి. అందరి పూర్వీకులు ఒక్కరే అయితే.. సమాజంలో ఎందుకు విభజన సృష్టిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సల్మాన్ ఖుర్షీద్ ప్రశ్నించారు. "ఆందోళన చెందాల్సిన అవసరం లేదు కానీ ఆ విషయం గురించి హిందూ రాష్ట్రం గురించి మాట్లాడిన బాబా రామ్‌దేవ్‌ను .. వారి మనస్సులో ఏముందో, ఏ సందర్భంలో వారు ఇలా అంటున్నారో నేను ఎలా చెప్పగలను? అందరూ సనాతనులే అయితే, ఇక్కడ ఇన్ని విభజన గోడలు సృష్టించడానికి ఎందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి? అందరినీ సనాతనులుగా అంగీకరించండి మరి విభేదాలు ఎందుకు సృష్టిస్తున్నారు?" అని కాంగ్రెస్ నేత నిలదీశారు.

అలాగే, మజ్లిస్ పార్టీ అధికార ప్రతినిధి వారిస్ పఠాన్ స్పందిస్తూ.. రాజ్యాంగం ప్రకారం దేశం నడుస్తోందని, భారత్ దేశాన్ని లౌకిక రాజ్యంగా అభివర్ణించిందని, దానిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని పఠాన్ హితవు పలికారు. "ఈ దేశం రాజ్యాంగం ప్రకారం నడుస్తోంది.. మున్ముందు కూడా అలాగే ఉంటుంది.. 'హిందూ రాష్ట్రం'గా మారిందని మీకు ఎవరు చెప్పారు? భారత్‌ను హిందూ దేశంగా ప్రకటించారా? అని నేను ప్రధాని మోదీని అడగాలనుకుంటున్నాను. ముస్లింలు ఎవరికీ భయపడరు. మేము చట్టాన్ని గౌరవిస్తాం.. రాజ్యాంగబద్ధంగానే మా అభిప్రాయాలను వ్యక్తం చేస్తాం..... అసలు ఏం మాట్లాడుతున్నారో మీకు అర్థమవుతోందా? రాజ్యాంగాన్ని గౌరవించి, దాని పరిధిలోనే మాట్లాడండి. ఇలా ద్వేషాన్ని వ్యాప్తి చేయడం ఆపండి" అని ఏఐఎంఐఎం ప్రతినిధి అన్నారు. యోగా గురువు బాబా రాందేవ్ ప్రకటన దేశంలోని 'అతి ముఖ్యమైన సవాళ్ల' నుంచి ప్రజల దృష్టిని మళ్లించే వ్యూహంలో భాగమేనని సమాజ్ వాదీ పార్టీ నేత ఫక్రుల్ హసన్ చాంద్ విమర్శించారు. బాధ్యతల నుంచి తప్పించుకోవడానికే ఉద్దేశపూర్వకంగా బీజేపీ ఇలాంటి కథనాలను ముందుకు తెస్తోందని ఆయన ఆరోపించారు. మరోవైపు, పలువురు ముస్లిం మత పెద్దలు కూడా రాందేవ్ వ్యాఖ్యలను తప్పుబట్టారు. 'అన్ని మతాలకు సమాన గౌరవం' అనే సూత్రంపై భారత్ ఏర్పడిందని నొక్కిచెబుతూ, రాందేవ్ ప్రకటనను ఎన్సీపీ ఖండించింది. మత సామరస్యాన్ని దెబ్బతీసేలా, సమాజాన్ని విభజించేలా మాట్లాడటం ఎంతమాత్రం సమంజసం కాదని పలువురు పెద్దలు అభిప్రాయపడ్డారు.



## బంగ్లాదేశ్‌లో భారీ వర్షా లు

- 51 మంది మరణం

**ఢాకా, జులై 13:**
బంగ్లాదేశ్‌లో రుతుపవనాల ప్రభావంతో కురుస్తున్న ఎడతెరిపి లేని భారీ వర్షాలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో కనీసం 51 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా కాక్స్ బజార్, చిట్టగాంగ్ ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. అనేక గ్రామాలు నీటమునిగిపోగా, రహదారి, విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థలు దెబ్బతిన్నాయి. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికా

**బంగ్లాదేశ్‌లో రుతుపవనాల ప్రభావంతో కురుస్తున్న ఎడతెరిపి లేని భారీ వర్షా లు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షా లకు ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో కనీసం 51 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు.**

## విరాళాలపై సుప్రీం కీలక ఆదేశాలు

- పూర్తి నివేదికను సమర్పించాలంటూ సూచన

**న్యూఢిల్లీ, జులై 13 (ఎ.ఎం.ఎస్):**
అయోధ్య రామమందిరం విరాళాల దుర్వినియోగం ఆరోపణలపై దాఖలైన పిటిషన్లను సోమవారం విచారించిన సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందంపూర్తి స్థాయి నివేదికను సమర్పించాలని ఆదేశించింది. విరాళాల చోరీ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీకీ)కి అప్పగించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై వచ్చే వారం విచారణ చేపట్టనున్నట్లు వెల్లడించింది. సిట్ నివేదిక ఆధారంగా



తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని న్యాయస్థానం స్పష్టం చేసింది.

## థాయ్‌లాండ్‌లో ఘోర అగ్ని ప్రమాదం


- 27 మంది ఆహుతి
- తీవ్ర విషాదంలో కుటుంబ సభ్యులు

**బ్యాంకాంక్, జులై 13:**
థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ నగరంలో ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. నగరంలోని ఒక రద్దీగా ఉండే పబ్‌లో ఒక్కసారిగా అంటుకున్న భారీ మంటల కారణంగా 27 మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసు బలగాలు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించాయి. ప్రమాద తీవ్రత దృష్ట్యా థాయ్‌లాండ్ ప్రధాన మంత్రి అనుతిన్ చార్న్‌విరాకుల్ స్వయంగా ఘటనా స్థలానికి చేరుకుని, అక్కడ జరుగుతున్న సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ అగ్నిప్రమాదంలో ఇప్పటికి వరకు 27 మంది మరణించినట్లు అధికారులు ధృవీకరించారు. అలాగే



మంటల్లో చిక్కుకుని గాయపడిన మరికొంత మందిని అత్యవసర చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రులకు తరలించామని, వారికి మెరుగైన వైద్యం అందుతోందని మీడియాకు వెల్లడించారు. పబ్‌లో మంటలు చెలరేగడానికి దారితీసిన ఖచ్చితమైన కారణాలపై అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం



- ఐదుగురు దుర్మరణం

**మదురై, జులై 13 (ఎ.ఎం.ఎస్):**
తమిళనాడులోని మదురై సమీపంలో సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎదురెదురుగా వస్తున్న ప్రభుత్వ బస్సు, ప్రయివేటు బస్సు బలంగా ఢీకొనడంతో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంలో పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడగా, వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

## 79 డాలర్లకు క్రూడాయిల్ ధర




**న్యూఢిల్లీ, జులై 13 (ఎ.ఎం.ఎస్):**
అమెరికాఇరాన్ మధ్య దాడులతో పరిస్థితులు మరింత ఉధృతంగా మారాయి. దీని ప్రభావం హార్మూజ్‌లో నౌకల రవాణాపై పడుతోంది. దాంతో అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధర మళ్లీ పెరుగుతోంది. బ్రెంట్ క్రూడాయిల్ ధర 79 డాలర్లకు దూసుకెళ్లింది. ఇరాన్‌పై అమెరికా విరుచుకుపడుతుండటంతో ఇవాళ ఒక్కరోజే ధర ఏకంగా 4.30 శాతం పెరిగింది. దాంతో భారత్‌లో డీజిల్, పెట్రోల్ ధరలు ఇప్పట్లో తగ్గే అవకాశం లేదు.

# మరోసారి వీధుల్లోకి జెన్-జీ

- నేపాల్‌లో కొత్త పరిణామం
- ప్రభుత్వంపై తీవ్ర ప్రజాగ్రహం

**ఖాట్మండు, జులై 13:**
నేపాల్‌లో మరోసారి జెన్‌జీ వీధుల్లోకి వచ్చింది. గత వారం కాఠ్మాండ్ పోలీసులు తన బైక్ చక్రానికి తాళం వేయడంతో గణేష్ నేపాలీ అనే 25 ఏళ్ల రైడ్‌షేరింగ్ డ్రైవర్ ఒంటికి నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనపై ప్రధానమంత్రి బలేంద్ర (బాలెన్) షా నేతృత్వంలోని ప్రభుత్వంపై ప్రజాగ్రహాన్ని మళ్లీ రగిలించింది. నాలుగు నెలల కిందటే భారీ మెజార్టీతో అధికారంలోకి వచ్చిన షా ప్రభుత్వానికి వ్యతిరేకంగా జెన్ జీ యువత వీధుల్లోకి వచ్చిన ఈ ఘటనపై అధికారులను నిలదీస్తున్నారు. ది కాఠ్మాండ్ పోస్ట్ నివేదిక ప్రకారం..గురువారం కాఠ్మాండు వీధిలో షేరింగ్ డ్రైవర్ గణేష్ నేపాలీ తన క్లయింట్ కోసం వేచిచూస్తుండగా.. పోలీసులు అక్కడకు వచ్చి అతడి బైక్ వీల్‌ను లాక్ చేశారు. దీంతో తీవ్ర ఆవేదనకు గురైన గణేష్.. వెంటనే తన ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నట్టు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. మంటలను ఆర్పి, అతడ్ని ఆసుపత్రికి తరలించగా... చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. ఈ విషాదం ప్రభుత్వం, పాలనపై చాలా కాలంగా ప్రజల్లో నెలకున్న అసంతృప్తిని మళ్లీ కట్టలు తెంచుకునేలా చేసింది. ఈ ఏడాది మార్చిలో జరిగిననేపాల్ పార్లమెంట్ ఎన్నికల్లో బాలెన్ షా విజయానికి జెన్ జీ కారణం. రాజధానిలోని ప్రభుత్వ కార్యాలయమైన సింగ్‌దర్బార్ సెక్రటేరియట్ వెలుపల ఆదివారం వందలాది



మంది యువత నిరసనకు దిగారు. 'పేదలపై అఘాయిత్యాలను అంతం చేయండి', 'మానవ హక్కులను గౌరవించండి' వంటి నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. అక్రమ అరెస్టులను ఆపాలని, బాలెన్ షా ప్రభుత్వం వల్ల నిరాశ్రయులవుతున్నవారికి ఆశ్రయం కల్పించాలని కూడా డిమాండ్ చేశారు.

నేపాల్ మీడియా నివేదికల ప్రకారం.. 2022లో కాఠ్మండ్ మేయర్‌గా బాలేన్ షా ఎన్నికైనప్పటి నుంచి పోలీసులు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. పట్టణ నిర్వహణ విషయంలో ముఖ్యంగా ఫుట్‌పాత్‌లు, అనధికార వీధి మార్కెట్ల తొలగింపు విషయంలో ఆయన కఠిన వైఖరి అనుసరిస్తున్నారు. నదీతీరంలోని మురికివాడలను తొలగించడం కూడా ఆయన చేపట్టిన మరో చర్య. అనేక సందర్భాల్లో ఈ ఆక్రమణల వ్యతిరేక డ్రైవ్‌లు హింసాత్మక ఘర్షణలకు దారితీశాయి. దీంతో నగరంలోని అత్యంత పేదల కనీసం మానవత్వం చూపకపోవడంపై ప్రజల్లో ఆందోళన రేకెత్తించింది. స్థానిక యంత్రాంగం నిరంతరం తన రాజ్యాంగ పరిధిని దాటి ప్రవర్తిస్తోందని చట్టపరమైన నిపుణులను ఉటంకిస్తూ స్థానిక మీడియా నివేదించింది. నియంత్రణలను సులభతరం చేయాల్సిన సంస్థ స్థాయి నుంచి ఫెడరల్ పోలీసు విభాగమైన 'నేపాల్ పోలీస్' తరహాలో దూకుడుగా వ్యవహరించే శక్తిగా మారిందని నిపుణులు విమర్శిస్తున్నారు."బలప్రయోగం లేదా ఘర్షణ ద్వారా కాకుండా నచ్చజెప్పడం, సమాజ భాగస్వామ్యం ద్వారా నగరంలో పరిపాలనా విధులను సులభతరం చేయడమే వారి ప్రాథమిక విధి" అని సీనియర్ న్యాయవాది రాజు చపగైన్ తెలిపారు.



## ఉక్రెయిన్ ప్రధాని రాజీనామా

- భారీ ప్రక్షాళనకు అధ్యక్షుడు శ్రీకారం

**క్యూయ్, జులై 13:**
ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ తన ప్రభుత్వంలో భారీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మహిళా ప్రధాని యూలియా స్విరిడెంకో ఆదివారం రాజీనామా చేశారు. రష్యాతో యుద్ధం కొనసాగుతుండటంతో పదవీకాలం ముగిసినప్పటికీ రాజ్యాంగం ప్రకారం జెలెన్‌స్కీ పదవిలో కొనసాగుతున్నారు. గతంలో ఆర్థికమంత్రిగా పనిచేసిన సమయంలో యూలియా అమెరికాతో ఖనిజ ఒప్పందాన్ని కుదుర్చుకోవడంలో కీలకంగా వ్యవహరించారు.

**ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ తన ప్రభుత్వంలో భారీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మహిళా ప్రధాని యూలియా స్విరిడెంకో ఆదివారం రాజీనామా చేశారు. రష్యాతో యుద్ధం కొనసాగుతుండటంతో పదవీకాలం ముగిసినప్పటికీ రాజ్యాంగం ప్రకారం జెలెన్‌స్కీ పదవిలో కొనసాగుతున్నారు. గతంలో ఆర్థికమంత్రిగా పనిచేసిన సమయంలో యూలియా అమెరికాతో ఖనిజ ఒప్పందాన్ని కుదుర్చుకోవడంలో కీలకంగా వ్యవహరించారు.**

## హార్ట్ ఎటాక్‌కు పరిష్కారం

- అత్యాధునిక ఏఐ స్కిన్ ప్యాచ్‌ను అభివృద్ధి
- షికాగో యూనివర్సిటీ శాస్త్రవేత్తల ఘనత

**సైటెక్, జులై 13 :**
హార్ట్ ఎటాక్ వంటి అత్యవసర పరిస్థితుల్లో కొన్ని నిమిషాల ఆలస్యం కూడా ప్రాణాపాయానికి దారితీస్తుంది. ఈ సమస్యకు పరిష్కారంగా షికాగో యూనివర్సిటీ శాస్త్రవేత్తలు అత్యాధునిక ఏఐ స్కిన్ ప్యాచ్‌ను అభివృద్ధి చేశారు. ఈ ప్యాచ్ సెకనులోని వందోవంతు సమయంలోనే గుండె పనితీరును విశ్లేషించి, గుండె సంబంధిత సమస్యలను 99 శాతం కచ్చితత్వంతో గుర్తించగలదని పరిశోధకులు తెలిపారు. ఈ స్కిన్ ప్యాచ్ మృదువైన పలుచని పొరలా ఉండి, శరీరానికి సులభంగా అతుక్కుపోతుంది. ఇందులో అమర్చిన ఆర్గానిక్ ఎలక్ట్రోకెమికల్ ట్రాన్సిస్టర్లు గుండె కొట్టుకునే తీరులో వచ్చే స్వల్ప మార్పులను కూడా వెంటనే గుర్తించి, కృత్రిమ మేధస్సు (ఏఐ) సాయంతో అదే క్షణంలో విశ్లేషిస్తాయి. ప్రమాద సూచనలు కనిపిస్తే వెంటనే వైద్యులకు హెచ్చరికలు పంపించే సామర్థ్యం దీనికి



**హార్ట్ ఎటాక్ వంటి అత్యవసర పరిస్థితుల్లో కొన్ని నిమిషాల ఆలస్యం కూడా ప్రాణాపాయానికి దారితీస్తుంది. ఈ సమస్యకు పరిష్కారంగా షికాగో యూనివర్సిటీ శాస్త్రవేత్తలు అత్యాధునిక ఏఐ స్కిన్ ప్యాచ్‌ను అభివృద్ధి చేశారు.**

ఉంది. సాధారణంగా స్మార్ట్‌వాచ్‌లు గుండె స్పందన, నడక వంటి వివరాలను సేకరిస్తాయి. అయితే ఆ సమాచారాన్ని విశ్లేషించడానికి బయటి సర్వర్లపై ఆధారపడాల్సి ఉంటుంది. కానీ ఈ కొత్త ఏఐ స్కిన్ ప్యాచ్ మాత్రం డేటాను పరికరంలోనే అత్యంత వేగంగా విశ్లేషించడం వల్ల స్పందన సమయం గణనీయంగా తగ్గుతుంది. ప్రాణాంతకమైన వెంట్రిక్యులర్ ఫిబ్రిలేషన్ వంటి గుండె స్పందనలో అకస్మాత్తుగా ఏర్పడే ప్రమాదకర మార్పులను ముందుగానే గుర్తించి, సకాలంలో వైద్య సహాయం అందేలా చేయడంలో ఈ పరికరం కీలక పాత్ర పోషిస్తుందని శాస్త్రవేత్తలు వెల్లడించారు.

## రష్యాపై ఉక్రెయిన్ దుందుడుకు చర్య

- చమురు శుద్ధి కర్మాగారాలపై దాడులు
- శని, ఆదివారాల్లో ఘటనలు

**కీవ్, జులై 13 :**
అమెరికా అండదండలతో పదేపదే రష్యాపై కాలుదువ్వుతున్న ఉక్రెయిన్ మరోమారు దుందుడుకు చర్యలకు పాల్పడింది. సమర రీజియన్లోని సిజ్రాన్ చమురు శుద్ధి కర్మాగారంపై డ్రోన్‌లతో ఉక్రెయిన్ మెరుపు దాడులు చేపట్టినట్టు అంతర్జాతీయ మీడియా సంస్థలు పేర్కొన్నాయి. శని, ఆదివారాల్లో ఈ దాడులు జరిగినట్టు ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు. ఈ రిఫైనరీ ఏటా 8.5 మిలియన్ మెట్రిక్ టన్నుల చమురును శుద్ధి చేయగలదు. ఆ రిఫైనరీ నుంచి సమర రీజియన్‌కు అవసరమైన పెట్రోల్, డీజిల్, ఏవియేషన్ ఫ్యూయల్ వెళ్తాయి. వాటిని రష్యా సైనిక దళాలు కూడా వినియోగిస్తాయి. దీనిని రోస్‌నెఫ్ట్ కార్పొరేషన్ నిర్వహిస్తోంది. తాజా దాడితో ఇక్కడ కార్యకలాపాలను నిలిపివేశారు. గతంలో ఈ రిఫైనరీని లక్ష్యంగా చేసుకొని ఇదే ఏడాది ఏప్రిల్ 18, మే 11వ తేదీల్లో ఉక్రెయిన్ దాడులు చేసింది. ఉక్రెయిన్ ఇక్కడితో ఆగకుండా అజోవ్ సముద్రంలో 10 ట్యాంకర్లు, నాలుగు ఫెర్రీలను కూడా ధ్వంసం చేసింది. అంతర్జాతీయ ఆంక్షలను తప్పించుకుంటూ ఈ ట్యాంకర్లు రష్యా చమురును విక్రయిస్తుంటాయి. ఇక ధ్వంసమైన ఫెర్రీలు రష్యా సేనలకు లాజిస్టిక్స్ అవసరాలు, కార్గో తరలింపునకు వినియోగిస్తున్నారు. ఈ నెల 11న భారీగా లూబ్రికెంట్ ఆయిల్ తరలిస్తున్న ఓ రైలును టోక్‌మాక్ వద్ద ఉక్రెయిన్ దళాలు ధ్వంసం చేశాయి. దాంతోపాటు పెద్ద ఎత్తున చమురు ట్యాంకర్లపై దాడులు చేసినట్టు ఉక్రెయి



**అమెరికా అండదండలతో పదేపదే రష్యాపై కాలుదువ్వుతున్న ఉక్రెయిన్ మరోమారు దుందుడుకు చర్యలకు పాల్పడింది. సమర రీజియన్లోని సిజ్రాన్ చమురు శుద్ధి కర్మాగారంపై డ్రోన్‌లతో ఉక్రెయిన్ మెరుపు దాడులు చేపట్టినట్టు అంతర్జాతీయ మీడియా సంస్థలు పేర్కొన్నాయి. శని, ఆదివారాల్లో ఈ దాడులు జరిగినట్టు ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు.**

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు



## నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించాలి

- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

జయశంకర్ భూపాలపల్లి జూలై 13(వుదయం జిల్లా ప్రతినిధి)

భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పనితీరు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, నేరాల నియంత్రణ చర్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించి ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నేరస్తులకు చట్టప్రకారం శిక్ష పడేలా పకడ్బందీగా దర్యాప్తు చేపట్టాలని సూచించారు.సి.సి.టి.ఎన్.ఎస్. (2.0)లో ప్రతి కేసును సకాలంలో నమోదు చేసి, వివరాలను నిరంతరం అప్డేట్ చేయాలని తెలిపారు. వ్యవస్థలో అందుబాటులో ఉన్న అన్ని ఫీచర్లను సమర్థవంతంగా వినియోగించి పారదర్శకత, సమాచార సమన్వయం మరియు సేవల నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, సైబర్ మోసాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, గ్రామ స్థాయి వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే గంజాయి రవాణా, మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల వ్యవస్థను విస్తరించి, వాటి పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్స్ గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ చర్యలు చేపట్టాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రామ స్థాయి పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేస్తూ, విలేజ్ పోలీస్ అధికారులు ప్రజలతో మమేకమై ముందస్తు సమాచార సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు మరియు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ

యాదాద్రి భువనగిరి జిల్లా:

కార్యక్రమం ఘనంగా ప్రారంభం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం (National Deworming Day) సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి (DM&HO) డా. ఎం. మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా డా. మనోహర్ మాట్లాడుతూ, చిన్నారుల్లో నులిపురుగుల నివారణ ద్వారా పోషకాహార లోపం, రక్తహీనత వంటి ఆరోగ్య సమస్యలను తగ్గించడంతో పాటు వారి శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడం ద్వారా పిల్లల ఆరోగ్యాన్ని పరిరక్షించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి అర్హత కలిగిన చిన్నారికి ఆల్బెండజోల్ మాత్రలు అందేలా వైద్య, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈ ఏడాది 1,51,040 మంది అర్హులైన చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. మొదటి రోజే 96 శాతం మంది చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు విజయవంతంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన అర్హులైన చిన్నారులకు 2026 జూలై 20న నిర్వహించే మాప్‌అప్ డే (Mopup Day) సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలు అందజేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన విద్యాధికారి (Dy. CEO) శ్రీ శ్రీనివాస్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (DIO) డా. రామకృష్ణ, డా. సుమన్ కళ్యాణ్, ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి (Dy. DM&HO), భువనగిరి, జిల్లా కౌన్సిలర్ శ్రీమతి అరుణ, రాయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి అండలు, వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.
జిల్లా వైద్య & ఆరోగ్య శాఖ.



## బీఎల్‌వోల సదస్సులో పాల్గొన్న కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు

దమ్మపేట, జూలై 13 (వుదయం ప్రతినిధి ):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలోని దమ్మపేట గ్రామ పరిధిలో నిర్వహించిన బీఎల్‌వోల (BLOs) కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ జనరల్ సెక్రటరీ ఎస్. అయ్యప్ప, కాంగ్రెస్ కార్యకర్త రాంబ్రహ్మం పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు కార్యక్రమంలో పాల్గొన్న బీఎల్‌వోలు, అధికారులు, ప్రజాప్రతినిధులను కలిసి అభినందించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించడంలో బీఎల్‌వోలు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఓటరు జాబితా రూపకల్పన, సవరణలు, కొత్త ఓటర్ల నమోదు, ప్రజలకు అవగాహన కల్పించడం వంటి బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తున్న బీఎల్‌వోల సేవలు ప్రశంసనీయమని అన్నారు.దమ్మపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సేవాదళ్ కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజాసేవనే తమ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎస్. అయ్యప్ప తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్త రాంబ్రహ్మం మాట్లాడుతూ ప్రజలతో నిరంతరం మమేకమై పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.
దమ్మపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ సేవా కార్యక్రమాలకు ప్రతిరూపంగా సేవాదళ్ సభ్యులు ఎల్లప్పుడూ ముందుంటూ సామాజిక సేవ, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించడంలో చురుకుగా వ్యవహరిస్తున్నారని పలువురు అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సేవాదళ్ సభ్యులు, బీఎల్‌వోలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి





- హనుమకొండ కలెక్టరేట్‌ను ముట్టడించిన టీడబ్ల్యూజెఎఫ్
- ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్

హనుమకొండ జూలై 13 (వుదయం ప్రతినిధి) :

జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ కలెక్టరేట్‌ను భారీ ఎత్తున ముట్టడించారు. ఫెడరేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు టి.వి. రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్ నేతృత్వంలో జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన జర్నలిస్టులు కలెక్టరేట్ ఎదుట పెద్ద పెట్టున నినాదాలు చేశారు.
ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు దయాసాగర్, చంద్రశేఖర్ మాట్లాడుతూ..సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించే జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఎలాంటి కొర్రీలు లేకుండా అక్రెడిటేషన్ కార్డులు, ఇంటి స్థలాలు కేటాయించి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల కోసం ఉచిత వైద్యం అందేలా హెల్త్ కార్డులు జారీ చేయాలని, రద్దయిన రైల్వే కన్సెషన్ పాస్‌లను పునరుద్ధరించాలని, ప్రభుత్వమే ఉచిత బీమా సౌకర్యం కల్పించాలని కోరారు.
ఆందోళన అనంతరం టీడబ్ల్యూజెఎఫ్ ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించింది.
ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర నాయకులు బొక్క దయాసాగర్, చంద్రశేఖర్, జిల్లా కోశాధికారి ఈసంపల్లి రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి. గోపాల్, సహాయ కార్యదర్శి మంద రాజేష్, ఈర్ల తిలక్, రాజు, వలీ పాల్గొన్నారు. అలాగే పశ్చిమ నియోజకవర్గం కన్వీనర్ అనిల్ రెడ్డి, కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి హుస్సేన్, సంపత్, రాజేందర్, పరకాల నియోజకవర్గ అధ్యక్షులు చంద్రమౌళి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు నాగేందర్, సెక్రెటరీ దాసరి విజయ్, కోశాధికారి దేవేందర్, అశోక్, సుమన్, మనోహర్ పెద్ద సంఖ్యలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్ నేతఏకు శంకర్

- పట్టణ సమస్యలపై వినతిపత్రం సమర్పణ

పరకాల, జూలై 13 (వుదయం ప్రతినిధి) :



పరకాల నూతన మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్ ను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్‌కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం పరకాల పట్టణ కేంద్రంలోని పలు ప్రజా సమస్యలపై కమిషనర్‌కు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.
ఈ సందర్భంగా ఏకు శంకర్ మాదిగ మాట్లాడుతూ.. పట్టణంలోని అన్ని వార్డులలో రోడ్ల వెంబడి అనధికారికంగా ఏర్పాటు చేసిన షెడ్లు, బోర్డులు, డ్రైనేజీలపై ఉన్న అక్రమ నిర్మాణాలను తక్షణమే తొలగించాలని కోరారు. ముఖ్యంగా రద్దీ ప్రాంతాలు, మూలమలుపుల వద్ద ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తూ, చిరు వ్యాపారుల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అక్రమ నిర్మాణాల తొలగింపు: వర్షాకాలం దృష్ట్యా డ్రైనేజీలపై ఉన్న అక్రమ నిర్మాణాలను, మెట్లను తొలగించి, మురుగునీరు రోడ్లపైకి రాకుండా చూడాలి.
దళిత కాలనీల పరిశుభ్రత: మాదిగ కాలనీలలో ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులు నిర్వహించాలి. వారానికి ఒకసారి దోమల నివారణ మందులు, బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు వీధిదీపాలను పునరుద్ధరించాలి. అసంపూర్తి పనుల పూర్తి: మున్సిపాలిటీలో కొత్తగా నిర్మిస్తున్న రోడ్లు, డ్రైనేజీల పరిధిలో అక్కడక్కడ నిలిచిపోయిన అసంపూర్తి పనులను, సైడ్ బార్మలను వెంటనే పూర్తి చేయాలి. కార్మికులకు రక్షణ: పారిశుద్ధ్య కార్మికులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా వారికి సేఫ్టీ కిట్లు, మెరుగైన వైద్య సదుపాయాలు అందించి ప్రభుత్వం ద్వారా రావాల్సిన వసతులను కల్పించాలి.
పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ యంత్రాంగం తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ పక్షాన కమిషనర్‌ను కోరారు.

## సింగరేణికి మోడీ ప్రభుత్వమే అండ

భద్రాద్రి కొత్తగూడెం , జూలై 13 (వుదయం ప్రతినిధి):

సింగరేణి సంస్థ అభివృద్ధికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా నిలుస్తోందని, గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు సంస్థను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుని దోపిడీ చేశాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి విమర్శించారు.
సోమవారం కొత్తగూడెంలో బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో నిర్వహించిన 'సింగరేణి భరోసా యాత్ర' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దేశవ్యాప్తంగా భారీ బొగ్గు కుంభకోణం జరిగిందని ఆరోపించారు. సింగరేణి సంస్థ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్లడంతో, వేలం ప్రక్రియ లేకుండానే తాడిచర్ల2 బొగ్గు బ్లాకును సింగరేణికి కేటాయించడం కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.
సింగరేణి దుస్థితికి బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యమే కారణమని ఆయన విమర్శించారు. ఇతర సంస్థలు బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొని గనులను పొందగా, సింగరేణి ప్రయోజనాలను మాత్రం రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. గత పదేళ్లుగా సింగరేణిని ఓటు బ్యాంకు రాజకీయాలకు ఉపయోగించుకుని సంస్థ అభివృద్ధిని విస్మరించారని ఆరోపించారు.తాను తెలంగాణకు చెందిన వ్యక్తిగా సింగరేణి సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తాడిచర్ల2 బ్లాకు కేటాయింపులో కృషి చేశానని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీకి తెలంగాణ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.



సింగరేణిని "బంగారు బాతు"గా మార్చుకుని కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు దోపిడీ చేశాయని ఆయన ఆరోపించారు. గతంలో సింగరేణి నిధులు సిద్ధిపేటకు, ప్రస్తుతం కొడంగల్‌కు మళ్లుతున్నాయని విమర్శించారు. సింగరేణితో రాజకీయ ఫుట్‌బాల్ ఆడారని మండిపడ్డారు.
సింగరేణిలో కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉన్నప్పటికీ, కేంద్రాన్ని ఎన్నడూ భాగస్వామిగా పరిగణించలేదని అన్నారు. గతంలో సింగరేణి ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వమే సంస్థకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు, మహబూబ్‌నగర్ ఎంపీ డి.కే. అరుణ, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గీతా మందిరం, ఇస్కాన్ అబిడ్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలోరథయాత్ర బ్రోచర్ ఆవిష్కరణ మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

సూర్యాపేట జులై 13 వుదయం ప్రతినిధి

భక్తి, సమైక్యతకు ప్రతీకగా నిలిచే శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం ఈ నెల 20వ తేదీ ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించనున్నారు.గీతా మందిరం, ఇస్కాన్ అబిడ్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ రథయాత్రకు సంబంధించిన బ్రోచర్‌ను సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, సూర్యాపేట పట్టణ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథయాత్రను విజయవంతం చేయాలని కోరారు.
గీతా మందిరం చైర్మన్ మీలా మహదేవ్ ఆధ్వర్యంలో జరిగే ఈ యాత్ర గీతా మందిరం వద్ద మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు.
యాత్రలో భాగంగా ప్రముఖుల సందేశాలు, శ్రీ జగన్నాథ కథా పారాయణం, ఛప్పన్ భోగ్ దర్శనం, మహా హారతి వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. "సమైక్యతను, భక్తిని చాటిచెప్పే ఈ అద్భుతమైన ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి" అని ఆమె పిలుపునిచ్చారు.
రథయాత్ర గీతా మందిరం నుండి ప్రారంభమై పాత బస్టాండ్, పూల సెంటర్, పిఎస్ఆర్ సెంటర్, రాఘవ ప్లాజా, 60 ఫీట్ రోడ్, ఎన్ హెచ్ 65, కొత్త బస్టాండ్, శంకర్ విలాస్ సెంటర్ మీదుగా తిరిగి గీతా మందిరం వద్ద ముగుస్తుంది.



యాత్ర ముగింపు అనంతరం పబ్లిక్ క్లబ్‌లో విచ్చేసిన భక్తులందరికీ మహాప్రసాదం పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గీతా మందిరం సభ్యులు గుడిపాటి కిరణ్, కక్కిరేణి చంద్రశేఖర్, కర్నాటి హేమర్, మొరిశెట్టి కోటేశ్వరరావు, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, అమృత రెడ్డి, నోముల బ్రహ్మం, ఇస్కాన్ ప్రతినిధులు సోనార్ గౌరంగదాస్, పుండరీక సక, ప్రేమ్ రాజ్ చైతన్య, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి స్థాయి మహిళపై విమర్శలు సిగ్గుచేటు"

శ్రీకృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ డా. వూర రామ్మూర్తి యాదవ్ ఆగ్రహం

సూర్యాపేట జూలై 13; వుదయం ప్రతినిధి

యాదాద్రి టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ డైరెక్టర్‌గా ఎన్నికైన ఈశ్వరమ్మపై రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు శివ చరణ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై వివిధ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.శ్రీకృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ సోమవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, శివ చరణ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు."తల్లి స్థాయి మహిళపై విమర్శలు దారుణం"తల్లితో సమానమైన స్థాయిలో ఉన్న ఈశ్వరమ్మపై విచక్షణారహితంగా వ్యక్తిగత విమర్శలు చేయడం సిగ్గుచేటు, దారుణం అని ఆయన అన్నారు. "ఇలాంటి ఒకరిద్దరు అగ్రకుల వ్యక్తుల వల్ల కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో చెడ్డపేరు వస్తుంది. రెడ్డి సామాజిక వర్గం సైతం తలదించుకునేలా శివ చరణ్ రెడ్డి మాట్లాడారు" అని ఆరోపించారు. యాదవులు ఎప్పుడూ సమాజంలో సామాజిక న్యాయాన్ని పాటిస్తారని, ఎక్కడా దిగజారుడు స్థాయి విమర్శలు చేయరని గుర్తు చేశారు."కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పాత్ర అత్యంత కీలకం. వారిని గౌరవించకుండా పార్టీ ఎదగదు" అని వూర రామ్మూర్తి స్పష్టం చేశారు.శివ చరణ్ రెడ్డి వ్యాఖ్యలను రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కుల అహంకారంతో మాట్లాడిన శివ చరణ్ రెడ్డి ఈశ్వరమ్మ గారికి బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మర్యాద సైదులు యాదవ్, ప్రధాన కార్యదర్శి తూము వెంకట యాదవ్, మాజీ పెద్దగట్టు చైర్మన్ కోడి సైదులు యాదవ్, ఉపాధ్యాయ సంఘం నాయకుడు రాము యాదవ్, మాజీ ఎంపీపీ బడుగు శ్రీనివాస్ యాదవ్, కోడి లింగయ్య యాదవ్, మేకల శ్రీనివాస్ యాదవ్, గుండెబోయిన రమేష్ యాదవ్, విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు బుడియా మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు వేల్పుల లింగయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి బిక్షపతి యాదవ్, వెంకట్ యాదవ్, దాసరి వెంకన్న యాదవ్, బడుగు సైదులు యాదవ్, వేల్పుల ఆరాల రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





## నులిపురుగుల మాత్రలు వేసిన మంత్రి కొండ సురేఖ

వరంగల్ టౌన్, జూలై 13 (వుదయం ప్రతినిధి) :

జిల్లాలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. దేశాయిపేట ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖామాత్యులు కొండ సురేఖ, జిల్లా కలెక్టర్ డా. సత్య శారదతో కలిసి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేసి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ.. జిల్లాలోని 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఈ మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నులిపురుగుల నివారణకు, పిల్లల్లో రక్తహీనత తగ్గించి, ఆరోగ్యకరమైన ఎదుగుదలకు ఈ ఆల్బెండజోల్ మాత్రలు ఎంతో దోహదపడతాయని ఆమె వివరించారు.తొలిరోజు 93.26 శాతం మందికి మాత్రల పంపిణీ. ఇన్‌చార్జ్ డా. ఐ. ప్రకాష్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా తొలిరోజు 1,83,038 మంది పిల్లలకు (93.26 శాతం) విజయవంతంగా మాత్రలను మింగించామని తెలిపారు. వివిధ కారణాల వల్ల ఈరోజు మాత్రలు తీసుకోలేకపోయిన మిగిలిన పిల్లల కోసం జూలై 20న 'మాప్ అప్ రౌండ్' నిర్వహించి మాత్రలు వేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, ప్రోగ్రాం అధికారి డా. సాజిదా బేగం, స్థానిక వైద్యాధికారి డా. భరత్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

సూర్యాపేట, జులై 13 వుదయం ప్రతినిధి:

సూర్యాపేట మండల ప్రెస్ క్లబ్ కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు సోమవారం సూర్యాపేటలో ని వైట్ హౌస్ లో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేస్తూ, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. జర్నలిస్టులు సమాజానికి అద్దంలా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.ప్రజలకు వాస్తవాలను నిష్పాక్షికంగా అందించడం జర్నలిస్టుల ప్రధాన బాధ్యత అని పేర్కొంటూ, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి మీడియా సేవలు ఎంతో అవసరమని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.అనంతరం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చౌగాని నరేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నాగార్జున, రామాచారి, ఉపాధ్యక్షులు కుమ్మరికుంట్ల నాగరాజు, కోశాధికారి చింత సతీష్, గౌరవ అధ్యక్షులు రాపర్తి మహేష్ కుమార్ గౌడ్, గౌరవ సలహాదారులు చౌడోజు సాంబాచారి, నిద్ర శ్రావణ్, కార్యవర్గ సభ్యులు మానక సైదులు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని వెనుక నుండి ఢీ కొట్టి యువకుడి మృతి

దమ్మపేట జులై 13 (వుదయం ప్రతినిధి ):

నిన్న అనగా తేదీ 12/07/26 న రాత్రి సుమారు 11 గంటల సమయంలో లారీని ఎటువంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా, అజాగ్రత్తగా రహదారిపై నిలిపి ఉంచడం వలన వెనకనుండి లారి కొట్టి తోటి యువకుడు మృతి ఫిర్యాదుదారి అయిన భవాని భర్త వంక కిషోర్ తండ్రి: రమేష్, వయసు: 25 ఏళ్లు, మేస్త్రీ పని, నివాసం: గంగులగూడెం తన మోటార్ సైకిల్ పై కురం కార్తీక్ మరియు వంక శివలతో కలిసి సత్తుపల్లికి వెళ్తుండగా, ఆగి ఉన్న లారీని బలంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్ నడుపుతున్న వంక కిషోర్ అక్కడికక్కడే మరణించగా, వెనుక కూర్చున్న ఇద్దరు వ్యక్తులకు రక్తస్రావంతో కూడిన గాయాలయ్యాయి. దమ్మపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు



## మంజూరు అనంతగిరికి నిర్వహణ చిలుకూరులో..!

- గురుకులం కోసం 20 కి.మీ. ప్రయాణం
- మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తి

అనంతగిరి: జూలై 13 వుదయం

ప్రభుత్వం అనంతగిరి మండలానికి మంజూరు చేసిన బీసీ గురుకుల పాఠశాల ఇప్పటికీ మండల కేంద్రంలో కాకుండా చిలుకూరు మండలంలో కొనసాగుతోంది. దీంతో అనంతగిరి మండలానికి చెందిన విద్యార్థులు సుమారు 20 కిలోమీటర్ల దూరం ప్రయాణించి విద్యాభ్యాసం కొనసాగించాల్సిన పరిస్థితి నెలకొంది. మండలానికి మంజూరైన విద్యాసంస్థను అదే మండలంలో ఏర్పాటు చేయకపోవడంపై విద్యార్థులు, తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.
గురుకులాల్లో నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పాఠశాలలను ఏర్పాటు చేసినప్పటికీ, మండల కేంద్రంలో పాఠశాల లేకపోవడంతో స్థానిక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రవాణా సమస్యలతో పాటు అదనపు ఖర్చు, సమయ నష్టం కూడా భరించాల్సి వస్తోందని తల్లిదండ్రులు వాపోతున్నారు.జిల్లాలోని చాలా గురుకులాలు ఇప్పటికీ అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. తరగతి గదులు, వసతి, ఆటస్థలాలు, తాగునీరు వంటి మౌలిక వసతుల కొరత విద్యార్థులను వేధిస్తోంది. ప్రభుత్వం అద్దె భవనాలపై ఖర్చు చేసే నిధులతో శాశ్వత భవనాలు నిర్మిస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని విద్యావేత్తలు సూచిస్తున్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అయినా అనంతగిరి మండలానికి మంజూరైన బీసీ గురుకుల పాఠశాలను మండల కేంద్రానికి తరలించి, శాశ్వత భవనం నిర్మించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు కోరుతున్నారు. ఇలా చేస్తే మండలంలోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య మరింత చేరువ అవుతుందని అభిప్రాయపడుతున్నారు.



# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- నిర్లక్ష్యాన్ని సహించబోం

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**
**ఆదిలాబాద్, జూలై 13 :**

ప్రజావాణిలో నమోదయ్యే ప్రతి ఫిర్యాదును నిర్దేశిత గడువులోగా పరిష్కరించడం అధికారుల బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యానికి తావులేదని, ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.
సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్లు, సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పథకం, భూభారతి తదితర అంశాలకు సంబంధించిన మొత్తం 85 ఫిర్యాదులు అందాయి. వాటిపై సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో తక్షణ చర్యలు తీసుకుని పరిష్కరించాలని ఆదేశించారు.
ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును 30 రోజుల్లోగా పరిష్కరించాలని సూచించారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి, తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.
ఒకే సమస్యపై పదేపదే ఫిర్యాదులు రాకుండా శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారించాలని, అప్పీల్ కేసులను రెండు నుంచి మూడు రోజుల్లోనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు, ఏవో వర్ణతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

- పలు సమస్యలపై వినతులు స్వీకరన...
- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్
- జాతీయ జల మిషన్ క్యాచ్ ద రైన్ జల ప్రతిజ్ఞ చేసిన అధికారులు...
- ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 87

**జగిత్యాల జులై 13 (వుదయం ప్రతినిధి)**



ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అదేశించారు సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కాగా తేది 13 7 2026 సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 87 ఫిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు అనంతరం నీటిని ఆదా చేయడం మరియు ప్రతి నీటి చుక్కను సేకరించుటకు సహకారం అందిస్తామని జాతీయ జల మిషన్ జల ప్రతిజ్ఞ చేసిన జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అదనపు కలెక్టర్ లు జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు బిఎస్ లత బి రాజ గౌడ్ జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్ సంబంధిత జిల్లా స్థాయి అధికారులు మున్సిపల్ కమిషనర్ లు తదితరులు



# ప్రతి విద్యార్థికి నులిపురుగుల నివారణ మాత్రలు అందించాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

**నిర్మల్ జిల్లా 13 జూలై 2026 (వుదయం ప్రతినిధి)**

1 నుంచి 19 సంవత్సరాల వయసు ఉన్న వారందరికీ నులిపురుగుల నివారణ (ఆల్బెండజోల్) మాత్రలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం నిర్మల్ అర్బన్ మండలం సోఫీనగర్ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అంతర్జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆల్బెండజోల్ మాత్రల వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. ఆల్బెండజోల్ మాత్రల వల్ల నులిపురుగులు నశించి, రక్తహీనత రాకుండా ఉంటుందన్నారు. ప్రతి సంవత్సరం విధిగా మాత్రలను తీసుకోవాలని అన్నారు. విద్యార్థులంతా ఆహారం తినే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని చెప్పారు. వ్యక్తిగత శుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ, పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. అనారోగ్యానికి గురికాకుండా ఉండేలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, డీఈవో భోజన్న, ఇమ్యూనైజేషన్ అధికారి నయనా రెడ్డి, అధికారులు రవీందర్, ప్రిన్సిపల్స్ డానియల్, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్

**పెద్దపల్లి, జూలై 13 (వుదయం ప్రతినిధి)**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి తో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.అంతర్గం మండలం గోలివాడ గ్రామానికి చెందిన కాంపల్లి పద్మ తమకు గ్రామ శివారు సర్వేనెంబర్ 243 లో రెండు ఎకరాల ఒక్క గుంట భూమి ఉందని, తన భర్త మరణం అనంతరం ఆ భూమి తన పేరున విరాసిక్ పట్టా మార్పిడి జరిగిందని, ఈ భూమి ఆన్లైన్లో నమోదు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.రామగుండం నగరం లక్ష్మీపురం కు చెందిన మినుగు పృథ్వీరాజ్ మున్సిపల్ అధికారులు అక్రమంగా తాము ఉంటున్న ఇండ్లని కూల్చే వేశారని దీనిపై సమగ్ర విచారణ జరిపి తమ కు న్యాయం చేయాల్సిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ధర్మారం మండలానికి చెందిన నూనె వెంకట నర్సయ్య తనకు బొమ్మ రెడ్డి గ్రామ శివారులో సర్వేనెంబర్ 168/1 లో 2 ఎకరాల 30 గుంటల భూమి ఉందని , తన భూముల కనిలను కొందరు తొలగించి తన భూమికి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.
ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో 114 దరఖాస్తులు స్వీకరణ

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి, జూలై 13 (వుదయం ప్రతినిధి):**

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన 114 దరఖాస్తులను స్వీకరించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులను కలెక్టర్ స్వయంగా వారి సమస్యలను తెలుసుకున్నారు.అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ, వాటిని ప్రాధాన్యతతో పరిశీలించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం పెండింగ్ దరఖాస్తుల పై ఆరా తీశారు. తహసీల్దార్లు, ఆయా శాఖల అధికారులు ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులతో పాటు, ఆయా సంక్షేమ, అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని, ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండరాదని కలెక్టర్ సూచించారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, ఎన్ వై గిరి, పీడీసీ రవితేజ, డిఆర్వో పాండు, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సన్‌షైన్ హాస్పిటల్‌ను తక్షణమే సీజ్ చేయాలి

- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్

**కరీంనగర్ జులై 13. (వుదయం ప్రతినిధి):**



కరీంనగర్ సన్‌షైన్ హాస్పిటల్స్ నిర్వహణలో తీవ్రమైన చట్టపరమైన ఉల్లంఘనలు చోటుచేసుకున్నాయని, ప్రజల ప్రాణాలతోచెలగాటమాడుతున్న సదరు ఆసుపత్రిని తక్షణమే సీజ్ చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్‌కు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరపున ఆయన అధికారికంగా ఫిర్యాదు సమర్పించారు.ఈ సందర్భంగా బండారి శేఖర్ మాట్లాడుతూ..సన్‌షైన్ హాస్పిటల్స్‌లో నార్కోటిక్ డ్రగ్స్ & సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టాలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్నట్లు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అధికారిక నివేదికలో తేలిందని పేర్కొన్నారు. డ్రగ్స్ అండ్ కాస్మోటిక్ 1940 ప్రకారం బాధ్యులపై వెంటనే కేసు నమోదు చేసి క్రిమినల్ చర్యలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ నిబంధనల ప్రకారం ఆసుపత్రి రిజిస్ట్రేషన్‌ను, ఫార్మసీ లైసెన్స్‌ను తక్షణమే రద్దు చేయాలన్నారు. అలాగే, తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్‌కు అధికారిక ఫిర్యాదు పంపి, ఇందుకు కారణమైన సంబంధిత వైద్యులపై కఠిన చర్యలు తీసుకునేలా జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని కోరారు.అత్యవసర వైద్య సేవలు అందించే ఆసుపత్రిలో కనీస ఫైర్ సేఫ్టీ (అగ్నిమాపక) ప్రమాణాలు లేవని అధికారులు గుర్తించినా..కేవలం ఒక లక్ష రూపాయల ఫైన్ వేసి వదిలివేయడం దారుణం. అధికారులకు అన్నీ తెలిసినా మౌనంగా ఉండటం వెనుక ఉన్న అంతర్యమేమిటి? ప్రశ్నించారు. ఇలాంటి లోపాలు కొనసాగడం ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పు అని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తున్న సన్‌షైన్ హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య సంబంధిత పథకాల (EHS) అనుబంధాన్ని ఎంప్లాయ్మెంట్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ఉండాలంటే కఠినమైన చట్టపరమైన చర్యలే తీసుకోవాలని డిమాండ్ చేశారు .ఈ ఫిర్యాదుపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్.. కరీంనగర్ అదనపు కలెక్టర్ డా. అశ్విని తానాజీ వాకడే (ఐఏఎస్) తో సన్‌షైన్ హాస్పిటల్స్‌పై సమగ్ర విచారణ జరిపిస్తామని, 10 రోజుల్లోగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని బండారి శేఖర్ వెల్లడించారు. ఈ కార్యక్రంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బద్రి నేత నాయకులు రాజిరెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

# ప్రాథమిక విద్యను మరింత బలోపేతం చేయాలి



- జిల్లా కలెక్టర్ కె. హరిత.

**ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి)**

జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో మండల రిసోర్స్ పర్సన్ ల మూడు రోజుల జిల్లా స్థాయి సమగ్ర ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ కె. హరిత ప్రారంభించి శిక్షణ మాడ్యూళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఉపాధ్యాయులే విద్యా వ్యవస్థకు మూలస్తంభాలని, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది ప్రాథమిక విద్య ద్వారానే ఏర్పడుతుందని అన్నారు. ప్రతి చిన్నారిలో చదవడం, రాయడం, గణించడం వంటి ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందించడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.శిక్షణలో నేర్చుకున్న ఆధునిక బోధనా విధానాలు, విద్యార్థి కేంద్రిత అభ్యాస పద్ధతులు, సమగ్ర బోధన విధానాలను ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, నాణ్యమైన విద్య అందించేందుకు నిరంతరం తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్ లకు బోధన నైపుణ్యాల పెంపు, ఫౌండేషన్ లెటర్స్ అండ్ న్యూమరసి సమగ్ర బోధన అభ్యసన ఫలితాలు, వినూత్న బోధన పద్ధతులు ,విద్యార్థుల సామర్థ్యాల అభివృద్ధి వంటి అంశాలపై నిపుణులు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఈ శిక్షణ ద్వారా ఎమ్మార్పీలు తమ తమ మండలాల్లో ఉపాధ్యాయులకు మార్గదర్శకులుగా వ్యవహరించి విద్యా ప్రమాణాల పెంపునకు తోడ్పాటు అందించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జులాయి 13 నుండి 15 వరకు మూడు రోజులపాటు జరిగే శిక్షణ జిల్లాలోని అన్ని మండలాల నుంచి ఎంపికైన మండల రిసోర్స్ పర్సన్స్ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సచ్చితానంద చారి ,క్వాలిటీ కోఆర్డినేషన్ ఉప్పులేటి శ్రీనివాస్, కోర్స్ ఇంచార్జ్ ఆడే ప్రకాష్, రిసోర్స్ పర్సన్స్ ,వివిధ మండలాల ఎమ్మార్పీలు పాల్గొన్నారు.

# ధర్మపురిలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం





- 1 నుండి 19 ఏళ్ల లోపు వారు తప్పనిసరిగా వేసుకోవాలి

**ధర్మపురి,జులై13 (వుదయం ప్రతినిధి):**

పిల్లల ఉజ్వల ,ఆరోగ్యవంతమైన భవిష్యత్తే లక్ష్యంగా ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి న నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ పిలుపు నిచ్చారు. సోమవారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సంద ర్భంగా ధర్మపురి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించగా జిల్లా గ్రంధాలయం చైర్మన్ సంఘనబట్ల దినేష్,మున్సి పల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై, విద్యార్థులకు ఆల్బెండా జోల్ మాత్రలను పంపిణీ చేసి కార్య క్రమాన్ని అధికారికంగా ప్రారం భించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ సంఘనబట్ల దినేష్ లు మాట్లాడుతూ 1 నుం చి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు ఎంతో అవసరమన్నారు.వైద్య సిబ్బంది సూచన ల మేరకు ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఆల్బెండాజోల్ మాత్రల ను వేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్న ప్పుడే చదువుల్లో రాణించ గలరని,అందుకే ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు గమ నించి పిల్లలకు మాత్రలు వేయించాలని కోరారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు సంగి ఆనంద్, చిపిరి శెట్టి రాజేష్, ముదుసుల ప్రశాంత్, కొమిరెల్లి.పవన్,డా.శివకుమారి,డా.వినయ్, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయబృందం, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, విద్యా ర్థులు పాల్గొన్నారు.



# దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్

- ఆర్జీలు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించి
- దరఖాస్తులు తీసుకున్న కలెక్టర్ గరీమ అగ్రవాల్.
- 202 దరఖాస్తుల రాక.

**రాజన్న సిరిసిల్ల, జూలై 13 {వుదయం ప్రతినిధి} :**

ప్రజావాణిలో ప్రజల నుండి కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్వీకరించి పరిష్కారానికి ఆదేశించారు, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు, దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 202 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు పంపారు. ప్రజావాణి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.
సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో..సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 14 దరఖాస్తులు వచ్చాయి. సిరిసిల్ల ప్రజావాణికి 10, వేములవాడ ప్రజావాణికి 04 దరఖాస్తులు రాగా, సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణిలో జడ్పీ సీఈఓ వెంకట మాధవరావు రావు, డీఆర్ఓ జయశ్రీ, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హక్కుల

# పరిరక్షణే 'టిజెఎ' ధ్యేయం



- పార్వతి సురేష్ కుమార్

**మంచిర్యాల/ జులై 13 (వుదయం ప్రతినిధి)**

ఉద్యమ స్ఫూర్తితో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, వృత్తి గౌరవం కోసం తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ టిజెఎ నిరంతరం శ్రమిస్తోందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పార్వతి సురేష్ కుమార్ స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఈ నెల 23వ తేదీన జిల్లా వ్యాప్తంగా టిజెఎ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జర్నలిస్టులు పోషించిన అద్వితీయ పాత్రను కొనియాడారు. అదే పోరాట పటిమతో జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి స్వేచ్ఛ కోసం సంఘం అంకితభావంతో పనిచేస్తుందని భరోసా ఇచ్చారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో టిజెఎ ఎల్లప్పుడూ అగ్రభాగాన నిలుస్తుందని పార్వతి సురేష్ కుమార్ పేర్కొన్నారు. అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, బీమా, పెన్షన్ వంటి న్యాయమైన డిమాండ్ల సాధనతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కోసం సంఘం నిరంతరం పోరాడుతోందని వివరించారు.
ప్రతి ఒక్క జర్నలిస్టు హక్కును కాపాడటమే సంఘం ప్రధాన లక్ష్యమని ఉద్ఘాటించారు. సభ్యత్వమే సంఘానికి బలం, ఐక్యతే విజయానికి మార్గమని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, వెబ్ మీడియా జర్నలిస్టులందరూ పెద్ద ఎత్తున సభ్యత్వం స్వీకరించి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. జూలై 23న నిర్వహించే ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు, సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జిల్లాలోని జర్నలిస్టులందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు దేగ ఆంజనేయులు, మాసు రాకేష్, సోదరి దుర్గయ్య,

# ధర్మపురిలో క్రీడా విజ్ఞాన అవగాహన సదస్సు

## ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి

**ధర్మపురి,జూలై 13 (వుదయం ప్రతినిధి):**

క్రీడలతోనే ఆరోగ్య భారతం నిర్మించ బడుతుందని ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల.నాగలక్ష్మి అన్నారు. సోమవారం ధర్మపురిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన క్రీడా విశ్వవిద్యాలయ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ స్థాయి వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులకు చక్రాలపై క్రీడా విజ్ఞానం అవగాహన సదస్సు నిర్వహించగా ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి హాజరయ్యారు.ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూవిద్యార్థులు క్రీడల పట్ల మక్కువ చూపేలా వ్యాయామ ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని ఆమె సూచించారు. పాఠశా ల దశ నుంచే క్రీడల్లో రాణించేలా విద్యా ర్థులను ప్రోత్స హించాల న్నారు.క్రీడా మెలకువలు,ప్రథమ చికిత్సపై అవగాహన ఈ అవగా హన సదస్సులో భాగంగా క్రీడాకా రులకు ఆటల్లో నేర్పించాల్సిన మెలకువలు,వివిధ రకాల క్రీడల ను నిర్వహించే విధానాలపై నిపు ణులు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఆటల సమయంలో క్రీడాకారులు గాయ పడితే మైదా నంలోనే తక్షణమే అందించాల్సిన అత్యవసర ప్రథమ చికిత్స పద్ధతు లపై వ్యాయామ ఉపాధ్యాయుల కు, క్రీడాకారులకు క్షుణ్ణంగా వివ రించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్,జిల్లా యువజన, క్రీడల అధికారి కె.రవి కుమార్,తెలంగా ణ క్రీడా ప్రాధికార సంస్థ శిక్షకులు విశాల్,తిరుపతి,శారీరక చికిత్సా నిపుణుడు రాహుల్ ధర్మపురి నియోజకవర్గ పరిధిలోని వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యా యులు,ఉత్సాహవంతులైన క్రీడాకా రులు పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు



## యంగ్ ఇండియా స్కూల్ నిర్మించాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

**వుదయం న్యూస్ కొండపాక, ప్రతినిధి జూలై 13 :**

కొండపాక మండలానికి మంజూరైన యంగ్ ఇండియా స్కూల్ వేరే మండలానికి తరలిస్తున్నారు అనే ఊహాగానాల మధ్యలో సోమవారం రోజు అన్ని పార్టీల తాజా, మాజీ నాయకులు,విద్యావంతులు, విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి వెలికట్ట క్రాస్ రోడ్ లో సమావేశమై మన మండలానికి మంజూరైన స్కూల్ ఇక్కడినుండి వేరే ప్రాంతాలకు తరలిపోకుండా మనమంతా ఐక్యమత్యంగా పోరాటం చేయాలంటూ ఏకగ్రీవ తీర్మానం చేశారు.మండల వ్యాప్తంగా పార్టీలకు,రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి ఒక్కతాటిపై నిలిచి మన మండల విద్యాభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్ కు పునాది వేద్దామంటూ ఈ సమావేశంలో నిర్ణయాలు తీసుకొని కార్యాచరణ రూపొందించారు. అనంతరం వెళ్లి జిల్లా కలెక్టర్ కే హైమావతికి యంగ్ ఇండియా స్కూల్ ని కొండపాక లోనే నిర్మించాలంటూ వినతి పత్రాన్ని అందజేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి కొత్తకోట పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ పకడ్బందీ సమీక్ష

**వనపర్తి, జూలై 13 (వుదయం ప్రతినిధి):**

ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికొత్తకోట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంతో పాటు, విద్యార్థులతో నిర్వహించనున్న ముఖాముఖి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

జులై 15న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్తకోట పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.

ముఖ్యమంత్రి కొత్తకోట పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సోమవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జిల్లా ఎస్పీ సునీతా రెడ్డితో కలిసి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంతో పాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడనున్నారని తెలిపారు. కార్యక్రమం జరిగే ప్రాంగణంలో బారికేడ్లు, వేదిక, సౌండ్ సిస్టమ్, విద్యుత్, తాగునీరు తదితర ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని సూచించారు.

ముఖ్యమంత్రి విద్యార్థులతో నిర్వహించే ముఖాముఖి సంభాషణ కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని సాంకేతిక ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే 9, 10వ తరగతి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కూర్చునే ఏర్పాట్లు, కార్పెట్లు, తరగతి గదుల్లో ఫర్నిచర్, తాగునీరు, అల్పాహారం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

విద్యార్థుల రాకపోకలు, వారి నిర్వహణకు ప్రత్యేక బృందాలను నియమించి,



కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమం సమయంలో ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.జిల్లా ఎస్పీ సునీత రెడ్డి పోలీసు బందోబస్తుపై అధికారులకు దిశానిర్దేశం చేస్తూ, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు, వీఐపీ రూట్, ప్రజల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.

అనంతరం సీఎం హెలికాప్టర్ ల్యాండ్ అయ్యే హెలిపాడ్ ప్రదేశాన్ని సందర్శించి అక్కడ భద్రత ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు సూచనలు చేశారు. బారికేడ్ల విషయంపై ఆర్ అండ్ బి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, జెడ్పి సీఈవో యాదయ్య, ఆర్ అండ్ బి అధికారి దేశ్యా నాయక్, మున్సిపల్ కమిషనర్, సంబంధిత శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొలన్నారు.



## ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

**మెదక్ జిల్లా వుదయం:**

నిజాంపేట మండల కేంద్రంలోని ప్రైమరీ హై స్కూల్ లో సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను ఎంపీడీవో రాజిరెడ్డి, గ్రామ సర్పంచ్ నరేందర్, డాక్టర్ సాయి కృష్ణ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ నూలి పురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రను అందజేశామన్నారు. ఈ మాత్రలు ఒకటి నుండి 19 ఏళ్ల పిల్లలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ రామారావు, సి హెచ్ ఓ కొండయ్య, ఉప సర్పంచ్ గెరిగంటి బాబు, ఏఎన్ఎం బాలమణి, ఉపాధ్యాయులు రవీందర్,పీటి ప్రవీణ్,ఆశా వర్కర్అనిత, తదితరులు ఉన్నారు.

## శ్రీ గురు పీఠాని దర్శించుకుందాం.. సకల శుభాలు పొందుదాం

- శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్.....

**వుదయం న్యూస్, శివ్వంపేట జులై 13:**



మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో వెలసిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి గూర్చి శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ పెద్దగోని జిన్నారం శివకుమార్ గౌడ్ఈలా వివరిస్తూ.శుక శౌనకాది మునులందరూ కలసి నైమిశారణ్యంలో దీర్ఘ సత్రయాగం చేస్తున్నారు. నిరాటంకంగా హోమాలు జరుగుతున్నాయి. ఒకరోజు విరామ సమయంలో ప్రశాంత వాతావరణంలో మునులందరూ ధ్యానంలో నిమగ్నమైయున్నారు. అందరూ పద్మాసనములు వేసుకొని రెండు చేతులూ ఒడిలో సంధించి అరమోడ్పు కన్నులతో అంతర్ దృష్టిని భ్రూ మధ్యస్థానంలో బంధించి శ్వాస ప్రక్రియలను క్రమ మార్గంలో వుంచి తేజ స్వరూపుడైన నారాయణుని నిష్టతో ఏకాగ్రమైన మనస్సుతో ధ్యానిస్తున్నారు. మనఃశరీరాలను స్తంభింపజేసి శిలా ప్రతిమలై అత్యంత నిష్టలో ధ్యానంలో వున్నారు. అంతలో చల్లని గాలి ఆ ప్రాంతాన్ని పరిమళ భరితంతో ముంచెత్తింది. కోటి సూర్యులకాంతితో ఒక దివ్యజ్యోతి వారి నడుమ సాక్షాత్కరించింది. అదొక అద్భుత కాంతి. కేవలమైన తేజస్సు. ఆకారం లేని తేజస్సు, కోటి సూర్యుల కాంతితో కోటి చంద్రుల చల్లదనం కలగలిపిన మహా మహస్సు, ధ్యానంలో వున్న మునులందరూ దివ్యమైన అనుభూతితో కళ్ళు తెరిచారు. ఎదురుగా కన్నులు మిరుమిట్లు గొలిపే కాంతి పుంజం. ఆ తేజస్సు దశదిశలా వ్యాపించింది. మంగళవాయిద్యాలు మనోహరంగా వినిపిస్తున్నాయి. శౌనకాది మునులందరూ ఆ కాంతిపుంజాన్ని చూడలేక కన్నులు మూసుకున్నారు. చేతులు జోడించి ఆర్తితో "మహానుభావా ! తేజ స్వరూపా! నువ్వు అనుగ్రహించి మా ఎదుట నిలిచినా నిన్ను దర్శించలేని ఆశక్తులము. అద్భుతమైన ఆ తేజస్సును మా కన్నులు తట్టుకోలేకపోతున్నాయి. మనస్సులు మాత్రం పరమానందంలో మునిగి ఉన్నాయి . ఈ అనుభూతిని మేము మేమెన్నడు అనుభవించనిది. మునులందరూ కన్నులు తెరిచారు. అదే తేజు స్వరూపం. ఎరుపు. నలుపు. తెలుపు. కలయికగా కాంతి. ఆ కాంతి లోనే. శ్రీమన్నారాయణ దర్శనమిచ్చాడు. అత్రి. బృగు. మరిచి మొదలగు. మహస్తులందరూ పరివేష్టించి ఉన్నారు. చతుర్వేదాలను పాటిస్తున్నారు. ఆ నీల నిరాదశ్యాముడు చిరునవ్వులు చిందిస్తున్నాడు. వక్షస్థలంలోని కౌస్తుభమణితో వాసు దేవుని ముఖం మరింత కాంతి మతం అయింది. నాలుగు భుజాలతో శంఖం. చక్రం. గదా. పద్మం నాలుగు చేతుల్లో విరాజిల్లుతున్నాయి. వీటికి పట్టుపీతాంబరం వేలాడుతూ ఉంది. దాని అంచులకున్న బంగారు కాంతులు దగదగలాడుతూ స్వామి పాదాలకు ఒక వింత శోభని కలిగిస్తున్నాయి. శిరస్సున వజ్ర కిరటం. చెవులకు మకర కుండలాలు భుజాలకు మడిమయ మాలలు . చేతి వేళ్లకు రత్నాలతో పొదిగిన ఉంగరాలు. మెడలో వనమాల. బంగారు యజ్ఞోపవితం. వక్షస్థలంలో ఒకవైపు లక్ష్మీ మరొకవైపు శ్రీ వాస్తలాంఛనం. బంగారు కొండ మీద కూర్చున్నట్లుగా దర్శనమనుగ్రహించాడు . సకల సలందనాధులు శారద తుంబురులు శృతి గీతాలు ఆలపిస్తున్నారు. జయ విజయులు ఇరువైపులా సేవలు అందించుచున్నారు. విష్వక్సేనదులు జయ జయ ధ్యానాలు పలుకుతున్నారు . అని శ్రీ గురుపిఠం చైర్మన్ శివకుమార్ గౌడ్ చక్కగా వివరించారు. ఈ కార్యక్రమాన్ని భక్తులు శ్రీ గురుబిద్ద చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు గ్రామ పెద్దలు ఆలకించారు.

## సెంట్రల్ మినిస్టరుగా నీకు పాలనపై అవగాహన లేదు బండి సంజయ్

**సంగారెడ్డి, జూలై 13: వుదయం:**



కేంద్ర మంత్రి బండి సంజయ్ కాళేశ్వరం ప్రాజెక్టుపై చేస్తున్న వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించినట్లుగా డ్యామ్ సేఫ్టీ అథారిటీ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయించాలని, డైలాగులు చెప్పడం కంటే చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

కేంద్ర జలవనరుల శాఖ బీజేపీ ప్రభుత్వ పరిధిలోనే ఉందని, నిజంగా చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో డ్యామ్ సేఫ్టీ అధికారులతో ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుల సమావేశం ఏర్పాటు చేయాలని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. అలాంటి సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయని పేర్కొన్నారు.కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్‌కు పాలనపై సరైన అవగాహన లేదని, ఆయన వ్యాఖ్యలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని జగ్గారెడ్డి విమర్శించారు. పదేళ్ల పాటు రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ పరస్పర సహకారంతో వ్యవహరించాయని, ఆ కాలంలో కాళేశ్వరం అంశంపై ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. హరీష్ రావుకు పట్టిన రాజకీయ రోగమే ఇప్పుడు బండి సంజయ్‌కు కూడా పట్టిందని ఎద్దేవా చేశారు.

**తుంగతుర్తి నివేదిక వాయిదా**

తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాలపై రూపొందించిన నివేదికను ఈరోజు పీసీసీకి అందజేయాలని భావించినప్పటికీ, మరికొంత మంది కీలక నేతల అభిప్రాయాలు తీసుకోవాల్సి ఉండటంతో వాయిదా వేసినట్లు జగ్గారెడ్డి తెలిపారు.రెండు రోజుల పాటు తుంగతుర్తి కాంగ్రెస్ నాయకుల అభిప్రాయాలు సేకరించామని, అందరూ సమన్వయంతో కలిసి పని చేసేలా నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తుంగతుర్తిలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తామని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

## జిల్లాలో యూరియా కొరత లేదు

- ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలి
- జిల్లాకలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

**నాగర్, కర్నూల్ జూలై 13 (వుదయం బ్యూరో):**



జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులకు సకాలంలో ఎరువులు అందుబాటులో ఉంటాయని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు.జిల్లా లోని చారకొండ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను సోమవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. గోదాములోని యూరియా నిల్వలు, నాణ్యత, పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఎరువుల కోసం వచ్చిన రైతులతో మాట్లాడి, మొబైల్ యాప్ పనితీరు, పంపిణీలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.వర్షాలు తక్కువగా ఉన్నందున రైతులు అధిక నీటి అవసరమున్న వరి సాగుకు బదులు తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలు ఎంచుకోవాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించి, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని కోరారు.ఎరువులు, విత్తనాలు ప్రతి అర్హుడైన రైతుకు సకాలంలో అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యం సహించబోమని కలెక్టర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంసిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వెంటనే ఏకీకృత సర్వీస్ రూల్ రూపొందించాలి

- పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ నర్సింగరావు

**నారాయణపేట,జూలై 13 (వుదయం ప్రతినిధి):**



ప్రభుత్వం ఉపాధ్యాయులు ఏకీకృత సర్వీస్ రూల్ రూపొందించాలని పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింగ్ రావు కోరారు.సోమవారం పి ఆర్ టి యు టి ఎస్ నారాయణపేట పట్టణ శాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల మార్కెట్ లైన్ లో పిఆర్టియుటిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంను పట్టణ శాఖ అధ్యక్షురాలు వాణిశ్రీ,ప్రధాన కార్యదర్శి జహీరోద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నరాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ రావు మాట్లాడుతూ వెంటనే ఏకీకృత సర్వీస్ రూల్స్ ను రూపొందించి మండల విద్యాధికారుల ను, లెక్చరర్ పోస్టులను డిప్యూటీఈ వో పోస్టులను ప్రమోషన్ల ద్వారా నింపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పిఆర్టియు సంఘము అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని త్వరలోనే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించబడతాయని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. పి ఆర్టీయు సంఘం ఉపాధ్యాయులకు ఎ చిన్న కష్టం వచ్చినా కుటుంబం లాగా ఆదుకుంటుందని అన్నారు.ప్రభుత్వము తమ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీమును రద్దుచేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. సిపిఎస్ రద్దు కోసం జరిగే అన్ని పోరాటాలకు పి ఆర్టీయూ సంఘం బేసరత్తుగా మద్దతిస్తుందని ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ అన్నారు. మూడు సంవత్సరాలగా పెండింగ్లో పెట్టిన పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని 51 శాతం ఫిట్మెంట్తో పిఆర్సిని అమలు చేయాలని లేని పక్షంలో ఉద్యమ బాట పట్టడానికి సంఘం సిద్ధంగా ఉందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి మండల అధ్యక్షులుఎం.రఘువీర్ ప్రధాన కార్యదర్శి ఎం. జనార్ధన్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె.శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు సాయిలు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్ హనీఫ్, జయంత్, సునీత పాఠశాలల ఉపాధ్యాయ బృందం వినోద్ కళ్యాణి బసవరాజ్ శశికళ పర్వీన్ అబ్దుల్ హాక్ శ్రీనివాస్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు హత్యల కేసులో పెను సంచలనం





- నిందితుడు రాజ్‌కుమార్ ఆత్మహత్య

**వికారాబాద్, జులై 13 (వుదయం బ్యూరో ):**

తెలంగాణలో సంచలనం సృష్టించిన షాబాద్ ఆరు హత్యల కేసు ప్రధాన నిందితుడు రాజ్‌కుమార్ కథ విషాదాంతమైందిరంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని దైవాలగూడ గ్రామంలో ఒకే రాత్రి ఆరుగురిని కిరాతకంగా నరికి చంపి, రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ప్రధాన నిందితుడు రాజ్‌కుమార్ కథ విషాదాంతమైంది. గత రెండు రోజులుగా పోలీసుల కళ్లుగప్పి పరారీలో ఉన్న రాజ్‌కుమార్ చివరకు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కొత్తూరు మండల పరిధిలోని పంజర్ల గ్రామ శివారు వెంచర్‌లో అతడి మృతదేహం లభ్యమవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది

**ఘటనా స్థలంలో పాయిజన్ బాటిల్..**

మేనమామ ఊరిలో బలవన్మరణం అయితే, హత్యలు జరిగిన తర్వాత నిందితుడిని పట్టుకునేందుకు ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పోలీసులు సుమారు 12 ప్రత్యేక బృందాలతో విస్తృతంగా గాలింపు చేపట్టారు. అంతేకాకుండా అతడి ఆచూకీ తెలిపిన వారికి రూ.2 లక్షల నగదు బహుమతిని కూడా ప్రకటించారు. పోలీసుల గాలింపు తీవ్రమవడంతో ఎక్కడా ఆశ్రయం దొరకక, చివరకు కొత్తూరు మండలంలోని తన మేనమామ ఊరైన పంజర్లకు రాజ్‌కుమార్ చేరుకున్నాడు. అక్కడే గ్రామ శివారులోకి వెళ్లి విషం తాగి ప్రాణాలు తీసుకున్నాడు. తనపై పోక్సో కేసు పెట్టారనే కక్షతో కన్నబిడ్డలు, భార్యతో సహా ఆరుగురిని పొట్టనబెట్టుకున్న కిరాతకుడు.. చివరకు ఇలా పాయిజన్ తాగి శవమై తేలడంతో కేసు దాదాపు ముగిసినట్లయింది. ఈ మేరకు పోలీసులు రాజ్‌కుమార్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా వారు ఒక్కొక్కరుగా స్పాట్‌కు చేరుకుంటున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించనున్నారు. మరోవైపు దాడులు, ఆందోళనలను జరగవచ్చనే అంచనాతో పోలీసులు అప్రమత్తమయ్యాయి భారీ బందోబస్తు ను ఏర్పాటు చేశారు

## సర్ ప్రక్రియ యుద్ధం లాంటిది

- కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి
- వెన్నెల గద్దర్

**సంగారెడ్డి, జూలై 13(వు దయం):**



ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియ ఒక యుద్ధం లాంటిదని, దానిని విజయవంతం చేసేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని తెలంగాణ సాంస్కృతిక కార్పొరేషన్ చైర్‌పర్సన్ వెన్నెల గద్దర్ పిలుపునిచ్చారు. సోమవారం సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏలు, ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వెన్నెల గద్దర్ మాట్లాడుతూ, ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు కావడం ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై బీఎల్‌ఏలు, పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. బీఎల్‌వోలు తమ వద్దకు రాకపోయినా నాయకులే ముందుకు వెళ్లి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఓటు నమోదు కాకపోతే నష్టం వ్యక్తిగతంగా ఓటరుకే జరుగుతుందని, అందువల్ల ప్రతి ఓటరు స్వయంగా ఆసక్తి చూపించి తమ ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, రానున్న ఐదు రోజుల్లోనే సర్ ప్రక్రియ పూర్తి అయ్యేలా కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. "ఇది మన పని... మన సంగారెడ్డి కోసం చేస్తున్న బాధ్యత" అనే భావనతో ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు.ఈ సమావేశంలో సంగారెడ్డి నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, సంగారెడ్డి, సదాశివపేట మున్సిపల్ చైర్‌పర్సన్లు కూన వనితా సంతోష్, అంజమ్మ సత్యనారాయణ, నాయకులు కూన సంతోష్, షఫీ హఫీజ్, కిరణ్ గౌడ్, రఘు గౌడ్, జార్జ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

**నారాయణపేట టౌన్, జూలై 13(వుదయం ప్రతినిధి):**

ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 32 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను డి.ఆర్.ఓ రాజేశ్వరి కి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని డి . ఆర్.ఓ .అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫణి రాజ్, డిప్యూటీ కలెక్టర్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## శేకుపల్లిపై 'కెమికల్' సునామీ!

- లక్షలాది రూపాయల లాభాల వేటలో పరిశ్రమ.. రసాయన కోరల్లో చిక్కి విలవిలలాడుతున్న జనం!
- రాత్రి వేళల్లో 'విర్చో ఆగ్రో' విష ప్రయోగం.. ఊపిరాడక ఊరు ఉక్కిరిబిక్కిరి!
- ప్రాణాలు కాపాడండి' అంటూ కలెక్టర్ కాళ్ల వద్దకు శేకుపల్లి వాసులు!

**ఎర్రవల్లి, జూలై 13 (వుదయం కరస్పాండెంట్):**




ఆ పల్లెకు చీకటి పడితే చాలు.. 'మృత్యు ఘోష' మొదలవుతోంది! పగలు సైలెంట్‌గా ఉండే పరిశ్రమ, రాత్రి కాగానే 'సైలెంట్ కిల్లర్'లా మారుతోంది. లాభాల వేటలో పడిన ఒక రసాయన పరిశ్రమ.. పచ్చని పల్లెను నిలువునా శ్మశానంగా మారుస్తోంది. ఎర్రవల్లి మండలం జింకలపల్లి శివారు లోని 'విర్చో ఆగ్రో కెమికల్స్' (పూర్వపు ఎస్ఎన్ఎస్ కంపెనీ) యథేచ్ఛగా సాగిస్తున్న కాలుష్య కాటుకు శేకుపల్లి గ్రామం బలైపోతోంది. పరిశ్రమ నుంచి వెలువడుతున్న ప్రాణాంతక విషవాయువుల తో ఊపిరి పీల్చుకోలేక అల్లాడిపోతున్న జనం, చివరకు తట్టుకోలేక సోమవారం జిల్లా కలెక్టరేట్ బాట పట్టారు. తమ ప్రాణాలు కాపాడాలంటూ కలెక్టర్‌కు ఆవేదనతో కూడిన వినతిపత్రం సమర్పించారు.

**నిద్రలోనే 'నిశ్శబ్ద హననం'.. రాత్రి వేళల్లో నరకప్రాయం!**

పగటిపూట నిబంధనలన్నీ పాటిస్తున్నట్లు నటిస్తున్న సదరు యాజమాన్యం.. రాత్రి వేళల్లో అసలు స్వరూపాన్ని బయటపెడుతోంది. అర్ధరాత్రి దాటిన తర్వాత ల్యాబ్‌ల నుంచి దట్టమైన రసాయన పొగలను, దుర్వాసనతో కూడిన విషవాయువులను వాతావరణంలోకి వదులుతోంది. నిద్రలోనే ఊపిరాడక: గాఢనిద్రలో ఉన్న జనం ఒక్కసారిగా ఊపిరాడక, రసాయన ఘాటుకు ఉక్కిరిబిక్కిరి అవుతూ లేస్తున్నారు.పరిశ్రమ ఆగడాలపై తక్షణమే ఉక్కుపాదం మోపాలని గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌ను డిమాండ్ చేశారు. తక్షణ క్షేత్రస్థాయి విచారణ: పర్యావరణ, రెవెన్యూ అధికారులతో కూడిన ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కమిటీతో పరిశ్రమలో వెంటనే ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి. మొబైల్ ల్యాబ్‌లతో గాలి నాణ్యత పరీక్షలు: రాత్రి వేళల్లో గ్రామంలోని గాలి నాణ్యతను శాస్త్రీయంగా పరీక్షించి, అందులో కలసివున్న రసాయన తీవ్రతను నిర్ధారించాలి. కఠినమైన క్రిమినల్ కేసులు: పర్యావరణ చట్టాలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్న యాజమాన్యంపై కఠిన క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. అభివృద్ధి పేరుతో పల్లె ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సదరు కెమికల్ కంపెనీపై జిల్లా యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి

## నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఆరు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిల పంపిణీ

**పటాన్చెరు (వుదయం):**



ఆపద కాలంలో మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బీరంగూడ ఎన్ఎస్ఎల్ కాలనీకి చెందిన పుష్పలత, ప్రగ్య శ్రీ తల్లి కూతుర్లు. ప్రగ్యశ్రీ గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతుంది. కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. శస్త్ర చికిత్స తదనంతర ఖర్చుల నిమిత్తం మంజూరైన ఆరు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిని సోమవారం సాయంత్రం వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్ఓసి లతోపాటు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నమని తెలిపారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మిస్టరీగా మారిన ఆన్‌లైన్ సెంటర్ నిర్వాహకుడి అదృశ్యం

- గాలింపు చేపట్టిన పోలీసులు

**వట్‌పల్లి, జూలై 13 (వు దయం ప్రతినిధి):**



వట్‌పల్లి గ్రామంలో ఆన్‌లైన్ సెంటర్ నిర్వహిస్తున్న పట్టోల్ల వైద్యనాథ్ (42) అదృశ్యం ఇప్పుడు స్థానికంగా సంచలనంగా మారింది. జూలై 8వ తేదీన ఇంటి నుంచి బయలుదేరిన ఆయన తిరిగి రాకపోవడంతో, కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు.

**సంఘటన వివరాలు**

రేగోడు మండలం ప్యారారం గ్రామానికి చెందిన వైద్యనాథ్, గత మూడు సంవత్సరాలుగా కుటుంబంతో కలిసి వట్‌పల్లిలో అద్దె ఇంట్లో నివసిస్తున్నారు. స్థానికంగా 'సాయి సర్వీస్ ఆన్‌లైన్ సెంటర్' నిర్వహిస్తూ జీవనోపాధి పొందుతున్నారు. జూలై 8న ఉదయం 10 గంటల సమయంలో తన సెంటర్‌కు వెళ్తున్నానని చెప్పి బయలుదేరిన ఆయన, దారిలో తన వద్ద పనిచేసే ఉద్యోగితో మాట్లాడారు. ఆ తర్వాత ఆయన ఎక్కడికి వెళ్లారో తెలియరాలేదు. ఆయన సెల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ కావడంతో, కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. బంధువులు, స్నేహితులు మరియు తెలిసిన ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో భార్య పవిత్ర వట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

**ప్రజలకు విజ్ఞప్తి**

వైద్యనాథ్ ఎక్కడున్నా లేదా ఎవరికైనా ఆయన ఆచూకీ తెలిసినా తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.కాగా ఇ నంబర్లుకు సంప్రదించాలని 8712656755 వట్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై: 8712656723 పోలీసులు పేర్కొన్నారు

# పెద్దపల్లి జడ్పీ సీఈఓపై కలెక్టర్‌కు ఫిర్యాదు

*సొంత జిల్లా నుంచే రాకపోకలు సాగిస్తున్న సీఈఓ నరేందర్*
*నిబంధనలకు విరుద్ధంగా హెచ్ఆర్ఏ పొందుతున్నట్లు ఆరోపణలు*
*నిధుల రికవరీ, క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్*

పెద్దపల్లి ,జులై 13 (వుదయం ప్రతినిధి) పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్ (జెడ్పీ) కార్యాలయ సీఈఓ కె. నరేందర్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా హెడ్‌క్వార్టర్స్‌లో నివసించడం లేదని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుదారు సముద్రాల రమేష్ తెలిపిన వివరాల ప్రకారం, సీఈఓ కె. నరేందర్ జూలై 2023లో పెద్దపల్లి జిల్లాకు బదిలీపై వచ్చారని, అప్పటి నుంచి జిల్లా ప్రధాన కార్యాలయ పరిధిలో నివసించకుండా మంచిర్యాల జిల్లాలోని తన స్వగృహం నుంచి ప్రతిరోజూ రాకపోకలు సాగిస్తూ విధులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ ప్రధాన కార్యాలయం (హెడ్‌క్వార్టర్స్) పరిధిలోనే నివసిస్తూ విధులు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్/తెలంగాణ సివిల్ సర్వీసెస్ రూల్స్ లోని సంబంధిత నిబంధనలు, అలాగే జీవో నెంబర్ 20, ఫైనాన్స్ ఉ ప్లానింగ్ డిపార్ట్మెంట్ , తేదీ: 08-02-2001లో పేర్కొన్న నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. హెడ్‌క్వార్టర్స్‌లో నివసించని ఉద్యోగికి ఇంటి అద్దె భత్యం పొందే అర్హత ఉండదని పేర్కొంటూ, గత మూడు సంవత్సరాలుగా పొందిన హెచ్ఆర్ఏ మొత్తాన్ని రికవరీ చేయాలని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఫిర్యాదుదారు కోరారు.

# జూలై 17 న జాబ్ మేళా నిర్వహణ

**-జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్**



పెద్దపల్లి, జూలై - 13 (వుదయం ప్రతినిధి) జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్ బ్రాడ్‌బ్యాండ్ (ూఅతీవశ్రీ శర్‌తీవఝఎ దీతీశీఝaఎఖఅa) కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు జూలై 17న శుక్రవారం జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.?ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్ బ్రాడ్‌బ్యాండ్ సంస్థలో మొత్తం 54 ఉద్యోగాలు ఖాళీగా ఉ న్నాయని, ఇందులో ఇంజనీర్లు 23 ఖాళీలు, వైర్‌మెన్లు 23 ఖాళీలు, సేల్స్ ఎగ్జిక్యూటివ్ 8 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల ప్రాంతాల్లో ఉ ంటాయని, ఇంజనీర్ ఉద్యోగాలకు డిగ్రీ ,డిప్లమా, డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన అభ్యర్థులు అర్హులని, వైర్ మెన్ ఉద్యోగాలకు 10వ తరగతి, డ్రైవింగ్ లైసెన్స్, కలిగిన అభ్యర్థులు అర్హులని సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాల కొరకు డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులు 18 సంవత్సరాల నుండి 34 సంవత్సరాల వయసు గల యువతి, యువకులు అభ్యర్థులు అని ఆసక్తి గల అభ్యర్థులు జూలై 17న ఉదయం 11 గంటలకు అప్‌డేట్ చేసిన సివి/రెజ్యూమ్, విద్యార్హత పత్రాల జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు జిరాక్స్, అనుభవ ధృవీకరణ పత్రం (ఉంటే) తీసుకుని సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం మొదటి అంతస్తులోని రూమ్ నెం. 233కు వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9908674056, 8985336947, 8121262441 నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మెట్‌పల్లి పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం...

**తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు**



మెట్ పల్లి జులై 13 (వుదయం విలేకరి) తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మెట్‌పల్లి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి తో కలిసి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా 13, 14వ వార్డుల్లో సుమారు 500 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు ఈ రహదారి 13, 14, 15, 1, 23 వార్డులకు చెందిన ప్రజలకు అత్యంత కీలకమైనది ముఖ్యంగా తొమ్మిది కుల సంఘాలకు చెందిన అంత్యక్రియల ఊరేగింపులు ఈ మార్గం ద్వారానే సాగుతుండటంతో గత 20 సంవత్సరాలుగా ఈ రోడ్డు నిర్మాణం కోసం స్థానికులు ఎదురుచూస్తున్నారు ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యకు పరిష్కారం చూపుతూ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు అదేవిధంగా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కల్పించేందుకు 1వ వార్డులోని బంగారు పెద్దమ్మ తల్లి దేవాలయం 2వ వార్డులోని హనుమాన్ దేవాలయం 3, 4వ వార్డుల్లోని పోచమ్మ తల్లి దేవాలయం 5వ వార్డులోని ఆరపేట శివాలయం 10వ వార్డులోని ఎమ్మార్వో కార్యాలయం 11వ వార్డులోని చిలుకల చిన్నమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేయనున్న మినీ వాటర్ ట్యాంకుల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు అలాగే 1వ వార్డులో ఐమాక్స్ లైటింగ్‌ను కూడా ప్రారంభించారు అనంతరం 12వ వార్డులోని అర్బన్ కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా అమృత్ 2.0 పథకం కింద సుమారు 100 తాగునీటి నల్లా కనెక్షన్లను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ మెట్‌పల్లి పట్టణంలో ప్రజలకు అవసరమైన రహదారులు మినీ వాటర్ ట్యాంకులు తాగునీటి సౌకర్యాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ మున్సిపల్ కమిషనర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్లు కో-ఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు అధికారులు ఆయా వార్డుల ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనం అందరు జర్నలిస్టులకే చెందాలి

**- అన్ని జర్నలిస్టు సంఘాల సభ్యులకు సమాన అవకాశాలు కల్పించాలి.**
**- ఆర్డీవో, ఎంపీడీవోలకు టీయూడబ్ల్యూజే హెచ్-143 వినతి.**

వేములవాడ, జూలై 13 వుదయం ప్రతినిధిః : వేములవాడ పట్టణంలో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో, ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనం ఏ ఒక్క సంఘానికి పరిమితం కాకుండా వేములవాడ ప్రాంతంలోని జర్నలిస్టులందరి ప్రయోజనార్థం ఏర్పాటు చేయబడిందని, అందువల్ల అన్ని జర్నలిస్టు సంఘాల సభ్యులకు సమాన అవకాశాలు కల్పిస్తూ భవనాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే హెచ్-143 వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలి ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో కుమారి, ఎంపీడీవో బింగి కీర్తన లకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తిగా ఉన్న ప్రెస్ క్లబ్ భవనం వేములవాడ ప్రాంతంలోని జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన కార్యక్రమాలు, సమావేశాల నిర్వహణ కోసం నిర్మించబడిందని తెలిపారు. కాబట్టి ఏ ఒక్క సంఘానికో లేదా కొంతమంది వ్యక్తులకో పరిమితం చేయకుండా, అన్ని జర్నలిస్టు సంఘాల సభ్యులు సమాన హక్కులతో భవనాన్ని వినియోగించుకునే విధంగా స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని కోరారు. అనంతరం వినతిపత్రాన్ని స్వీకరించిన ఆర్డీవో కుమారి, ఎంపీడీవో కీర్తన ఈ అంశంపై సమగ్ర విచారణ నిర్వహించి, ప్రభుత్వ నిబంధనలు, రికార్డులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు జితేందర్ రావు,ఉపాధ్యక్షులు సిహెచ్ దేవరాజు, విష్ణు,ఫహాద్ పాషా లు ఉన్నారు.

# అభివృద్ధి పనులకు భూమి పూజ...

- **మున్సిపల్ చైర్ పర్సన్ తిరుపతి వసంత గంగాధర్**
- **25 వ వార్డు కౌన్సిలర్ కలాల రాధ సాయిచంద్**



కోరుట్ల జులై 13 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని 25వ వార్డులో పలు అభివృద్ధి పనులకు సోమవారం స్థానిక వార్డు కౌన్సిలర్ కలాల రాధ సాయిచంద్ లతో కలిసి భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ఈ సందర్భంగా 6 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో చేపట్టనున్న అంతర్గత రహదారి డ్రైనేజీ నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి పనులను స్థానిక వార్డు కౌన్సిలర్ తో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ప్రారంభించారు

అలాగే ఇటీవల ఏర్పాటు చేసిన బోరు బావిని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కలాల రాధ సాయిచంద్ డిఈ అరుణ్ కుమార్ వార్డు ప్రజలు మహిళ తదితరులు పాల్గొన్నారు

# రేపు సుల్తానాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం పాట

పెద్దపల్లి జులై 13 (వుదయం ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలకు తేదీ: 14.07.2026 (మంగళవారం) ఉ దయం 10:00 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు సుల్తానాబాద్ ఎక్సైజ్ సీఐ శ్రీ గురునాథ్ రాథోడ్ తెలిపారు. ఈ వేలం పాటను గౌరవ జిల్లా ప్రొహిబిషన్ ఉ ఎక్సైజ్ అధికారి (ఇూజుూ), పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనదలిచిన వారు తమ ఆధార్ కార్డు జిరాక్స్ వెంట తీసుకురావాలని, అలాగే తాము బిడ్ చేయదలిచిన వాహనం విలువలో 50% ఈఎండీ (జువీఠ) మొత్తాన్ని ముందుగా డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు. ఆసక్తి గల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సుల్తానాబాద్ ఎక్సైజ్ అధికారులు కోరారు.

# గాయత్రి డిగ్రీ ఉ పీజీ కళాశాలలో రోడ్డు భద్రత నియమ నిబంధనలపై అవగాహన సదస్సు






పెద్దపల్లి , జులై 13 (వుదయం ప్రతినిధి) సోమవారం రోజున గాయత్రి డిగ్రీ ఉ పీజీ కళాశాలలో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ గారు విద్యార్థులకు రోడ్డు భద్రత నియమ నిబంధనలపై అవగాహన కల్పించడం జరిగింది. దీనిలో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి టూ వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ కచ్చితంగా ధరించాలని, డ్రైవింగ్ లైసెన్సు, వాహన పత్రాలు, ఇన్సూరెన్స్ పత్రాలు రోడ్డు టాక్స్ పత్రాలు తప్పనిసరి అని మద్యం సేవించి సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, ట్రిపుల్ రైడ్ చేయకూడదని అతివేగంగా డ్రైవింగ్ చేయకూడదని ముందు వెళ్తున్న వాహనాలను ఓవర్ టేక్ చేయకూడదని, ఎడమవైపున ప్రయాణం చేయాలని జీబ్రా క్రాసింగ్, స్కూల్ జోన్లలో మరియు ట్రాఫిక్ అధికంగా ఉన్న ప్రాంతాలలో పాదాచారులను గమనిస్తూ ప్రయాణం చేయాలని, అదే విధంగా ట్రాఫిక్ సిగ్నల్స్ జంప్ చేయకూడదని సూచించారు.

అమ్మాయిలను ఉద్దేశించి మొబైల్ ఫోన్లలో తెలియని వారితో చాటింగ్ చేయడం ఫొటోస్ సెండ్ చేయడం అలాంటివి చేయకూడదని తెలియని నెంబర్ల నుంచి ఫోన్ కాల్స్ లేదా మెసేజ్ వచ్చినా కూడా షి టీమ్ కి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే.రవీందర్ మరియు లెక్చరర్స్ పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని సన్మానించిన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య



వేములవాడ, జూలై 13 వుదయం ప్రతినిధి : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) హెచ్-143 వేములవాడ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు కొండ దేవయ్యను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్నూరు కాపు సత్రం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొండ దేవయ్య ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీతో పాటు నూతన కార్యవర్గ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టుల సేవలు సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. ప్రజలకు వాస్తవాలను చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని, వేములవాడ ప్రెస్‌క్లబ్ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి గౌరవ పరిరక్షణకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ సయ్యద్ రసూల్, ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు కొత్వాల్ శ్రీనివాస్, జిల్లా సంయుక్త కార్యదర్శి కముటాల విజయ్, ప్రెస్ క్లబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జింక శ్రీధర్, దెబ్బేటి ప్రవీణ్, శ్రీరామోజు వేణు, సంటి రాజేందర్,షబ్బీర్ నవీన్, ఆసీమ్,లు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

**అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.**
**టిడబ్ల్యూజేఎఫ్ (ుఔజీఖీ) రాష్ట్ర కార్యదర్శి పైడాకుల బిక్షపతి.**



పెద్దపల్లి, జులై 13 (వుదయం ప్రతినిధి) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టుల దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించుట కొరకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పై సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు వినతి పత్రం అందజేశారు. అంతకు ముందు కలెక్టర్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద ఫ్లకారులతో ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పైడాకుల బిక్షపతి మాట్లాడారు. జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల అభివృద్ధి, సంక్ష?మం కోసం కృషిచేస్తున్నారు. ఎండనక, వాననక విధుల్లో ఉంటున్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ ప్రాణాలకు తెగించి పోరాడారు. ఉద్యమం సందర్భంగా, ఆ తరువాత కూడా ఎంతోమంది చనిపోయారు. పరిస్థితులు మారుతున్నాయి. ప్రభుత్వాల విధానాలు మారిపోతున్నాయి. కానీ, జర్నలిస్టుల బతుకుల్లో మాత్రం ఎలాంటి అభివృద్ధి కనిపించడం లేదు. ఉన్న రెండు వర్కింగ్ జర్నలిస్టు చట్టాలను యూనియన్ గవర్నమెంట్ కోడ్‌ల కింద మార్చేసి హక్కులను కాలరాసింది. కార్మిక చట్టాలను తుంగలో తొక్కింది. అటు యూనియన్ ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అభివృద్ధి, సంక్ష?మ పథకాలను జర్నలిస్టులకు అందడం లేదు. చివరకు వృత్తి నిర్వహణకు కావాల్సిన అక్రిడిటేషన్ కార్డులు సైతం సకాలంలో ఇవ్వడం లేదు. అనేక ఉద్యమాల ఫలితంగా గత రెండు నెలల నుంచి అక్రిడిటేషన్ కార్డులు జారీచేస్తున్నారు. అర్హులైన వారందరికి ఇవ్వాలనేది తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ప్రధాన ఉ ద్దేశం. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీల్లో ఒక యూనియన్ వారికే అవకాశం ఇవ్వడం మూలంగా అన్యాయం జరుగుతున్నది. వెంటనే లోపాలను సవరించాలని డిమాండ్ చేస్తున్నాం. అలాగే ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ప్రైవేటు కార్పొరేటు ఆసుపత్రుల్లో చికిత్స అందించే విధంగా హెల్త్‌కార్డులిచ్చి ఆదుకోవాలని అన్నారు. గత 40 ఏండ్లుగా ఉమ్మడి రాష్ట్రంతోపాటు తెలంగాణలోనూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని త్వరితగతిన అమలుచేయాలి. జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ఆర్టీసీ బస్సు పాసులు ఇవ్వాలి. కరోనాకు ముందు జర్నలిస్టుల రైల్వే పాసులను పునరుద్ధరించేలా మోడీ సర్కార్‌పై ఒత్తిడి తేవాలి. ఈ సమస్యలను వెంటనే స్పందించి సానుకూలంగా పరిష్కరించాలని కోరారు. -ప్రైవేట్ పాఠశాలలో జర్నలిస్టుల పిల్లలందరికీ ఉచిత విద్యను అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జంగాపల్లి సాగర్, షాబీర్ పాషా, పూసాల రవి, గౌడ సతీష్ కుమార్, సంపత్ కుమార్, సొత్కు రమేష్ నల్లూరి లింగన్న, శంకరయ్య, నరేష్ టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు ఉన్నారు.

# గ్రీవెన్స్ డేలో ప్రజా ఫిర్యాదులను పరిశీలన

**జిల్లా సుపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**



జగిత్యాల జులై 13 (వుదయం ప్రతినిధి) జిల్లా ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం బాధితుల సమస్యలను నేరుగా తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించడం లక్ష్యంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా తేది 13 7 2026 సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా సుపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 15 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను ఎస్పీ కి నేరుగా వివరించారు ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను జిల్లా ఎస్పీ తెలుసుకొని సంబంధిత పత్రాలను పరిశీలించి ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా పారదర్శకంగా విచారించి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు చట్ట పరిధిలో పరిష్కరించ గల సమస్యలను ఆలస్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని విచారణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు జిల్లా పోలీసు శాఖ ప్రజలకు పారదర్శకమైన జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించేందుకు కట్టుబడి ఉందని ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తోందని ఎస్పీ తెలిపారు

# ఎండోమెంట్ ధార్మిక సెల్ కన్వీనర్ గా మాడవేణి నరేష్ నియామకం



కోరుట్ల జులై 13 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ ధార్మిక సెల్ స్టేట్ కన్వీనర్ అనవద్దుల సూర్య ప్రకాష్ స్టేట్ కో కన్వీనర్ నిరంజన్ దేశాయ్ స్టేట్ జాయింట్ కన్వీనర్ భోగ రవికుమార్ జగిత్యాల జిల్లా కన్వీనర్ మాడవేణి నరేష్ లు సోమవారం భాగ్యనగరంలోని ఎండోమెంట్ సెల్ కార్యాలయంలో అధికారికంగా మాడ వెరీ నరేష్ కి జిల్లా కన్వీనర్ పత్రాన్ని జగిత్యాల జిల్లా కో కన్వీనర్ కలకోటి రాజేష్ లకు ఎండోమెంట్ రాష్ట్ర కన్వీనర్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండోమెంట్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# 6 రోజులు కూనారం రోడ్ రైల్వేగేటు మూసివేత

**ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్ళాలి**
**దక్షిణ మధ్య రైల్వే అధికారులు స్పష్టం..**

పెద్దపల్లి,జులై 13 (వుదయం ప్రతినిధి) పెద్దపల్లి రైల్వే యార్డు సమీపంలోని లెవల్ క్రాసింగ్ నెం.39 వద్ద అత్యవసర ట్రాక్ మరమ్మతుల పనుల కారణంగా పెద్దపల్లి--కూనారం రైల్వే గేటును ఈ నెల 14వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 19వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు మూసివేయనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు.

ఈ సమయంలో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను నియోగించాలని సూచించారు. ట్రాక్ మరమ్మతుల పనుల కారణంగా తాత్కాలికంగా రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, ప్రజలు సహకరించాలని కోరారు. మరమ్మతుల పనుల వల్ల ప్రజలకు కలిగే అసౌకర్యానికి రైల్వే శాఖ విచారం వ్యక్తం చేస్తూ, వాహనదారులు, ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించి సహకరించాలని దక్షిణ మధ్య రైల్వే అధికారులు విజ్ఞప్తి చేశారు.

# చక్కని ఆరోగ్యం

## పనీర్‌తో ప్రయోజనం

మనం వాడే ప్రతీ ఆహార పదార్థానికీ రకరకాల ఆరోగ్య ప్రయోజనాలుంటాయి. వాటిలో భారతీయులు ఎక్కువగా వాడేది పనీర్. ఎంతో టేస్టీగా ఉండే పనీరుతో ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయో తెలుసుకుందాం. ఇది గుండెకు ఎంతో మంచిది, రక్తంలోని షుగర్ లెవెల్స్‌ని కంట్రోల్ చేస్తుంది. ఉండే మెగ్నీషియం క్యాటలిస్టులా పనిచేస్తుంది, జీవ రసాయనిక చర్యల్ని ప్రోత్సహిస్తుంది. పన్నీర్‌లో ఉండే జింక్ రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికీ, జీర్ణక్రియకు, షుగర్‌ని కంట్రోల్ చెయ్యడానికీ, టెన్షన్లను తట్టుకోవడానికీ ఉపయోగపడుతుంది. ఇది ఎముకలకు బలాన్ని ఇస్తుంది. మనకు రోజూ అవసరమయ్యే కాల్షియం దీని ద్వారా



లభిస్తుంది. ఇది పిల్లలు, పెద్దల్లో ఎముకలు పటిష్టంగా ఉండేలా చేస్తుంది. గర్భవతులు అత్యుత్తమైన ఆహారం పన్నీరు.పనీర్‌లో ఎక్కువగా ఉండే ప్రోటీన్‌లు శాఖాహారులకు శక్తినిస్తాయి. ఇందులో ఫాస్ఫరస్, ఫాస్ఫేట్‌లు జీర్ణక్రియను మెరుగుపరచి మలబద్ధకాన్ని తగ్గిస్తాయి. క్షణాల్లో శక్తిని ఉత్పత్తి చేసి, వాటిని వెలికి తీయడానికి సహాయపడతాయి. పనీర్ ఎక్కువగా ఉండే వే ప్రోటీన్.. ఎంతో ఆరోగ్యవంతమైనది. ప్లేయర్లు, ఎక్సర్‌సైజ్‌లు చేసేవారికి ఇది మేలు చేస్తుంది. ఇది చాలా నెమ్మదిగా జీర్ణం అవుతూ, నెమ్మదిగా శక్తిని ఇస్తుంది. అందువల్ల అథ్లెటిక్స్, బాడీ బిల్డర్‌లు, స్ప్రింటర్‌లు, ఆటలు ఆడే వారికి ఇది ఎంతో మేలైన ప్రోటీన్. రేచీకటిని నిరోధిస్తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఆకలి లేకపోవడాన్ని నిరోధిస్తుంది. అలాగే ప్రొస్టేట్ రుగ్మతలను పోగొట్టి, వివిధ రకాల అంటువ్యాధులకు విరుద్ధంగా పోరాడుతుంది. సెలీనియం ఎక్కువగా ఉండే వంటల్లో వేసుకొని తినడం వల్ల మన శరీరంలోకి విష వ్యర్థాలు రాకుండా ఉంటాయి. అలాగే రకరకాల వ్యాధుల నుంచి తప్పించుకోవచ్చు.

## తక్కువ సమయంలో ఎక్కువ కేలరీలు

రోజూ వాకింగ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గడమే కాకుండా నిద్ర మెరుగుపడి మనసును తాజాగా ఉంచుతుంది. అందుకే మంచి ఆరోగ్యానికి వాకింగ్ చాలా అవసరమని చెబుతారు. అంతేకాకుండా, ప్రతిరోజూ వాకింగ్ చేయడం వల్ల బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. కాబట్టి ప్రతిరోజూ కొంత సమయం వాకింగ్‌కు సమయం కేటాయించడం చాలా ముఖ్యం. అందరికీ సులభమైన వ్యాయామం ఏదైనా ఉందంటే అది వాకింగ్. కానీ తక్కువ టైంలో మనం ఎక్కువ కేలరీలు బర్న్ చేయాలంటే ఎలానో చాలా మందికి తెలియదు. కానీ ఇది చాలా సులభం, అదెలాగంటే మీరు నడిచే నడకలో కొన్ని మార్పులు చేయడం ద్వారా ఈజీగా తక్కువ టైంలో ఎక్కవ కేలరీస్ బర్న్ చేయొచ్చు. ఉదాహరణకు నడక వేగాన్ని పెంచడం ద్వారా ఎక్కువ కేలరీస్ బర్న్ చేయవచ్చు. ఇది మీ గుండె ఆరోగ్యానికి కూడా మంచిది.వేగంగా నడిచినప్పుడు, హార్ట్‌బీట్ పెరుగుతుంది. అలాగే కండరాలు మరింత కష్టపడి పనిచేస్తాయి. ఇది ఒక మోస్తరు వ్యాయామంలా అనిపించినప్పటికీ, ఇది ఎక్కువ కేలరీలను బర్న్ చేస్తుంది.వంపుతిరిగిన ప్రదేశాలలో నడవడం వల్ల కండరాలపై ఎక్కువ ఒత్తిడి పడుతుంది. కొండలపై, మెట్లపై లేదా ట్రెడ్‌మిల్‌పై లేదా వంపుతిరిగిన ప్రదేశాలపై నడిచినప్పుడు కోర్, గ్లూట్స్, హామ్ స్ట్రింగ్స్‌పై ఎక్కువగా ప్రభావం పడుతుంది. ఇది ఎక్కువ కేలరీలను బర్న్ చేయ



డానికి, కండరాల బలాన్ని పెంచడానికి సహాయపడుతుంది. పవర్ వాకింగ్ అంటే శక్తివంతమైన అడుగులు వేయడం.మోచేతులను 90-డిగ్రీల కోణంలో ఊపుతూ నడవడం, ఇలా నడవడం ద్వారా హార్ట్‌బీట్ పెరుగుతుంది. అలాగే శరీర కండరాలను సక్రియం చేస్తుంది, ఇది కూడా ఎక్కువ కేలరీలను బర్న్ చేయడానికి సహాయపడుతుంది. ఇంటర్వెల్ వాకింగ్ అంటే ఒక నిమిషం వేగంగా నడవండి, ఆపై రెండు నిమిషాలు నెమ్మదిగా నడవండి. ఇంటర్వెల్ వాకింగ్ వల్ల హృదయ ఆరోగ్యం మెరుగుపడుతుంది, తక్కువ సమయంలో ఎక్కువ కేలరీలు బర్న్ అవుతాయి. వాకింగ్ చేసేప్పుడు చేతిలో తేలికైన ఏదైనా వస్తువులను పట్టుకోండి. మీ చేతిలో ఉండే ఈ అదనపు బరువు కేలరీల బర్నింగ్‌ను పెంచుతుంది. అయితే ముఖ్యమైన విషయం ఏమిటంటే కండరాలను అతిగా శ్రమించకుండా ఉండటానికి తేలికపాటి బరువులతో ప్రారంభించడం ముఖ్యం..


## ఈ విత్తనాలు బోలెడంతా లాభాలు



పుచ్చకాయ గింజల్లో ఉండే మెగ్నీషియం, మంచి కొవ్వులు ఒమేగా-3, ఒమేగా-6 గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. పుచ్చకాయ గింజల్లోని యాంటీ-ఆక్సిడెంట్లు, కొవ్వు ఆమ్లాలు చర్మాన్ని మెరిసేలా చేయడంలో సహాయపడతాయి. పుచ్చకాయ గింజల్లో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. పుచ్చకాయ గింజలలో ఉండే మెగ్నీషియం, ప్రోటీన్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. పుచ్చకాయ గింజలు శక్తిని పెంచుతాయి. ఇవి రోజంతా మిమ్మల్ని చురుకుగా ఉంచడంలో సహాయపడతాయి. వీటిలో ఉండే జింక్, మెగ్నీషియం శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడతాయి. బలమైన రోగనిరోధక శక్తి శరీరాన్ని అనేక ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. పుచ్చకాయ గింజల్లో కేలరీలు చాలా తక్కువ. బరువు తగ్గడానికి చాలా సహాయపడుతుంది. మరోవైపు, శరీరానికి అవసరమైన రాగి, జింక్, పొటాషియం, మెగ్నీషియం , ఐరన్ వంటి ఖనిజాలు , పోషకాలు ఉన్నాయి. దీంతో శరీరంలో రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. పుచ్చకాయ గింజల్లోఅధిక స్థాయి మెగ్నీషియం ఉంటుంది. ఇది అధిక రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడబడుతుంది. ఇందులో ఉండే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, ప్రోటీన్, జింక్, ఫోలేట్, పొటాషియం, రాగి సహజ మల్టీవిటమిన్‌గా పనిచేస్తాయి.

## తస్మాత్ జాగ్రత్త..!

చాలా మంది జలుబును కొన్ని రోజుల్లో తగ్గిపోయే తేలికపాటి, హానిచేయని అనారోగ్యంగా భావిస్తారు. అయితే, జలుబు లేదా ఫ్లూ వంటి సాధారణ వైరల్ ఇన్ఫెక్షన్ కూడా కొన్నిసార్లు మీ గుండెపై తీవ్రమైన ఒత్తిడిని కలిగిస్తుందని, ఒక్కోసారి అది గుండెపోటుకు కూడా దారితీయవచ్చని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మారుతున్న వాతావరణంతో వైరల్ ఇన్ఫెక్షన్ల కేసులు పెరుగుతున్నందున, మీ శరీరం ముఖ్యంగా మీ గుండె అనారోగ్య సమయంలో ఎలా స్పందిస్తుందో అర్థం చేసుకోవడం తప్పనిసరి. జలుబు మీ గుండె ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో, సురక్షితంగా ఉండటానికి మీరు ఏలాంటి జాగ్రత్తలు తీసుకోవచ్చో తెలుసుకుందాం. జలుబు గుండెను ఎలా ప్రభావితం చేస్తుంది?: సాధారణ జలుబు మీ శరీరంలోకి ప్రవేశించి మీ శ్వాసనాళంలో వాపును కలిగించే వైరస్‌ల వల్ల వస్తుంది. జలుబు రోగనిరోధక వ్యవస్థ సంక్రమణతో పోరాడటానికి రసాయనాలను విడుదల చేస్తుంది. అయితే, ఇది మీ గొంతు లేదా ఊపిరితిత్తులకే పరిమితం కాదు. ఇది మీ రక్త నాళాలు, గుండెను కూడా ప్రభావితం చేస్తుంది. వాపు వల్ల ధమనులు ఇరుకుగా మారతాయి. దీనివల్ల రక్తం ప్రవహించడం కష్టమవుతుంది. ఇప్పటికే ధమనులలోని ప్లాక్‌లు పేరుకుపోవడం లేదా ధమనులు బలహీనపడటం, ఇది అడ్డంకుల ప్రమాదాన్ని పెంచుతుంది. ఇది గుండెపోటుకు దారితీస్తుంది. శ్వాసకోశ ఇన్ఫెక్షన్ వచ్చిన వారంలోనే, గుండెపోటు ప్రమాదం దాదాపు ఆరు రెట్లు పెరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా ఇప్పటికే గుండె సమస్యలు ఉన్నవారిలో ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది.శీతాకాలంలో ప్రమాదం ఎందుకు ఎక్కువగా ఉంటుంది?:శీతాకాలం జలుబు, గుండె సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. చల్లని ఉష్ణోగ్రతలు రక్త నాళాలను సంకోచిస్తాయి. రక్తపోటును పెంచుతాయి. గుండెను మరింత కష్టపడి పనిచేసేలా చేస్తుంది. వైరల్ ఇన్ఫెక్షన్లు, అదనపు వాపు, ఒత్తిడితో పాటు ముఖ్యంగా అధిక రక్తపోటు, మధుమేహం, ఊబకాయం లేదా అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారిలో గుండెపై ఎక్కువ ఒత్తిడిని కలిగిస్తాయి. చల్లని వాతావరణం వల్ల ప్రజలు ఇంటి లోపలే ఉండి తక్కువ వ్యాయామం చేస్తారు. దీనివల్ల గుండె పనితీరు మరింత తగ్గుతుంది. ధూమపానం లేదా సరైన ఆహారం తీసుకోకపోవడం కూడా ఈ పరిస్థితిని మరింత దిగజార్చుతుంది.ముందుగా తెలుసుకోవాల్సిన లక్షణాలు: చాలా మంది గుండెపోటు లక్షణాలను జలుబు వల్ల కలిగే బలహీనత లేదా అలసటగా అనుకుంటారు. కానీ, కొన్ని హెచ్చరిక సంకేతాలను ఎప్పుడూ విస్మరించకూడదు. మీరు ఈ లక్షణాలను అనుభవిస్తే జాగ్రత్తగా ఉండండి. వాటిలో నిరంతర ఛాతీ నొప్పి, ఒత్తిడి, తేలికపాటి శ్రమకు కూడా శ్వాస ఆడకపోవడం, ఆకస్మిక అలసట లేదా తలతిరగడం, చేతులు, మెడ లేదా దవడ వరకు ప్రసరించే నొప్పి, సక్రమంగా లేని హృదయ స్పందన, గుండె దడ వంటివి ఉన్నాయి. జలుబు లేదా ఫ్లూ సమయంలో లేదా తర్వాత ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.ఎవరికి ఎక్కువ ప్రమాదం ఉంటుంది?:ఎవరైనా దీని బారిన పడవచ్చు, అయితే, 40 ఏళ్లు పైబడిన వ్యక్తులు, మధుమేహం, అధిక రక్తపోటు లేదా కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు, కుటుంబపరంగా గుండె జబ్బుల చరిత్ర ఉన్నవారు, ధూమపానం చేసేవారు, నిశ్చల జీవనశైలి ఉన్నవారు, ఫ్లూ లేదా -19 వంటి వైరల్ ఇన్ఫెక్షన్ నుండి కోలుకుంటున్న వ్యక్తులు, తేలికపాటి ఇన్ఫెక్షన్ కూడా గుండెపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. క్రమం తప్పకుండా టెస్ట్‌లు చేసుకోవడం, సకాలంలో చికిత్స అవసరం.జలుబు, ఫ్లూ కాలంలో మీ గుండెను ఎలా కాపాడుకోవాలి?:మీ రోగనిరోధక శక్తిని పెంచుకోండి: సిట్రస్ పండ్లు, ఆమ్లా, అల్లం, వెల్లుల్లి, పసుపు వంటి విటమిన్లు అధికంగా ఉండే ఆహారాలను తినండి. ఇవి సహజంగా మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి.హైడ్రేటెడ్ గా ఉండండి: మీ శరీరం నుండి విషాన్ని బయటకు పంపడానికి గోరువెచ్చని నీరు, హెర్బల్ టీ తాగండి.తగినంత విశ్రాంతి తీసుకోండి: అలసటను నిర్లక్ష్యం చేయకండి. కఠినమైన, అధిక శ్రమతో కూడి పనులు చేసే ముందు మీ శరీరం పూర్తిగా కోలుకునేలా చేయండి.ఎక్కువ చలిలో ఉండకూడదు: శీతాకాలంలో మిమ్మల్ని వెచ్చగా ఉంచుకోండి. గుండెపై ఒత్తిడి తెచ్చే ఆకస్మిక ఉష్ణోగ్రత మార్పులను నివారించండి.ఉప్పు, కొవ్వు పదార్థాలు తీసుకోవడం తగ్గించాలి: అధిక సోడియం, అనారోగ్యకరమైన కొవ్వులు రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. ఇది గుండెపై ఒత్తిడిని పెంచుతుంది.తగినంత వ్యాయామం చేయండి: చలికాలంలో కూడా తప్పనిసరిగా వాకింగ్, యోగా వంటి తేలికపాటి వ్యాయమాలు చేయటం అలవాటు చేసుకోండి.లక్షణాలను విస్మరించవద్దు: జలుబు తర్వాత ఛాతీలో అసౌకర్యం లేదా అసాధారణ అలసట కొనసాగితే, ఆలస్యం చేయకుండా వైద్యుడిని



సంప్రదిం చండి. వైరల్ ఇన్ఫెక్షన్లు కొన్నిసార్లు మయోకార్డిటిస్ (గుండె కండరాల వాపు) కు దారితీయవచ్చు. దీనికి చికిత్స చేయకపోతే ప్రాణాంతకం కావచ్చు. కాబట్టి, ఎప్పుడూ సొంత వైద్యం కాకుండా నిపుణులను సంప్రదించటం ఉత్తమం.

## రాత్రి పడుకునే ముందే..

అశ్వగంధ పాలు తాగితే అద్భుతమైన ఆరోగ్యం ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. అశ్వగంధను అడాప్టోజెన్‌గా పరిగణిస్తారు. ఇది శరీరం ఒత్తిడిని ఎదుర్కోవడానికి సహాయపడుతుంది. పాలతో కలిపి దీన్ని తీసుకోవడం వల్ల కార్టిసాల్ హార్మోన్ స్థాయిలు నియంత్రించబడతాయి.ఇది మానసిక ప్రశాంతతకు దారితీస్తుంది. ఆందోళన తగ్గుతుంది. నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. మీకు నిద్ర పట్టడంలో ఇబ్బంది ఉంటే అశ్వగంధ పాలు ఒక అద్భుతమైన నివారణగా పనిచేస్తాయి. ఇది మనస్సును ప్రశాంతపరుస్తుంది. గాఢ నిద్రను ప్రోత్సహిస్తుంది. పడుకునే ముందు అశ్వగంధతో ఒక గ్లాసు గోరువెచ్చని పాలు తాగడం వల్ల నిద్రలేమి నుండి ఉపశమనం పొందవచ్చు. మధుమేహ సమస్యల్నీ అశ్వగంధ నిరోధిస్తుంది. ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న పీసీఓడీ, ఇతరత్రా నెలసరి సమస్యలతో బాధపడేవాళ్లకి ఇది ఎంతో మేలు చేస్తుంది. మెనోపాజ్ సమయంలో తలెత్తే అనేక సమస్యలకు ఇది మందులా పనిచేస్తుంది. అలాగే ఎముకలను బలంగా ఉంచడంలో పాలు కీలకపాత్ర పోషిస్తాయి. అందులో అశ్వగంధను తీసుటే ఎముకలు మరింత ధృఢంగా మారుతాయి. అశ్వగంధ, పాలు కలిపి తీసుకోవటం వల్ల బలహీనమైన రోగనిరోధక శక్తి వల్ల లేదా అనారోగ్యం తర్వాత కలిగే అలసటను తగ్గించడానికి ఉత్తమమైన



దిగా పనిచేస్తుంది. నిద్రపోయే ముందు పాలతో అశ్వగంధను తీసుకోవడం వల్ల ఆకలి మెరుగుపడుతుంది. జీర్ణక్రియను ఆరోగ్యంగా ఉంచుతుంది. రాత్రి పడుకునే ముందు అశ్వగంధ పొడిని పాలతో కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. కండరాల అలసటను తగ్గిస్తుంది. శక్తిని పెంచుతుంది. ఆయుర్వేదంలో, అశ్వగంధను వ ష్యం అంటే వీర్యాన్ని పెంచేదిగా పరిగణిస్తారు.

## నారింజ ఉసిరి.. బరువు తగ్గడానికి ఏది బెస్ట్..?

బరువు తగ్గాలని ప్రయత్నించేటప్పుడు, మనం తినే ఆహారంలో చిన్న మార్పులు కూడా చాలా పెద్ద ప్రభావాన్ని చూపిస్తాయి. నారింజ, ఉసిరి రెండూ మన ఆరోగ్యానికి చాలా మంచివి.ఒకటి పుల్లగా, తీయగా ఉంటే, మరొకటి ఘాటుగా ఉంటుంది. అయితే, బరువు తగ్గడానికి ఈ రెండింటిలో ఏది ఉత్తమమైనదో తెలుసుకుందాం. ఈ రెండు పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి, కానీ పోషకాలు ఎక్కువగా ఉంటాయి. ఈ రెండు పండ్ల ప్రత్యేక ప్రయోజనాలను, బరువు తగ్గడానికి ఏది ఉత్తమ ఎంపికో నిశితంగా పరిశీలిద్దాం:నారింజ ప్రయోజనాలునారింజలో విటమిన్ సి చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది జబ్బులు రాకుండా కాపాడుతుంది, బరువు తగ్గేటప్పుడు మీకు శక్తిని ఇస్తుంది. నారింజలో ఉండే కొన్ని పదార్థాలు శరీరంలో వాపును తగ్గిస్తాయి. ఇది ఆరోగ్యకరమైన జీవక్రియ ప్రక్రియకు సహాయపడుతుంది. నారింజలో ఉండే పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటే, శరీరం కేలరీలను సమర్థవంతంగా ఖర్చు చేయగలుగుతుంది. నారింజలో నీరు మరియు ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల కడుపు త్వరగా నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ తినకుండా బరువు అదుపులో ఉంటుంది. ఉసిరి ప్రయోజనాలు ఉసిరిని తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్, చెడు కొవ్వులు తగ్గుతాయి. బరువు తగ్గాలనుకునే వారు కొవ్వు జీవక్రియ మెరుగుపరుచుకోవడానికి ఇది బాగా ఉపయోగపడుతుంది. ఉసిరిలో ఉండే కొన్ని పోషకాలు రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి సహాయపడతాయి. ఇది బరువు తగ్గడానికి చాలా అవసరం. ఉసిరిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచి, శరీరంలోని విష పదార్థాలను తొలగించడానికి సహాయపడుతుంది. దీనివల్ల పొట్ట ఉబ్బరం తగ్గుతుంది. ఉసిరిలో విటమిన్ సి చాలా ఎక్కువగా ఉంటుంది. ఒక్క ఉసిరికాయలో దాదాపు 445%ఎస్ విటమిన్ సి ఉంటుంది. ఇది నారింజ కంటే చాలా రెట్లు ఎక్కువ. ఈ యాంటీఆక్సిడెంట్లు జీవక్రియను వేగవంతం చేస్తాయి.బరువు తగ్గడానికి ఏది బెస్ట్? నారింజ మంచిదే అయినప్పటికీ.. బరువు తగ్గాలనుకునే వారికి ఉసిరి బెస్ట్ అని నిపుణులు చెబుతున్నారు. అధిక విటమిన్ సి: ఉసిరిలో విటమిన్ సి నారింజ కంటే చాలా ఎక్కువ. కొవ్వు షుగర్ నియంత్రణ: ఉసిరి కొవ్వు స్థాయిలను తగ్గించి, రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుతుంది.జీవక్రియను వేగవంతం: జీర్ణక్రియను మెరుగుపరిచి, మీ జీవక్రియను చురుకుగా ఉంచడంలో సహాయపడుతుంది.మీరు నారింజ లేదా ఉసిరి లేదా రెండింటినీ మీ ఆహారంలో చేర్చుకున్నా, ఈ పండ్లు మీ బరువు తగ్గించే ప్రయాణంలో ఆరోగ్యకరమైన, శక్తివంతమైనవిగా పనిచేస్తాయి.



## క్రెడిట్ రిపోర్టుల్లో తప్పులు.. కుప్పకూలుతున్న స్కోర్లు!

**న్యూఢిల్లీ:** దేశీయ క్రెడిట్ కార్డు వినియోగదారులను ఒక వింత సమస్య తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. క్రెడిట్ కార్డు బిల్లులను గడువు తేదీ కంటే ముందే చెల్లించినప్పటికీ.. లేదా అసలు చెల్లింపు గడువే రాకపోయినప్పటికీ.. పలువురు యూజర్ల సిబిల్ (CIBIL) వంటి క్రెడిట్ రిపోర్టులలో 'ఓవర్‌డ్యూ' (బకాయి పడ్డారు) అని చూపిస్తోంది. ఈ సాంకేతిక పొరపాటు కారణంగా తమ క్రెడిట్ స్కోరు ఒకేసారి 50 నుంచి 70 పాయింట్ల మేర పడిపోయిందని బాధితులు సోషల్ మీడియా వేదికగా లబోదిబోమంటున్నారు. తప్పుగా చూపిస్తున్న తమ క్రెడిట్ రిపోర్ట్ స్క్రీన్‌షాట్లను ఎక్స్ (ట్విటర్) వంటి వేదికలపై షేర్ చేస్తూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. క్రెడిట్ స్కోరు అకస్మాత్తుగా పడిపోవడం వల్ల భవిష్యత్తులో హోమ్ లోన్లు, పర్సనల్ లోన్లు లేదా కొత్త క్రెడిట్ కార్డులు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని వారు ఆందోళన చెందుతున్నారు.ప్రస్తుతం అందుతోన్న సమాచారం ప్రకారం.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI) క్రెడిట్ కార్డు వాడుతున్న కస్టమర్ల రిపోర్టులలోనే ఈ విధమైన తప్పులు ఎక్కువగా దొర్లినట్లు తెలుస్తోంది.






## హెచ్‌సీఎల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్
# రూ.3500 కోట్లతో ఎంట్రీ

**న్యూఢిల్లీ:** దేశీయ ప్రముఖ సమాచార సాంకేతిక (ఐటీ) సేవల సంస్థ హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ (HCLTech) ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) మార్కెట్ లక్ష్యంగా భారీ ప్రణాళికను ప్రకటించింది. దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఏఐ ఆధారిత సేవలకు విపరీతమైన డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో.. సుమారు రూ.3,500 కోట్ల భారీ పెట్టుబడులతో సరికొత్త 'ఏఐ డేటా సెంటర్ల'ను నెలకొల్పేందుకు కంపెనీ బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొత్తం 50 మెగావాట్ల సామర్థ్యంతో ఈ అధునాతన డేటా సెంటర్లను నిర్మించనున్నారు. ఈ వ్యూహాత్మక ప్రాజెక్టు నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఒక నూతన అనుబంధ సంస్థను (Subsidiary) కూడా ఏర్పాటు చేయనున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఏఐ డేటా సెంటర్స్, ఏఐ క్లౌడ్ కార్యకలాపాలపై తాము ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు హెచ్‌సీఎల్ సీఈఓ విజయ్‌కుమార్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

**లాభాల్లో 20 శాతం వృద్ధి..**
**క్యూ1 లో జోరు:**
మరోవైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికి (ఏప్రిల్-జూన్) సంబంధించిన ఆర్థిక ఫలితాలను హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ శనివారం విడుదల చేసింది. కంపెనీ నికర లాభం గతేడాది ఇదే కాలంతో పోలిస్తే ఏకంగా 20 శాతం వృద్ధితో రూ.4,624 కోట్లకు చేరింది. గతేడాది క్యూ1 లో సంస్థ రూ.3,843 కోట్ల లాభాన్ని మాత్రమే ఆర్జించింది. ఇక కంపెనీ కార్యకలాపాల ద్వారా లభించిన మొత్తం ఆదాయం కూడా 14 శాతం వృద్ధితో రూ.34,579 కోట్లుగా నమోదైంది. అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన నేపథ్యంలో, వాటాదారులకు రూ.2 ముఖ విలువ కలిగిన ఒక్కో ఈక్విటీ షేరుపై రూ.12 చొప్పున మధ్యంతర డివిడెండ్‌ను (Interim Dividend) ఇస్తున్నట్లు యాజమాన్యం ప్రకటించింది.

## దలాల్ స్ట్రీట్‌కు
# ఐటీ షేర్ల అండ



**ముంబై:** అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక ఉద్రిక్తతల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం తీవ్ర ఒడుదొడుకులను ఎదుర్కొన్నాయి. పశ్చిమాసియా (Middle East) రీజియన్‌లో మళ్లీ ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చడంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఈ ప్రభావంతో ఉదయం ప్రారంభంలోనే దలాల్ స్ట్రీట్ భారీ నష్టాల వైపు పయనించింది. అయితే ఐటీ రంగ షేర్ల అండతో రికవరీ సాధించిన సూచీలు, చివరికి ఫ్లాట్‌గా (నష్టాలు లేకుండా) ముగిశాయి. ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో బీఎస్ఈ (BSE) సెన్సెక్స్ క్రితం ముగింపు (77,569.39)తో పోలిస్తే భారీగా నష్టపోయి 76,963.35 పాయింట్ల వద్ద ఓపెన్ అయింది. ఒక దశలో మార్కెట్ ఇన్వెస్టర్లలో ఆందోళన వ్యక్తమైనప్పటికీ, చివర్లో కొనుగోళ్ల మద్దతు లభించడంతో నష్టాల నుంచి గట్టెక్కింది. అంతిమంగా సెన్సెక్స్ 47.01 పాయింట్ల స్వల్ప లాభంతో 77,616.40 వద్ద స్థిరపడింది. అటు జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ (Nifty) సైతం కేవలం 4.10 పాయింట్ల నామమాత్రపు లాభాన్ని మూటగట్టుకుని 24,211.00 వద్ద ముగిసింది.

ఐటీ షేర్ల జోరు.. మెటల్స్‌కు నష్టాలు: సెన్సెక్స్30 సూచీలో ముఖ్యంగా ఐటీ దిగ్గజాలు మార్కెట్‌ను ఆదుకున్నాయి. టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్‌లతో పాటు ఎన్‌టీపీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు లాభాల బాట పట్టాయి. మరోవైపు అంతర్జాతీయ పరిణామాల దెబ్బకు టాటా స్టీల్, ఎటర్నల్, ఇండిగో, మారుతీ సుజుకీ, అల్ట్రాటెక్ సిమెంట్, బీఈఎల్ (భారత్ ఎలక్ట్రానిక్స్) షేర్లు నష్టాలను చవిచూశాయి.

రూపాయి, క్రూడాయిల్ అప్‌డేట్స్: అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ ముడిచమురు ధర బ్యారెల్‌కు 78.11 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. సురక్షితమైన పెట్టుబడిగా భావించే పసిడి ధర అంతర్జాతీయంగా ఔన్సుకు 4,067 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇక విదేశీ మార్కెట్లో డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ ప్రస్తుతం 95.62 వద్ద ట్రేడ్ అవుతోంది.

### నెలకు రూ.50 వేల కోట్లకు పైగా కొనుగోళ్లు
### రిలయన్స్ జాంనగర్ రిఫైనరీ సరఫరాలో 150% వృద్ధి
### పాశ్చాత్య దేశాలకు పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతి!




# రష్యా చమురుపై భారత్ 'మక్కువ'

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయంగా ధరలు తగ్గడమే తరుణంగా భావించి రష్యా నుంచి భారత ముడిచమురు దిగుమతులు సరికొత్త రికార్డు స్థాయికి చేరాయి. రష్యా మొత్తం చమురు ఎగుమతుల ఆదాయం తగ్గినప్పటికీ.. మే నెలతో పోలిస్తే జూన్‌లో రష్యా నుంచి మన దేశానికి దిగుమతులు ఏకంగా 34 శాతం పెరిగినట్లు 'సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్' తన తాజా నివేదికలో వెల్లడించింది. కేవలం జూన్ నెలలోనే భారత్ సుమారు 5.5 బిలియన్ యూరోల (దాదాపు రూ.50,000 కోట్ల పైచిలుకు) విలువైన శిలాజ ఇంధనాలను రష్యా నుంచి కొనుగోలు చేసింది.

ఇందులో ముడిచమురు వాటానే అత్యధికంగా 83 శాతం (4.5 బిలియన్ యూరోలు)గా నమోదు కావడం విశేషం. మిగిలిన వాటిలో పెట్రోలియం ఉత్పత్తులు (488 మిలియన్ యూరోలు), బొగ్గు (444 మిలియన్ యూరోలు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా రష్యా నుంచి ఇంధనాన్ని కొనుగోలు చేయడంలో చైనా (7.3 బిలియన్ యూరోలు) అగ్రస్థానంలో కొనసాగుతుండగా, భారత్ రెండో అతిపెద్ద కొనుగోలుదారుగా అవతరించింది.

దేశీయ రిఫైనరీలకు రష్యా చమురు జోరు: భారతదేశ నెలవారీ ముడిచమురు దిగుమతులు జూన్‌లో మొత్తంగా 5.4 శాతం పెరగగా, అందులో రష్యా నుంచి దేశంలోని ప్రధాన రిఫైనరీలకు సరఫరా గణనీయంగా పెరిగింది. గ్లోబల్ మార్కెట్లో ముడిచమురు ధరలు తగ్గడంతో జూన్‌లో రష్యా చమురు ఎగుమతుల ఆదాయం మే నెలతో పోలిస్తే 8 శాతం తగ్గి రోజుకు 348 మిలియన్ యూరోలుగా నమోదైంది. అయితే ధరలు తగ్గడం భారత్, చైనా వంటి దేశాలకు కలిసిరావడంతో భారీగా కొనుగోళ్లు జరిపాయి. ఫలితంగా రష్యా చమురు ఎగుమతుల పరిమాణం (Volume) మాత్రం జూన్‌లో 14 శాతం పెరిగింది. ఇదిలా ఉంటే, ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రష్యాపై కఠిన ఆంక్షలు విధించిన అమెరికా, ఐరోపా దేశాలకు.. రష్యా నుంచి తెచ్చిన ముడిచమురును శుద్ధి చేసి పెట్రోలియం ఉత్పత్తులుగా మార్చి తిరిగి ఎగుమతి చేయడంలో భారత్ అత్యంత కీలకమైన గ్లోబల్ హబ్‌గా మారిందని నివేదిక స్పష్టం చేసింది.






## వరుస వైఫల్యాల వల్లే తప్పించారనే ప్రచారం

**చెన్నై:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో ఐదుసార్లు విశ్వవిజేతగా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ మేనేజ్‌మెంట్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఐపీఎల్ ఆరంభం నుంచి దాదాపు 18 ఏళ్ల పాటు జట్టుకు ప్రధాన కోచ్‌గా వ్యవహరిస్తూ, ఎన్నో చిరస్మరణీయ విజయాలను అందించిన న్యూజిలాండ్ దిగ్గజం స్టీఫెన్ ఫ్లెమింగ్ ఆ పదవి నుంచి వైదొలిగారు. మేనేజ్‌మెంట్, ఫ్లెమింగ్ పరస్పర అంగీకారంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారికంగా చెబుతున్నప్పటికీ.. తెరవెనుక అసలు కారణం వేరే ఉందనే ప్రచారం సాగుతోంది. గత మూడు సీజన్లలో సీఎస్కే కనీసం ఒక్కసారి కూడా ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించకపోవడం, జట్టు ప్రదర్శన ఘోరంగా పడిపోవడంతో.. ప్రధాన కోచ్‌పై అసంతృప్తితోనే మేనేజ్‌మెంట్ ఈ మార్పునకు శ్రీకారం చుట్టినట్లు క్రికెట్ వర్గాల సమాచారం.



# ఆసియా దేశాలకు పెరగనున్న స్లాట్లు..

**న్యూయార్క్:** చరిత్రలోనే తొలిసారిగా 48 జట్లతో సాగుతున్న ఫిఫా ప్రపంచకప్ 2026 ప్రస్తుతం సెమీఫైనల్స్ దశకు చేరుకుంది. ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది అభిమానులను అలరిస్తోన్న ఈ మహా సమరంలో ఇప్పుడు కేవలం నాలుగు మ్యాచ్‌లు (రెండు సెమీస్‌లు, మూడో స్థానం కోసం పోరు, గ్రాండ్ ఫైనల్) మాత్రమే మిగిలాయి. టోర్నీ ముగింపునకు వస్తున్న తరుణంలో, ఈ మెగా ఈవెంట్‌కు లభిస్తున్న కళ్లు చెదిరే ఆదరణను చూసి ఫిఫా (FIFA) ఒక సంచలన నిర్ణయం వైపు మొగ్గు చూపుతోంది. రాబోయే ప్రపంచకప్ పోటీల్లో పాల్గొనే జట్ల సంఖ్యను ఏకంగా 64కు పెంచే ఆలోచన ఉన్నట్లు ఫిఫా అధ్యక్షుడు గియాన్ని ఇన్ఫాంటినో స్వయంగా వెల్లడించారు. ప్రపంచంలోని ప్రతి దేశం వరల్డ్ కప్‌లో ఆడాలనే కలను నిజం చేసుకునేందుకు ఇదొక సువర్ణావకాశం కానుందని ఆయన పేర్కొన్నారు. ఫిఫా బాస్ చేసిన ఈ వ్యాఖ్యలతో.. భవిష్యత్తులో భారత ఫుట్‌బాల్ జట్టు కూడా ప్రపంచకప్ బరిలోకి దిగే అవకాశాలు మెండుగా ఉన్నాయనే సరికొత్త చర్చ క్రీడా ప్రపంచంలో మొదలైంది.

**ప్రతి దేశానికి వేదిక దక్కాలి: గియాన్ని ఇన్ఫాంటినో**
"ఈ ప్రపంచకప్ ముగిసిన వెంటనే సంబంధిత కమిటీలు చర్చించే ప్రధానాంశం జట్ల సంఖ్య పెంపే కాబోతోంది. ఒక మెగా టోర్నీని నిర్వహించినప్పుడు ప్రపంచం మొత్తం అందులో భాగస్వామ్యం అయితేనే ప్రేక్షకాదరణ, ఆట స్థాయి మరింత పెరుగుతాయి. ఈ ఆట కేవలం ఐరోపా, దక్షిణ అమెరికా లేదా ఆఫ్రికా ఖండాలకే పరిమితం కాకూడదు. ప్రతి దేశం తమ జట్టును ప్రపంచకప్ వేదికపై చూడాలని కలలు కంటుంది. ఆ కలను నిజం చేసే బాధ్యత మాపై ఉంది. ఒకవేళ చిన్న జట్లకు ఇలాంటి వేదికలపై ఆడే అవకాశం కల్పించకపోతే, ఆయా దేశాల్లో ఫుట్‌బాల్ క్రమంగా ఆదరణ కోల్పోయే ప్రమాదం ఉంది" అని గియాన్ని స్పష్టం చేశారు. ఫిఫా గనుక వరల్డ్ కప్‌లో జట్ల సంఖ్యను 48 నుంచి 64కి పెంచితే.. అదనంగా మరో 16 దేశాలకు మెగా టోర్నీలో ఆడే ఛాన్స్ దక్కుతుంది. ఈ నిర్ణయం వల్ల ప్రాంతాలవారీగా ఆసియా ఖండానికి భారీ లబ్ధి చేకూరనుంది. ముఖ్యంగా ఏషియన్ ఫుట్‌బాల్ కాన్ఫెడరేషన్ (AFC)కు లభించే డైరెక్ట్ అర్హత (Direct Qualification) స్లాట్‌ల సంఖ్య ప్రస్తుతమున్న 5 నుంచి ఏకంగా 12కి పెరిగే అవకాశం ఉంది. ఆసియా ఖండంలో జపాన్, దక్షిణ కొరియా, ఇరాన్, ఆస్ట్రేలియా, సౌదీ అరేబియా దేశాలు టాప్5 స్లాట్‌లను సులువుగా కైవసం చేసుకునే సత్తా కలిగి ఉన్నాయి. ఆ తర్వాతి స్థానాల్లో ఖతార్, ఇరాక్, ఉజ్బెకిస్థాన్, యూఏఈ, జోర్డాన్ రేసులో నిలుస్తాయి. ప్రస్తుతం ఆసియా ర్యాంకింగ్స్‌లో 15వ స్థానంలో కొనసాగుతున్న భారత్‌కు కూడా ఈ సమీకరణాలు అమితంగా కలిసొస్తాయి. ఏఎఫ్‌సీ తరపున దక్కే ఆఖరి 11 లేదా 12వ స్లాట్ కోసం బ్లూ టైగర్స్ (భారత జట్టు).. ఒమన్, బహ్రెయిన్, సిరియా, చైనా, వియత్నాం, థాయ్‌లాండ్ వంటి జట్లతో గట్టిగా పోటీ పడాల్సి ఉంటుంది. రానున్న రోజుల్లో గనుక టీమిండియా తన ప్రదర్శనను కాస్త మెరుగుపరుచుకుంటే, ప్రపంచకప్ వేదికపై భారత జెండా ఎగరడం ఎంతమాత్రం అసాధ్యం కాదని క్రీడా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## ఇంగ్లాండ్‌పై 270 పరుగుల భారీ
# లార్డ్స్ లో భారత నారీభేరి..




**లార్డ్స్:** లండన్‌లోని చారిత్రాత్మక లార్డ్స్ మైదానంలో భారత మహిళా క్రికెట్ జట్టు సరికొత్త ఇతిహాసాన్ని లిఖించింది. ఇక్కడ ఆడిన మొట్టమొదటి టెస్టు మ్యాచ్‌లోనే ఇంగ్లాండ్‌ను వారి సొంత గడ్డపై మట్టికరిపించి టీమిండియా జయభేరి మోగించింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో అద్భుతమైన సమష్టి ప్రదర్శన కనబరిచిన భారత్.. ఇంగ్లాండ్‌పై 270 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. టీమిండియా నిర్దేశించిన 457 పరుగుల హిమాలయ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ జట్టు.. భారత బౌలర్ల ధాటికి రెండో ఇన్నింగ్స్‌లో 186 పరుగులకే కుప్పకూలింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 285 పరుగులు చేయగా, ఇంగ్లాండ్‌ను 170 రన్స్‌కే ఆలౌట్ చేసింది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా 341/7 పటిష్ట స్కోరు వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసి, ఆతిథ్య జట్టుకు భారీ లక్ష్యాన్ని విధించింది. నిజానికి మూడో రోజే భారత్ విజయం ఖాయమవగా, నాల్గో రోజు ఆట కేవలం లాంఛనంగానే ముగిసింది. ఓవర్‌నైట్ స్కోరు 130/6తో నాలుగో రోజు ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లాండ్‌ను భారత బౌలర్లు తొలి సెషన్‌లోనే చుట్టేశారు. అమీ జోన్స్ (54) క్రితం రోజు స్కోరుకు మరో రెండు పరుగులు మాత్రమే జోడించి ఔట్ కాగా, మ్యాడీ (24) వెంటనే వెనుదిరిగింది. లోయర్ ఆర్డర్‌లో సోఫీ ఎకెల్‌స్టోన్ (50) ఒంటరి పోరాటం చేసి హాఫ్ సెంచరీ సాధించినా, అది ఇంగ్లాండ్ ఓటమి వ్యత్యాసాన్ని తగ్గించడానికి మాత్రమే ఉపయోగపడింది. భారత బౌలర్లలో స్నేహ్ రాణా 4 వికెట్లతో చెలరేగగా.. సయాలీ, క్రాంతి గౌడ్, దీప్తి శర్మ తలో 2 వికెట్లు తీసి ఇంగ్లాండ్ పతనాన్ని శాసించారు.

లార్డ్స్‌లో భారత మహిళల జట్టు ఆడుతున్న తొలి చారిత్రాత్మక టెస్టు కావడంతో క్రికెట్ దైవం సచిన్ టెండూల్కర్, ఐసీసీ ఛైర్మన్ జై షా ప్రత్యేకంగా విచ్చేసి మ్యాచ్‌ను వీక్షించారు. కాగా, ఈ మ్యాచ్‌తో ఇంగ్లాండ్ దిగ్గజ క్రికెటర్లు టామీ బ్యూమౌంట్, హీథర్ నైట్‌ల అంతర్జాతీయ కెరీర్ ముగిసింది. ఇప్పటికే వీడ్కోలు ప్రకటించిన వీరికి ఇదే ఆఖరి మ్యాచ్.

మరోవైపు భారత్ తరపున తొలి ఇన్నింగ్స్‌లో యస్తికా భాటియా (113) అద్భుత సెంచరీతో కదం తొక్కగా, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ హాఫ్ సెంచరీలతో రాణించింది. ఇక తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు పడగొట్టి ఇంగ్లాండ్ నడుం విరిచిన భారత బౌలర్ క్రాంతి గౌడ్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును సొంతం చేసుకుంది. ఈ అద్భుత ప్రదర్శనతో సెంచరీ చేసిన యస్తికా భాటియా, ఐదు వికెట్లు తీసిన క్రాంతి గౌడ్ ప్రతిష్టాత్మక లార్డ్స్ 'ఆనర్స్ బోర్డు'పై తమ పేర్లను సువర్ణాక్షరాలతో లిఖించుకున్నారు.

## 'టెర్మినేటర్లు'గా అభివర్ణించిన సిక్సర్ల కింగ్



**లండన్:** భారత క్రికెట్ చరిత్రలో తనదైన దూకుడుతో లీనమై ఆడిన మాజీ అథ్లెట్, సిక్సర్ల కింగ్ యువరాజ్ సింగ్.. ప్రస్తుత యువ బ్యాటర్లు అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీలపై ప్రశంసల వర్షం కురిపించారు. వింబుల్డన్ పురుషుల సింగిల్స్ గ్రాండ్ స్లామ్ ఫైనల్ మ్యాచ్‌ను ఈ ఇద్దరు యువ క్రికెటర్లతో కలిసి వీక్షించిన యువీ.. అనంతరం సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. క్రీడా మైదానంలో వీరిద్దరి విధ్వంసకర శైలిని హాలీవుడ్ ప్రసిద్ధ 'టెర్మినేటర్' (Terminator) పాత్రతో పోల్చడం విశేషం. "నేను క్రికెట్ ఆడే రోజుల్లో ఎప్పుడూ నన్ను ఒక టెర్మినేటర్‌గానే భావించుకునేవాడిని. కానీ నాకంటే నాలుగు రెట్లు ఎక్కువ వేగంతో, దూకుడుగా ఆడే అభిషేక్ శర్మను చూశాక అతడిని 'టెర్మినేటర్ 4'గా పిలవాలనిపించింది. ఇక అతడి తర్వాత మైదానంలో భారీ షాట్లతో విరుచుకుపడే వైభవ్ సూర్యవంశీ రూపంలో ఇప్పుడు 'టెర్మినేటర్ 6' వచ్చాడు. నా హయాంలో నేను నా వంతు అత్యుత్తమ ఆటను ప్రదర్శిస్తే.. అభిషేక్ దాన్ని మరో స్థాయికి తీసుకెళ్లాడు. ఇప్పుడు వైభవ్ సరికొత్త ప్రమాణాలను సృష్టిస్తూ దూసుకుపోతున్నాడు. ఇది నిజంగా క్రికెట్‌లో మూడో దశ (Next Generation). ఆట ఇలా కాలానికి అనుగుణంగా అద్భుతంగా వృద్ధి చెందడం చూడటం చాలా ఆనందంగా ఉంది" అని యువీ మురిసిపోయారు.

**టెన్నిస్‌లో సినర్, అల్కరాజ్ లాగే..:**
ఆధునిక క్రీడల్లో వస్తున్న మార్పులను యువరాజ్ విశ్లేషిస్తూ.. "ప్రస్తుతం టెన్నిస్ కోర్టులో యనిక్ సినర్, కార్లోస్ అల్కరాజ్ ఆడుతుంటే టెన్నిస్ స్వరూపమే మారిపోయినట్లు అనిపిస్తుంది. మన క్రికెట్‌లో వైభవ్, అభిషేక్‌లను చూసినప్పుడు కూడా నాకు సరిగ్గా అదే భావన కలుగుతుంది. అభిషేక్‌తో నేను ఇప్పటికే చాలా కాలం పాటు నెట్స్‌లో ప్రత్యేకంగా ట్రైనింగ్ చేయించాను. భవిష్యత్తులో వైభవ్‌తో కూడా అలా సమయం గడపాలని ఉంది. అతడికి చాలా ఉజ్వలమైన భవిష్యత్తు ఉంది. కచ్చితంగా భారత్ తరపున గొప్ప క్రికెటర్ అవుతాడు" అని యువరాజ్ సింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# వుదయం సినిమా

MOVIE TIME!

## మేమంతా కలిసే ఉంటాం - జానీ మాస్టర్

**వుదయం సినిమా** తెలుగు సినిమా టీవీ డ్యాన్సర్స్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ (TFTDDA) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం రసాభాసాగా మారింది. జానీ మాస్టర్, శేఖర్ మాస్టర్‌కి సంబంధించిన విజువల్స్ అన్నీ కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇద్దరి మధ్య గొడవ జరిగిందంటూ వార్తలు వ్యాపించాయి. ఇక ఈ మేరకు జానీ మాస్టర్, టీఎఫ్‌టీడీడీఏ అధ్యక్షురాలు సుమలత వివరణ ఇచ్చేందుకు సోమవారం నాడు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ మేరకు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో జానీ మాస్టర్ మాట్లాడుతూ .. 'సీక్రెట్ బ్యాలెట్ ఎన్నికలు నిర్వహించాలా? వద్దా? అని చర్చించుకునేందుకు మేం అందరం వచ్చాం. మా బాడీలో కొన్ని విషయాల మీద చర్చించుకున్నాం. కొన్ని వీడియోలు పట్టుకుని నాకు, శేఖర్ మాస్టర్‌కి గొడవ జరిగిందంటూ ప్రచారాలు చేశారు. అవన్నీ ఫేక్. శేఖర్ మాస్టర్, బాను మాస్టర్ ఇలా అందరూ మంచి వ్యక్తులు. ఇక్కడ ఎవరికి ఎవరూ శత్రువులం కాదు. అందరికి అందరం సపోర్ట్‌గా ఉంటాం.



# రిలీజ్ కు వస్తున్న "అదే నీవు అదే నేను"




**వుదయం సినిమా :** "కమిటీ కుర్రోళ్లు" మూవీ ఫేమ్ త్రినాథ్ వర్మ, యశ్వంత్ పెండ్యాల, "సిద్ధార్థ్ రాయ్" సినిమా ఫేమ్ తన్వీ నేగి, సహర్ కృష్ణన్ హీరో హీరోయిన్స్ గా నటిస్తున్న సినిమా "అదే నీవు అదే నేను". ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మి వీరభద్ర క్రియేషన్స్ బ్యానర్ పై గోవిందు కాంద్రేగుల నిర్మిస్తున్నారు. రొమాంటిక్ థ్రిల్లర్ కథాంశంతో యువ దర్శకుడు కొండల్ రూపొందిస్తున్నారు. "అదే నీవు అదే నేను" సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా ఈ సినిమా నుంచి 'మనసా మనసా' సాంగ్ ను స్టార్ డైరెక్టర్ వి.వి. వినాయక్ లాంఛ్ చేశారు. ప్రముఖ మ్యూజిక్ లేబుల్ ఆదిత్య మ్యూజిక్ ఈ చిత్రంలోని పాటలను రిలీజ్ చేస్తోంది. ఈ చిత్రంలోని పాటలు నచ్చి ఆదిత్య మ్యూజిక్ ఆడియో రిలీజ్ చేసేందుకు ముందుకొచ్చింది. తమ మూవీలోని సాంగ్ లాంఛ్ చేసి తమకు సపోర్ట్ చేస్తున్న వినాయక్ గారికి ప్రొడ్యూసర్ గోవిందు కాంద్రేగుల, డైరెక్టర్ కొండల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వి.వి.వినాయక్ మాట్లాడుతూ కొండల్ ఫస్ట్ టైమ్ డైరెక్ట్ చేస్తూ "అదే నీవు అదే నేను" సినిమా రూపొందిస్తున్నారు. ఈ మూవీ ఆయనకు మంచి పేరు తీసుకురావాలి. గోవింద్ గారికి నిర్మాతగా తొలి చిత్రమిది. ప్రొడ్యూసర్ గా గోవింద్ గారు ఈ సినిమా విజయాన్ని అందుకుని, మరిన్ని మూవీస్ చేయాలి. మనసా మనసా సాంగ్ చాలా బాగుంది. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. ఈ సినిమా సూపర్ హిట్ కావాలని కోరుకుంటున్నా. అన్నారు. "అదే నీవు అదే నేను" చిత్రంలోని 'మనసా మనసా' పాటను డైరెక్టర్ కొండల్ బ్యూటిఫుల్ గా చిత్రీకరించారు. ఈ పాట రొమాంటిక్ గా సాగినా, ఎవరికీ ఇబ్బంది కలిగించనంత సెన్సబుల్ గా పొయెటిక్ గా రూపొందించడం విశేషం. ఈ పాటకు పూర్ణాచారి లిరిక్స్ రాయగా, మ్యూజిక్ డైరెక్టర్ కనిష్క రిపీటెడ్ గా వినేలా మంచి ట్యూన్ తో కంపోజ్ చేశారు. టాప్ సింగర్ జావెద్ అలీ తన సహజమైన శైలిలో అద్భుతంగా పాడారు. కొరియోగ్రాఫర్ వేద క్యూట్ డ్యాన్స్ మూవ్ మెంట్స్ తో కొరియోగ్రాఫ్ చేశారు. ఈ పాటలో హీరో హీరోయిన్స్ త్రినాథ్ వర్మ, తన్వీ నేగి మధ్య అందమైన కెమిస్ట్రీ, డీవోపీ నిమ్మల జయపాల్ రెడ్డి కలర్ ఫుల్ విజువల్స్ హైలైట్ గా నిలుస్తున్నాయి. 'మనసా మనసా' పాట ఎలా ఉందో చూస్తే ఎన్నెన్నె ఎన్నెన్నె వర్ణాలు ఉన్నా, నువు లేని వెలితేదో మిగిలున్నదే, ఇన్నాళ్లకైనా నిన్ను చూశాను అన్న ఆనందం నా సొంతమే. మారిందే వరసా, నీకైన తెలుసా ఈ కొత్త గమ్మత్తు బాగున్నదే, బంగారు సొగసా, నీ లేత స్పర్శ, ఎన్నెన్నో మాటల్ని చెబుతున్నదే, తుళ్లిపడకే మనసా మనసా మనసా మనసా కలలా కలిశానులే, ఉన్నట్టుండి వెతికే మలుపే దొరికే మరలా ప్రణయాలు మొదలయ్యెనే, ఉండిపోవే చెలియా చెలియా, చెలియా, చెలియా నీ తీరమే నేను లే, నీకు నాకు ముందే రాసి ఉంచారేమో, నిను వీడి పోలేనులే... అంటూ ఆద్యంతం ఆకట్టుకునేలా సాగుతుందీ పాట.

## వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు'

### టీజర్ లాంచ్ చేసిన రెబెల్ స్టార్ ప్రభాస్

**వుదయం సినిమా :** రెబెల్ స్టార్ ప్రభాస్ లాంచ్ చేసిన వరుణ్ తేజ్, మేర్లపాక గాంధీ, యూవీ క్రియేషన్స్ & ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ 'కొరియన్ కనకరాజు' కామెడీ యాక్షన్ హారర్ ఫాంటసీ థ్రిల్లింగ్ టీజర్ మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న హారర్ కామెడీ ఎంటర్టైనర్ 'కొరియన్ కనకరాజు'తో అలరించడానికి సిద్ధంగా ఉన్నారు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్‌మెంట్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే భారీ అంచనాలను సృష్టించింది. టైటిల్ గ్లింప్స్ ఆసక్తిని రేకెత్తించగా, ఫస్ట్ సింగిల్ 'కంసనిద' చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఈరోజు రెబెల్ స్టార్ ప్రభాస్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న టీజర్‌ను విడుదల చేశారు. టీజర్ ప్రారంభంలో కనకరాజు వాయిస్ ఓవర్‌తో తన రాయలసీమలోని పెనుకొండ ఊరిని పరిచయం చేస్తాడు. అల్లరి, సరదాగా తిరిగే కనకరాజు జీవితం ఓ కొరియన్ అమ్మాయిని ప్రేమించిన తర్వాత ఊహించని మలుపు తిరుగుతుంది. ఇదే సమయంలో కొరియా నుంచి వచ్చిన ఓ రహస్యమైన పాత్రతో పాటు అతీంద్రియ శక్తులు కూడా వస్తాయి.



## రాజమౌళి గారి స్టాంప్ పడ్డ తర్వాతే స్క్రిప్ట్ లాక్ అయింది



**వుదయం సినిమా :** ఫహాద్ ఫాజిల్ హీరోగా ఎస్.ఎస్.రాజమౌళి సమర్పణలో ఆర్కా మీడియా వర్క్స్, షోయింగ్ బిజినెస్ బ్యానర్స్‌పై శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని, ఎస్.ఎస్.కార్తికేయ నిర్మించిన చిత్రం 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్'. శశాంక్ యేలేటి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ మూవీని సెప్టెంబర్ 11న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ను సోమవారం నాడు రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన టీజర్ లాంచ్ కార్యక్రమంలో.. నిర్మాత ఎస్.ఎస్ కార్తికేయ మాట్లాడుతూ .. ''ఫహాద్ ఫాజిల్ గారితో సినిమా నిర్మిస్తుండటం ఆనందంగా ఉంది. 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' టీజర్ చూసే ఉంటారు. అందరికీ నచ్చే ఉంటుంది. 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' మనసుకు హత్తుకునే చిత్రం. ఇకపై నుంచి రాబోయే కంటెంట్‌ని చూస్తే ఆ విషయం మీకే అర్థం అవుతుంది. 'వారణాసి' ప్రారంభం కంటే ముందే ఈ చిత్రం పూర్తి అవ్వాల్సింది. కానీ కొన్ని కారణాల వల్ల ఈ మూవీని ఆలస్యంగా స్టార్ట్ చేశాం. ఫహాద్ గారు నా భార్య తరుపు బంధువులు. నాకు ముందు నుంచీ ఫహాద్ గారంటే ఇష్టం. ఓసారి 'పుష్ప' చిత్రీకరణ సమయంలో ఆయన్ను కలిశాం. ఆ టైంలోనే మేం కొన్ని స్క్రిప్ట్‌లు రెడీ చేస్తున్నాం. 'ఆక్సిజన్' అనే స్క్రిప్ట్ ఆయన కోసమే రెడీ చేశాం. ఇంకో స్క్రిప్ట్ కూడా ఉందని ఈ కథ చెప్పాం. ఆయనకు చెప్పిన ఫస్ట్ నెరేషన్‌లోనే 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్'ని ఓకే చేశారు. ఈ మధ్య కాలంలో ఇలాంటి జానర్‌లో సినిమా రాలేదు. ఈ చిత్రంలో చాలా వీఎఫ్ఎక్స్ వర్క్ ఉంది. రాజమౌళి గారి స్టాంప్ పడ్డ తర్వాతే స్క్రిప్ట్ లాక్ అయింది. మూవీ అంతా పూర్తయ్యాక మళ్లీ ఆయనకు చూపించి సలహాలు తీసుకుంటాం' అని అన్నారు.

## అందరికీ కనెక్ట్ అయ్యే ఫీల్‌గుడ్ చిత్రం

### నిర్మాత నిహారిక



**వుదయం సినిమా :** 'రాజా ది రాజా' అందరికీ కనెక్ట్ అయ్యే ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్. తొలి సినిమాకే రుత్విక్ ఎంతో ఛాలెంజింగ్ పాత్ర చేశాడు. సినిమా అద్భుతంగా వచ్చింది. జూలై 17న ప్రేక్షకులంతా థియేటర్లలో సినిమా చూసి మమ్మల్ని ఆదరిస్తారని ఆశిస్తున్నాను: నిర్మాత కె. నిహారిక దాసరి

రుత్విక్, విశాఖ ధిమాన్ జంటగా నటించిన 'రాజా ది రాజా' చిత్రం థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. అనిల్ బోయిడపు దర్శకత్వంలో రూపొందిన ఈ పీరియాడిక్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్, ప్రేమ, వినోదం, యూత్ కు సంబంధించిన భావోద్వేగాల కలయికతో ఆకట్టుకోనుంది. బృందావన్ క్రియేషన్స్ బ్యానర్‌పై కె. నిహారిక దాసరి నిర్మించిన ఈ చిత్రాన్ని కె. శ్రీలత రెడ్డి సమర్పిస్తున్నారు. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా సినిమా భారీ స్థాయిలో జూలై 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్మాత కె. నిహారిక దాసరి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

నిర్మాతగా మారాలనే నిర్ణయం ఎలా తీసుకున్నారు? ఈ సినిమా ప్రయాణం ఎలా మొదలైంది?

నిర్మాతగా మారడానికి నాలుగైదేళ్లు ఆలోచించి నిర్ణయం తీసుకున్నాను. రుత్విక్‌కు సినిమాలంటే చాలా ప్యాషన్. అమెరికాలో ఫిల్మ్ కోర్స్ చేశాడు. అదే సమయంలో ఒక షార్ట్ ఫిల్మ్‌లో అబ్బాయి, అమ్మాయి రెండు రకాల పాత్రలు చేశాడు. ఆ షార్ట్ ఫిల్మ్ చూసిన తర్వాత తనపై నాకు మరింత నమ్మకం పెరిగింది. ఆ షార్ట్ ఫిల్మ్ చూసి తన కోసం కొన్ని కథలు కూడా వచ్చాయి. కానీ ఒక మంచి ఛాలెంజింగ్ పాత్రతో హీరోగా పరిచయం చేయాలనుకున్నాం. అలా 'రాజా ది రాజా' కథ మా దగ్గరకు వచ్చింది.

ఈ కథలో మీకు బాగా నచ్చిన అంశం ఏమిటి?

ఇది చాలా బలమైన కథ. ఇందులో హీరో రెండు విభిన్న పాత్రల్లో కనిపిస్తాడు. ఏ నటుడికైనా ఇది పెద్ద ఛాలెంజ్. రుత్విక్ ఆ రిస్క్ తీసుకుని ఈ సినిమా చేశాడు. ప్రతి ఒక్కరూ ఈ సినిమా కోసం వంద శాతం కష్టపడ్డారు. కథ పరంగా కూడా మేము చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. ఇలాంటి మంచి ప్రయత్నాన్ని ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని నమ్ముతున్నాం. ఫైనల్ అవుట్‌పుట్ చూసిన తర్వాత మేము అనుకున్న దానికంటే ఇంకా బాగా వచ్చిందనే సంతృప్తి కలిగింది.

ట్రైలర్ చూసిన తర్వాత 'మగధీర'తో పోలుస్తున్నారు. దీనిపై మీ అభిప్రాయం?

సినిమా తీస్తున్నప్పుడు మాకు అలాంటి ఆలోచన రాలేదు. కానీ ట్రైలర్ విడుదలైన తర్వాత చాలామంది 'మగధీర' వంటి గొప్ప సినిమాతో పోల్చడం ఆనందంగా అనిపించింది. అయితే రెండు కథలకు ఎలాంటి సంబంధం లేదు. సినిమా చూసిన తర్వాత అసలు ట్విస్ట్ మీకే తెలుస్తుంది.

రుత్విక్ గురించి?

రుత్విక్‌కు తనపై చాలా ఆత్మవిశ్వాసం ఉంది. ప్రేక్షకులను అలరించగలననే నమ్మకంతో సినిమా చేశాడు. చిన్నప్పటి నుంచే నటనపై ఆసక్తి ఉంది. ఫస్ట్ స్టాండర్డ్ నుంచే స్కూల్‌లో స్కిట్స్ చేసేవాడు. చదువు పూర్తయ్యాక తనకు ఇష్టమైన సినీ రంగంలోకి వచ్చాడు.

తను చాలా ప్యాషనేట్. ఈ సినిమా చూసిన తర్వాత ప్రేక్షకులు ఆ ప్యాషన్‌ను గుర్తిస్తారు. అలాగే ఒక మంచి నటుడిగా ఆయనను ఆదరిస్తారని నమ్ముతున్నాను.

ఈ సినిమా కోసం రుత్విక్ మెథడ్ యాక్టింగ్ చేశాడు. మొదట్లో నాకు అది అర్థం కాలేదు. కానీ ఒక సీన్ పూర్తయ్యాక యూనిట్ అంతా చప్పట్లు కొట్టింది. అలాగే సినిమాలో ఉన్న రిస్కీ యాక్షన్ సన్నివేశాలన్నీ తానే స్వయంగా చేశాడు. షూటింగ్ సమయంలో నాకు చాలా భయమేసేది. తొలి సినిమాకే ఇలాంటి రిస్క్ తీసుకోవడం చిన్న విషయం కాదు. ప్రేక్షకులు తప్పకుండా అతని కష్టాన్ని గుర్తిస్తారని నమ్ముతున్నాను.

భవిష్యత్తులో కూడా నిర్మాణం కొనసాగిస్తారా?

ఖచ్చితంగా కొనసాగిస్తాను. ఇండస్ట్రీలో అందరూ మమ్మల్ని ఎంతో ఆప్యాయంగా స్వాగతించారు. ట్రైలర్, టీజర్‌కు ఎంత మంచి స్పందన వచ్చిందో, సినిమా కూడా అంతే మంచి ఆదరణ పొందుతుందని నమ్ముతున్నాను.

షూటింగ్ ఎన్ని రోజులు జరిగింది?

దాదాపు 80 రోజులకు పైగా షూటింగ్ చేశాం. ఈ సినిమా కోసం ప్రత్యేకమైన సెట్లు కూడా నిర్మించాం. అలాగే గ్రాఫిక్స్ వర్క్ కూడా చాలా అద్భుతంగా వచ్చింది.

హీరోయిన్, ఇతర నటీనటుల గురించి?

ఈ పాత్రకు విశాఖ ధిమాన్ పర్ఫెక్ట్ అనిపించింది. ఆమె నటన చాలా సహజంగా ఉంటుంది.

అలాగే సాయికుమార్ గారు, నరేష్ గారు, అవసరాల శ్రీనివాస్ గారు మాకు ఎంతో సహకరించారు. మేము ఇండస్ట్రీకి కొత్తవాళ్లమనే భావన ఎక్కడా రాకుండా ఎంతో ప్రోత్సహించారు.

## నన్ను తెలుగు అమ్మాయిలా ఆదరించడం నా అదృష్టం



**వుదయం సినిమా :** 'లెనిన్' లో భారతి పాత్రకు ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమ, ఆదరణ జీవితాంతం మర్చిపోలేను. ప్రేక్షకులు నన్ను ఓ తెలుగు అమ్మాయిలా ఆదరిస్తుండటం నా అదృష్టంగా భావిస్తున్నాను. 'లెనిన్' విజయం గొప్ప ఆనందాన్ని ఇచ్చింది: హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే

''లెనిన్' విజయం నాకు గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. 'భారతి' పాత్ర జీవితాంతం గుర్తుండిపోతుంది' అని హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే అన్నారు. అఖిల్ అక్కినేని హీరోగా, భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించిన 'లెనిన్' చిత్రాన్ని అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ నిర్మించగా, మురళీకిషోర్ అబ్బూరు దర్శకత్వం వహించారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకులు, విమర్శకుల నుంచి ప్రశంసలు అందుకుని బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో భాగ్యశ్రీ బోర్సే సినిమా విజయంతో పాటు తన పాత్రకు లభిస్తున్న స్పందన, సినిమా గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

'లెనిన్' విజయాన్ని ఎలా ఆస్వాదిస్తున్నారు?

ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. ప్రతి ఒక్కరూ సినిమా గురించి, నా నటన గురించి ఎంతో మంచి మెసేజ్‌లు పంపుతున్నారు. ఈ విజయం నాకు ఎంతో సంతృప్తిని ఇచ్చింది.

ఈ సినిమా విషయంలో మీరు చాలా ఎమోషనల్ అయ్యారు. మీకు ఇందులో అంతగా నచ్చిన అంశం ఏమిటి?

ప్రతి సినిమాను ఎంతో ఇష్టంతోనే చేస్తాం. ప్రతి సినిమా మాకు ప్రత్యేకమే. 'లెనిన్' విషయంలో ఒక మంచి కథ దొరికింది. మేమంతా ఈ సినిమాను బలంగా నమ్మాం. మా నమ్మకం నిజం కావడంతో ఈ విజయం మరింత భావోద్వేగంగా అనిపించింది.

నా కెరీర్ ప్రారంభం నుంచి ప్రేక్షకులు నాపై ఎంతో ప్రేమ చూపిస్తున్నారు. తెలుగు అమ్మాయిలానే చూస్తున్నారు. వారి అభిమానానికి నేను ఎప్పుడూ కృతజ్ఞురాలినే.

నా చివరి సినిమా వరకు హైదరాబాద్‌లోనే ఉంటాను, ఈ పరిశ్రమలోనే కొనసాగుతాను అని చెప్పారు. హైదరాబాద్ మీకు ఎందుకు అంత ప్రత్యేకం?

తెలుగు సినిమా నాకు నటిగా అవకాశం ఇచ్చింది. నా తొలి సినిమా ప్రయాణం హైదరాబాద్ నుంచే ప్రారంభమైంది. తెలుగు ప్రేక్షకులు నన్ను ఎంతో ప్రేమగా ఆదరించారు. తెలుగు అమ్మాయిలాగే నన్ను చూసుకుంటున్నారు. అందుకే హైదరాబాద్, తెలుగు సినిమా పరిశ్రమ నాకు ఎంతో ప్రత్యేకం. ఈ అనుబంధం జీవితాంతం కొనసాగాలని కోరుకుంటున్నాను.

దర్శకుడు కథ చెప్పినప్పుడు 'భారతి' పాత్రకు ఇంత మంచి స్పందన వస్తుందని ఊహించారా?

ఇది ఒక అందమైన కథ. దర్శకుడు కథ చెప్పినప్పుడే నా మనసును హత్తుకుంది. ఈ పాత్రలో నటనకు మంచి అవకాశం ఉందని అప్పుడే అనిపించింది. ఇప్పుడు ప్రేక్షకులు 'భారతి' పాత్రను ఇంతగా అభిమానించడం చాలా సంతోషంగా ఉంది. ఇలాంటి మంచి పాత్ర రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

మీకు వచ్చిన బెస్ట్ అప్రిషియేషన్ ఏది?

ఒక్కటే చెప్పడం కష్టం. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ 'భారతి' పాత్ర గురించి ఎంతో ప్రేమగా మాట్లాడుతున్నారు. చాలా రివ్యూల్లో కూడా నా నటనను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ప్రశంసలు నాకు ఆనందంతో పాటు మరింత బాధ్యతను కూడా పెంచాయి. ఇకపై ఇంకా మంచి కథలు, మంచి పాత్రలు ఎంపిక చేసుకోవాలనే బాధ్యతను గుర్తు చేశాయి.

అన్నిటికంటే ముఖ్యంగా నాగార్జున గారు వేదికపై నా నటన గురించి ప్రత్యేకంగా మాట్లాడటం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది.

ఈ సినిమా చూసిన తర్వాత మీ అమ్మానాన్నల స్పందన ఎలా ఉంది?

అమ్మగారు నాకు ఫోన్ చేశారు. తనకు సినిమా చాలా నచ్చింది. నా నటన కూడా ఎంతో బాగా అనిపించిందన్నారు. అయితే నా పాత్ర ముగింపు చూసి ఒక తల్లిగా చాలా ఎమోషనల్ అయ్యారు. అలాంటి ముగింపును ఏ తల్లి కూడా కోరుకోదు కదా. 'భారతి' పాత్రతో ఆమె చాలా భావోద్వేగానికి గురయ్యారు. మా పేరెంట్స్ నా నటనపై చాలా సంతోషంగా ఉన్నారు.

అఖిల్ గారితో వర్క్ ఎక్స్‌పీరియన్స్ ఎలా ఉంది?

ఇది 'లెనిన్‌భారతి' ప్రేమకథ. అందుకే మా ఇద్దరి పాత్రలు తెరపై చాలా సహజంగా కనిపించేలా ప్రతి సన్నివేశంపై ఎంతో శ్రద్ధ పెట్టి పనిచేశాం. అఖిల్ చాలా అద్భుతమైన డ్యాన్సర్, పెర్ఫార్మర్.